టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్
సగర్వంగా నిల'బడి'
LEAP పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
1-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 90 పేజీలు: 16 వెల: 6.50

టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్
సగర్వంగా నిల'బడి'
LEAP పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్

# సగర్వంగా నిల'బడి'

టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్

LEAP
పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్

## షైనింగ్ స్టార్స్‌కు అభినందనలు... టీచర్లు, సిబ్బందికి ధన్యవాదాలు...

అమ్మలా శిక్షణ.. నాన్నలా రక్షణ.. స్నేహపూర్వక బోధన..

**ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించండి..**

**వారి బంగారు భవితకు బాటలు వేయండి..**



దుల్ల చిన్నారి
జెడ్పీ హైస్కూల్, సంపర



సిరిగినీడి రిషిత లక్ష్మీ నిహారిక
జెడ్పీ హైస్కూల్, సమంతకుర్రు



బవిరెడ్డి దివ్య తేజశ్రీ
జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్), కొల్లూరు



తనకంటి సాయిశ్రీ
ఎంజెపీఏపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్) నెరవాడ



ఎస్ దిషిత సాయి
జెడ్పీ హైస్కూల్ వరదయ్యపాలెం



నంద్యాల కార్తీక
జెడ్పీ హైస్కూల్ పి లక్ష్మీవాడ



పత్రి హర్షిణి
జెడ్పీ గర్ల్స్ హైస్కూల్, తుని



ఆర్.డి వైష్ణవి
జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్) హెచ్.ఎస్. కోటపల్లి (పీలేరు)



కోల లక్ష్మీ వెంకటేశ్వర్
జెడ్పీ హైస్కూల్, నాగులగుట్టపల్లి (సురభి)



గాలిదేవర హర్షిణి సత్యదుర్గ
జెడ్పీ హైస్కూల్, పి లక్ష్మీవాడ





కొర్రకూటి యశ్విత
బీఎస్ఆర్ఎన్ జెడ్పీ హైస్కూల్ నాగుల వెల్లటూరు



వేగిరాజు కావ్య హాసిని
మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ శ్రీనగర్, కాకినాడ



మహమ్మద్ ఏ ఫర్హీన్
ఎస్టీబీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ బీఎన్ స్ట్రీట్, విజయవాడ



## పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్



లేహ్‌లోని విమానాశ్రయంలో గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్‌సక్సేనా తదితరులు

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు గిరిజనులు మృతి

### శోక సంద్రంలో జంపర్‌కోట గ్రామం

**సీతంపేట (పార్వతీపురం మన్యం జిల్లా), ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** సీతంపేట దోనుబాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన రెండు వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో జంపర్ కోట గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజనులు మృతి చెందారు. దీంతో ఆ గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. రాయకురిడి గ్రామంలో జరిగే గ్రామ దేవత పండగలకు వీరంతా ఆటో ద్విచక్ర వాహనంలో వెళ్లి తిరిగి వస్తుండగా సీతంపేట సమీపం ఒకటో గేడ్డ మలుపు వద్ద ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న బస్సు ను తప్పించబోయి సంఘటనలో జంపర్ కోటకు చెందిన జీలకర్ర మోహన్‌రావు (60) జీలకర్ర వరలక్ష్మి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో మోహన్‌రావు తలకు బలమైన గాయం తగలడంతో సంఘటనా స్థలంలోనే చనిపోయాడు. వరలక్ష్మికి స్వల్ప గాయం తగలడంతో సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్య నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. దోనుబాయి పోలీస్ స్టేషన్ పరిధిలో జంపర్ కోట గ్రామానికి చెందిన ప్రయాణికుల ఆటోలో రాయకురిడి గ్రామ దేవత ఉత్సవాలు వచ్చి తిరిగి ప్రయాణంలో జంపర్ కోట ఘాట్ రోడ్‌లో ఆటో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కొండ గొర్రె శ్రావణి ఊలక శాంతి, హారిక భూలక్ష్మితో పాటు ఆటో డ్రైవర్ అక్కు పల్లి రవణ సంఘటనా స్థలంలో మృతి చెందగా మల్లమ్మకు తీవ్ర గాయాలు తగలడంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇది ఆటోలో చిన్న చిన్న పిల్లలు కూడా ఉండడం వారికి స్వల్ప గాయాలు తగిలాయి. ఈ సంఘటనపై సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు దోనుబాయి ఎస్ఐ శంకరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పాలకొండ డి.ఎస్.పి రాంబాబు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై కుటుంబ సభ్యులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఇటు బెయిలు.. అటు అరెస్టు

>> మధ్యాహ్నం 1.30గంటల ప్రాంతంలో పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు కుప్పం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి 35సి(3) నోటీసులు అందించారు. అదే సమయంలో గుంటూరు జిల్లా కొత్తపేట సిఐ వీరయ్య, ఎస్సైలు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ సిఎం చంద్రబాబునాయుడుపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారని ఏప్రిల్ 13న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో పూడి శ్రీహరిని అదుపులో తీసుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే శ్రీహరి తరపున న్యాయవాదులు రేపు ఏ సమయంలో హాజరు కావాలంటే ఆ సమయంలో హాజరవుతామని పేర్కొనగా అందుకు వారు అంగీకరించలేదు. కేసు నెం77/2026కు సంబంధించి 47,48 నోటీసులు అందించిన అనంతరం పూడి శ్రీహరి వద్ద సంతకాలు తీసుకుని ఆపై అరెస్ట్ చేసి గుంటూరుకు తీసుకెళ్లారు. కాగా కుప్పం కోర్టుకు గురువారం మాజీ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్ హాజరై న్యాయవాదులతో చర్చి ంచారు.

## విప్లవాత్మక మార్పులు

>> వాళ్ల రాద్ధాంతం చేయడాన్ని మనం ఖండించాలి. రాజధాని అమరావతిపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని దీటుగా ఎదుర్కోవాలి. ఇతర దేశాల్లో చదరపు అడుగు ఎంతకు నిర్మిస్తున్నారు అనేది మనం తెలుసుకుని అసలు నిజాలు చెప్పాలి. విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఇదే టెక్నాలజీతో చేసే నిర్మాణాల కంటే మనం తక్కువ ఖర్చుతో చేస్తున్నాం అని సీఎం చెప్పారు. అసెంబ్లీ, సచివాలయం భవనాలు, హైకోర్టు ఐకానిక్ స్ట్రక్చర్స్ వస్తున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నారని.. అందరూ వచ్చి చూసేలా భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ విషయాలను ప్రజలకు వివరించాలని మంత్రులకు తెలిపారు. ధరల విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. పెట్రోల్, డీజిల్‌పై ప్రతిపక్షం చేసే విమర్శలకు సరైన సమాధానం చెప్పాలని సూచించారు. ˇతొలుత ఇంధన కొరత వచ్చింది... మనం వెంటనే స్పందించాం. ఇప్పుడు పెట్రోల్ బంకులలో సాధారణ పరిస్థితి ఉంది అని అన్నారు. ప్రతిపక్షం చేస్తున్న తప్పుడు ప్రచారంపై మంత్రులు వెంటనే స్పందించాలన్నారు.

**ఏఐ, ఐటీపై పరిజ్ఞానం పెంచుకోవాలి..**

ఒక స్థాయి ఉద్యోగుల నియామకాల్లో ఏఐ, ఐటీ తప్పనిసరి చేయాలని సీఎం అన్నారు. మంత్రులు కూడా ఏఐ, ఐటీపై పరిజ్ఞానం పెంచుకోకుంటే వెనుకబడిపోతారని తెలిపారు. జలాధార, జల హారతి కార్యక్రమాల్లో మంత్రుల భాగస్వామ్యం ఉండేలా చూడాలని మంత్రి రామానాయుడికి సీఎం సూచించారు. పెరుగుతున్న ఎండలు, ఉష్ణోగ్రతలపై మంత్రులు పర్యవేక్షించాలని.. ప్రజలకు తగిన జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా తాగునీరు, ముందస్తు చర్యలను మంత్రులు పర్యవేక్షించాలని ఆదేశించారు. సూర్యఘర్ లక్ష్యాల కోసం ఇంకా బాగా పనిచేయాలని మంత్రి గొట్టిపాటి రవికి సీఎం సూచించారు. సూర్యఘర్ కనెక్షన్ల లక్ష్యాలను సీఎంకు మంత్రి వివరించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లొచ్చిన మంత్రులు అక్కడి అధ్యయనాలపై వ్యక్తిగతంగా నివేదికలు ఇవ్వాలన్నారు. సింగపూర్ అభివృద్ధి చెందిన తీరు ఓ స్ఫూర్తిదాయకమని చెప్పుకొచ్చారు. పుట్టపర్తి వద్ద ఏరోస్పేస్ డిఫెన్స్ క్లస్టర్‌కు వేగంగా అనుమతులు రావటం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగమని చంద్రబాబు ప్రశంసించారు. సింగపూర్ వెళ్లి వచ్చిన మంత్రులు.. అక్కడ నేర్చుకున్న విషయాలను మిగతా మంత్రులకు వివరించే అంశంపై కూడా త్వరలోనే సమావేశం అవుదామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## న్యాయశాఖలో కొత్తగా 21 పోస్టులు

>> నిర్మాణం ఉంటుందని వెల్లడించారు. ఒక్కొక్కటి 43 టవర్స్ ఉంటాయి 2 టవర్స్‌లోనే అన్ని సదుపాయాలు ఉంటాయని స్పష్టం చేసారు. పోలవరం నిర్వాసితులకు ఇళ్లు నిర్మించుకునేందుకు 3.57 లక్షలు ఇవ్వనుండగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో కాక బయట కట్టుకుంటాం అంటే భూమికి లక్ష రూపాయలు అధనంగా ఇవ్వాలని మంత్రిమండలిలో నిర్ణయించారని పయ్యావుల వివరించారు.

## అంతర్జాతీయ స్థాయిలో అమరావతి

>> జరీబుకు రూ.60 వేలకు కౌలును పెంపుకు అలానే ప్రతీ ఏటా మెట్ట భూములకు రూ.3 వేల చొప్పున, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున పదేళ్ల పాటు పెంచెందుకు ఆమోదం లభించింది. వివిధ సంస్థలకు భూములను కేటాయించే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవన రులు, రెవెన్యూ, రవాణ శాఖలకు సంబంధిం చి పరిపాలనా అనుమతులు, సేవల మెరుగు ప్రతిపాదనలకు ఆమోదించింది.

## 4న లాసెట్

>> మహిళలు ఉన్నారు. హాల్ టికెట్ల డౌన్‌లోడ్ ఏప్రిల్ 20వ తేదీ నుండి ప్రారంభమైందని తెలిపారు. అత్యధికంగా గుంటూరులో 14కేంద్రాలు అతి తక్కువగా విజయనగరంలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మేనెల 4వతేదీ ఉదయం 9గంటల నుండి 10.30గంటల వరకు మూడు సంవత్సరాలు ఎల్ ఎల్ బి, మధ్యాహ్నం 2గంటల నుండి 3.30గంటల వరకు ఐదు సంవత్సరాల ఎల్ ఎల్ బి, ఎల్ ఎల్ ఎం ప్రవేశాలకుపరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్ష ప్రారంభ సమయం తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా హాల్‌లోకి ప్రవేశం అనుమతించబడదన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు / పాన్ కార్డు / ఓటర్ ఐడీ / పాస్‌పోర్ట్ / డ్రైవింగ్ లైసెన్స్) తప్పనిసరిగా తీసుకురావాలి. రఫ్ వర్క్ కోసం బ్లూ,నలుపు బాల్‌పాయింట్ పెన్నులు మాత్రమే అనుమతించబడతాయి.

ప్రశ్నపత్రంపై ఎటువంటి సందేహాలు ,వివరణలు పరీక్ష సమయంలో స్వీకరించబడవు.హాల్ టికెట్, పెన్ ,గుర్తింపు కార్డు తప్ప ఇతర ఏ వస్తువులు కూడా పరీక్షా హాల్‌లోకి అనుమతించబడవు.

అభ్యర్థులు హాల్ టికెట్‌లో పేర్కొన్న అన్ని సూచనలను, పరీక్ష కేంద్ర వివరాలు, సెషన్ సమయాలు ,మార్గదర్శకాలను జాగ్రత్తగా చదివి ఖచ్చితంగా పాటించాలని ఆమె తెలిపారు. ఈమీడియా సమావేశంలో వర్సిటీ పిఆర్ఒ డాక్టర్ రజని పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

01-05-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, కృత్తిక కార్తె
పౌర్ణమి రా.10.54
స్వాతి తె.4.35
వర్జ్యం : ఉ.8.26-ఉ.10.11
దు.ఉ.8.15 - ఉ.9.06, 2)మ.12.30-మ.1.21
శుభసమయం : ఉ.7.30-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** చిట్టి పొట్టి వివాదాలు ఈ రోజు చోటు చేసుకున్నప్పటికీ మీపై అవి పెద్దగా ప్రభావం చూపవు. బంధువుల కలయిక.

**వృషభం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**మిథునం:** వద్దు అనుకున్న వలు అవకాశాలు దగ్గరకు రానున్నాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం:**నిర్మాతలకు, ఎగ్జిబ్యూటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు అనుకూల ఫలితాలే గోచరిస్తున్నాయి.ఆరోగ్యంపట్ల శ్రద్ధ అవసరం.

**సింహం:** మీ చేతికందవలసిన ధనంలో మూడువంతులు చేతికందుతుంది. మీ అంచనాలు దరిదాపుగా నిజమవుతాయి.

**కన్య:** విదేశీయాన యత్నాలు, దూరప్రాంత ప్రయాణాలు కలిసి వస్తాయి. వస్తుభద్రత పట్ల జాగ్రత్త వహించండి.వస్త్రలాభం.

**తుల:**చాలా విషయాలలో ఒంటరి పోరాటం చేయవలసి వస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం:** అంతిమ విషయాలు మాత్రం మీ సొంతమవుతాయి. సహోద్యోగులతో జాగ్రత్తగా మెలగవలసి ఉంటుంది.

**ధనుస్సు:** అనేక సందర్భాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. కాని వాటిని పాటించరు.చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

**మకరం:** సంతాన విద్యా విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తి పరంగా సాధారణంగా వుంటుంది.వ్యాపారాలు లాభిస్తాయి.

**కుంభం:** ముందుచూపుతో అనేక కార్యక్రమాలను ఏకకాలంలో ప్రారంభిస్తారు. ఆరోగ్యం పరంగా జాగ్రత్తలు అవసరం.

**మీనం :**సమాజంలో పలుకుబడి కలిగిన వ్యక్తుల అండదండలు సాధించుకోవడానికి ఎంతో కృషి చేస్తారు. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గూడు కూలింది.. గుండె చెదిరింది!

>> కూల్చివేసింది. దీంతో బాధితులు బోరున విలపిస్తున్నారు. వృద్ధులు గర్భిణీలు పిల్లలతో మేము వేసవికాలం ఎక్కడ తలదాచుకోవాలంటు బాధితులు శోకాలు పెడుతున్నారు. ప్రభుత్వం చివరికి న్యాయస్థానం కూడా తమను పట్టించుకోలేదని ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వివరాల లోకి వెళితే మత్స్యపురి గ్రామంలో ట్యాంకు పోరంబోకులో తరతరాలుగా ప్రధానంగా ఎస్సీలు 27 కుటుంబాల వరకు జీవిస్తున్నారు అలాగే వారి పక్కన మరి కొన్ని కుటుంబాల వారు కూడా జీవిస్తున్నారు. బ్రిటిష్ వారి కాలం నుండి తాము ఇదే స్థలంలో ఇళ్లలో జీవిస్తున్నామని వారు చెబుతున్నారు గతంలో తమకు ఎంజాయ్మెంట్ సర్టిఫికెట్లు ఇచ్చారని తమ పూర్వీకులకు రెవెన్యూ సంబంధించిన నెంబర్ లు తెలియకపోవడంతో వేరే నెంబర్లలో ఇల్లు కట్టుకుని ఉండవచ్చునని నేడు వందల సంవత్సరాల తర్వాత ఇల్లు తొలగించడం ఏమిటని ఇదేమి దారుణమని ప్రశ్నిస్తున్నారు అయితే దీనికి కారణం దళితులకు, పేదలకు పక్కనే ఉన్న పట్టా భూములు జిరాయితీ భూముల రైతులకు ఉన్న వివాదాలే ఈ జిల్లా తొలగింపుకు కారణమని తెలుస్తుంది. తమ బోదులను ఆక్రమించారంటూ వివాదాల నేపథ్యంలో రైతులు హైకోర్టుకు వెళ్లి ట్యాంక్ పోరంబోకులో ఉంటున్న ఆక్రమణదారులను ఖాళీ చేయించాలని పిటిషన్ వేశారు. దీంతో హైకోర్టు ట్యాంక్ పోరంబోకులో ఉంటున్న ఇళ్లను ఖాళీ చేయించాలని అధికారులను ఆదేశించింది. అయితే దళితులు దశాబ్దాల తరబడి ఉండడంతో అధికారులు కూడా వెంటనే ఇళ్ల ను ఖాళీ చేయించలేకపోయారు. దీంతో రైతులు కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కింద మళ్లీ హైకోర్టును ఆశ్రయించారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు అధికారులను తీవ్రంగా మందలించడంతో జిల్లా అధికారులు సైతం మత్స్యపురి గ్రామానికి వచ్చి యుద్ధ ప్రాతిపదికన పేదల 27 ఇళ్లను ఖాళీ చేయించారు.. అయితే ఇక్కడ వారికి పునరావాసం కల్పించకపోవడం విశేషం. పేదలు కోర్టును ఆశ్రయించడంలో వాదనలో వినిపించడంలో వైఫల్యం చెందడం వల్లే పేదల ఇల్లు అధికారులు ఖాళీ చేయించారని పలువురు భావిస్తున్నారు. ఎంత జరుగుతున్న ఏ నాయకుడు వారికి పునవాసాన్ని కల్పించలేదు ఎవరు భరోసాన్నివ్వకపోవడం వారి తలరాత కావొచ్చు. కనీసం కలెక్టర్ అయిన స్పందించి తమను ఆదుకోవాలని ఆ పేదలు కోరుతున్నారు.

## 24 X 7 నాణ్యమైన విద్యుత్

>> విద్యుత్ అంతరాయాలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక, సంసిద్ధత అవసరమని ఆయన పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా, అన్ని రంగాలలో నిరంతర, నాణ్యమైన, నమ్మకమైన 24గంటలు గంటల విద్యుత్ సరఫరా అందించేందుకు సమర్థవంతమైన, అత్యవసర ప్రణాళికను ఏర్పాటు చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు.ఏపిజెన్‌కో-ఎన్‌హెచ్‌పీసీ సంయుక్త సంస్థ (ఏంజెల్) 5వ బోర్డు సమావేశం కూడా కే విజయానంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఏపీ జెన్కో ఎన్ హెచ్ పి సి (ఏంజెల్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రాజెక్టుల ఏర్పాటు, పురోగతిని ఆయన సమీక్షించారు. ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు పొందడం, టెండర్ ప్రక్రియలను త్వరగా పూర్తి చేయడం ద్వారా ప్రాజెక్టుల అమలు వేగవంతం చేయాలని విజయానంద్ సూచించారు. అదేవిధంగా, జలవనరుల శాఖ (డబ్ల్యూఆర్‌డీ) నెడ్ క్యాప్ తో సమన్వయం చేసుకొని నూతన ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతిపాదిత పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల (పీఎస్‌పీలు) కోసం అవసరమైన ఇన్‌పుట్ విద్యుత్ అవసరాలను తీర్చేందుకు నెడ్ క్యాప్ ఏర్పాటు చేస్తున్న సోలార్ పార్కుల్లో సౌర విద్యుత్ కేంద్రాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ప్రాజెక్ట్ అమలు లో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎన్‌హెచ్‌పీసీ, ఏపిజెన్‌కో మధ్య నిరంతర సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు.గడికోట, అరివేటి పల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు అటవీ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరపాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు. సమావేశానికి ఏపి ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. సూర్య సాయి ప్రవీణ్‌చంద్, ఏపి విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు పృధ్వీ తేజ్ ఇమ్మడి, పి. పుల్లా రెడ్డి, ఏంజెల్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, డైరెక్టర్ అమితాభ్ ఝా, ఏపిజెన్‌కో హైడెల్ డైరెక్టర్ సుజయ్ కుమార్; ఏపి ట్రాన్స్‌కో డైరెక్టర్లు ఏ.కె.వి. భాస్కర్, జె.వి. రావు తో పాటు విద్యుత్ రంగానికి చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



న్యూఢిల్లీలో గురువారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రోసెట్టో

## ఇటలీ భారత్‌లమధ్య రక్షణరంగ భాగస్వామ్యం మరింత పటిష్టం

### ఇటలీ రక్షణమంత్రి క్రోసెట్టోతో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** భారత్ ఇటలీ దేశాలమధ్యరక్షణరంగ భాగస్వామ్యం మరింత బలపడే విధంగ ఆరెండుదేశాల రక్షణమంత్రుల సమక్షంలో ఒప్పందాలు రిగాయి. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇటలీ రక్షణమంత్రి గ్యూడో క్రోసెట్టో భారత్ పర్యటనలో భాగంగా గురువారం ఆయనతో చర్చలుజరిపారు. ద్వైపాక్షిక మిలిటరీ పరస్పర సహకార ప్రణాళికపై ఇరువురు మంత్రులమధ్య చర్చలుజరిగాయి. మాణెక్‌షా కేంద్రంలోజరిగిన ఈచర్చల్లో రక్షణరంగ పారిశ్రామిక సహకారం రెండుదేశాలమధ్య మరింతపెరగాలని సూచించారు. ఇరుదేశాల రక్షణమంత్రులు కూడా భారత్ ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యం శాంతి, సుస్థిరత, స్వేచ్ఛ, పరస్పర గౌరవం ఆధారంగానే ముందుకు వెళతాయని స్పష్టంచేసారు. కొత్తగా జరిగిన మిలిటరీ కోఆపరేషన్‌ప్రణాళికప్రకారం ఇక రానున్న కాలంలో రెండుదేశాల సాయుధ దళాలు, రెండుదేశాల మిలిటరీ సంప్రదింపులు వచ్చే ఏడాదినుంచే ప్రారంభం అవుతాయని రక్షణశాఖ ప్రకటన విడుదలచేసింది.

అనేక మౌలిక సమస్యలు, కీలక అంశాలపై మా ఇద్దరిమధ్య సమగ్ర చర్చలుజరిగాయని ప్రాంతీయ, ప్రపంచ స్థాయి అంశాలు కూడా చర్చకు వచ్చాయని రాజ్‌నాథ్‌సింగ్ ట్వీట్‌చేసారు. అలాగే పశ్చిమాసియాలో ఉన్న ప్రస్తుతపరిస్థితిపైనా చర్చించామన్నారు. రెండుదేశాలకు ఉపకరించేవిధంగా రక్షణరంగ పారిశ్రామిక సహకారం అంటే ఉత్పత్తి, తయారీ వినియోగం వంటి వాటిలోకూడా చర్చించామని, భారత్ ఆత్మనిర్భర్‌భారత్ ప్రణాళికతోఆటు ఇటలీ రక్షణరంగ సహకార కార్యాచరణపైనా చర్చలు జరిపామని తెలిపారు. అలాగే రెండుదేశాల సైనికదళాలు పరస్పరం కవాతులు, విన్యాసాలు చేసుకోవడం ద్వారా రక్షణరంగ భాగస్వామ్యం అవగాహణ మరింతపెరుగుతుందన్నారు. అంతకుముందు జాతీయ అమరవీరుల స్థూపం వద్ద ఇటలీ రక్షణమంత్రి క్రోసెట్టో నివాళులర్పించారు. అలాగే మానెక్‌షా కేంద్రంలో ఇటలీ రక్షణమంత్రి త్రివిధ దళాల గౌరవవందనం స్వీకరించారు.

## టెన్త్‌లో బాలికలే టాప్

>> 78.39 ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో 72.8 శాతం ఉత్తీర్ణత నమోదు అయింది. మొత్తంగా బాలురుతో పోలిస్తే 5.22 శాతం అధిక ఉత్తీర్ణత బాలికలు సాధించడం విశేషం. దాదాపు 2161 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదు, 16 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలను తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వాట్సప్ నంబరు 9552300009 ద్వారానూ ఫలితాలు చూసుకునే అవకాశం ఉంది. మన మిత్ర 9552300009 నంబర్‌కు హాయ్ అని సందేశం పంపి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల లాగిన్‌లలో కూడాఫలితాలు అందుబాటులో ఉన్నాయి. మొదటి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా నిలిచింది.ఈ జిల్లాకు 96.07 శాతం ఉత్తీర్ణత లభించింది. రెండో స్థానంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శాతం 95.85 శాతం ఉత్తీర్ణత. మూడో స్థానంలో విజయనగరం జిల్లాలో 91.08 శాతం ఉత్తీర్ణత లభించింది.జిల్లాల వారీగా ఉత్తీర్ణత వివరాలు గమనిస్తే కర్నూలు జిల్లా 71.08 శాతం ఉత్తీర్ణత .విశాఖపట్నం 89.51శాతం ఉత్తీర్ణత, గుంటూరు 88.89శాతం, ఉత్తీర్ణత .తూర్పు గోదావరి 88.49 శాతంఉత్తీర్ణత, కృష్ణా జిల్లా 88.06 శాతం ఉత్తీర్ణత. న్టీఆర్ జిల్లా 87.91 శాతం ఉత్తీర్ణత, నెల్లూరు 87.37 శాతం ఉత్తీర్ణత అనంతపురం 77.17 శాతం ఉత్తీర్ణత,చిత్తూరు 76.69 శాతం ఉత్తీర్ణత లభించగ చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా 57.12 ఉత్తీర్ణతశాతంతోనిలిచింది. చివరి స్థానంలో అల్లూరి జిల్లా 57.12 శాతంగా ఉంది. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈసారి అత్యధికంగా 96.04 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ క్లాస్‌లో 83.69 శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండ్ క్లాస్‌లో 11.87 శాతం విద్యార్థులు, థర్డ్ క్లాస్‌లో పాసైన 4.44 శాతం విద్యార్థులు పాసయ్యారు. మే 25 నుంచి జూన్ 4 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి మే 1 నుంచి 9 వరకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉంది. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు మే 1 నుంచి దరఖాస్తుకు అవకాశం ఉంది.

**పదో తరగతి ఫలితాల్లోనూ ఏపీ సెకండ్ ప్లేస్‌లో నిలిచిన ఎంజేపీ బీసీ గురుకులాలు..**

టెన్త్ ఫలితాల్లో 96.02 శాతం సాధించి స్టేట్ సెకండ్ ప్లేస్ లో ఎంజేపీ గురుకులాలు నిలిచారు. 596, 593 మార్కులు నరవాడ ఎంజేపీ స్కూల్ విద్యార్థులు సాధించారు. 100 స్కూళ్లకు గానూ 30 స్కూళ్లలో వంద శాతం ఫలితాలు దక్కాయి. విద్యార్థుల సంఖ్యాపరంగా ప్రభుత్వ పరిధిలో ఉండే గురుకులాల్లో ఎంజేపీదే టాప్ ప్లేస్‌గా నిలిచింది,ఎంజేపీ గురుకులాలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవిత హర్షం వ్యక్తంచేసారు. విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు మంత్రి తెలిపారు. బీసీ బిడ్డల విద్యోన్నతికి కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితమే ఈ అత్యుత్తమ ఫలితాలు, సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు బీసీ బిడ్డలు, వారి తల్లిదండ్రుల తరఫున ధన్యవాదాలు అంటూ మంత్రి సవిత ప్రకటన విడుదల చేసారు.

## ఇరాన్‌లో 21 మంది ఉరితీత

### 4వేలమందికిపైగా నిరసనకారుల అరెస్ట్

**టెహ్రాన్, ఏప్రిల్ 30:** పశ్చిమాసియాలో ఇరాన్ సాగిస్తున్న యుద్ధం ప్రపంచాన్ని వణికిస్తుంటే మరోవైపు ఇరాన్ ప్రభుత్వం తన స్వదేశీ పౌరులపై కూడా దాడులు కొనసాగిస్తోంది. యుద్ధం మొదలైన ఈ రెండు నెలల కాలంలోనే కనీసం 21 మందిని ఆ దేశ ప్రభుత్వం ఉరితీసిందని, 4వేల మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసిందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం చీఫ్ వోల్కర్ టర్క్ ప్రకటించి సంచలనం సృష్టించారు. ఇరాన్ ప్రభుత్వం తమ దేశ పౌరులతో అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. జనవరిలో జరిగిన నిరసనల కారణంగా 9 మందికి, ప్రతిపక్ష గ్రూపులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో 10 మందికి, గూఢచర్య నేరంపై మరో ఇద్దరికి మరణశిక్షలు అమలు చేశారు. జాతీయ భద్రత పేరుతో 4,000 మందిని జైళ్లలో బంధించారు. నార్వేకు చెందిన ఇరాన్ హ్యూమన్ రైట్స్ సంస్థ లెక్కల ప్రకారం ఏప్రిల్ 8వ తేదీన కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత కూడా అరెస్టులు ఆగలేదని, మరో 767 మందిని అదనంగా అదుపులోకి తీసుకున్నారని తెలిపింది.

## కోహినూర్ వజ్రాన్ని తిరిగి ఇచ్చేయండి

### బ్రిటన్ కింగ్ ఛార్లెస్‌ను కోరిన న్యూయార్కుమేయర్

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** న్యూయార్క్ సిటీ మేయర్ జోహ్రాన్ మామ్‌దానీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ తనకు కింగ్ ఛార్లెస్3తో మాట్లాడే అవకాశం వస్తే, కోహినూర్ వజ్రాన్ని తిరిగి ఇవ్వాలని కోరేవాడినన్నారు. కోహినూర్ వజ్రాన్ని అప్పగించమని కింగ్ ఛార్లెస్‌ను ఎంకరేజ్ చేసేవాడినని ఓ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. బ్రిటీష్ చక్రవర్తి కింగ్ ఛార్లెస్ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఒకవేళ కింగ్ ఛార్లెస్‌ను కలిస్తే ఏం అడుగుతారని మామ్‌దానీని అడిగిన సందర్భంలో ఆయన ఈ సమాధానం ఇచ్చారు. అమెరికా ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడడం గౌరవప్రదంగా ఉన్నట్లు కింగ్ ఛార్లెస్ తెలిపారు. వైట్‌హౌజ్‌లో తనకు, క్వీన్ కమిల్లాకు ట్రంప్ దంపతులు విందు ఇచ్చినట్లు ఛార్లెస్ పేర్కొన్నారు. న్యూయార్క్ సిటీలో ఉన్న 9/11 స్మారకాన్ని కింగ్ ఛార్లెస్ దంపతులు విజిట్ చేశారు. ఉగ్రవాద బాధితులకు నివాళి అర్పించారు. మన్‌హట్టన్‌లో పేద పిల్లలు, కుటుంబాలకు మద్దతు ఇస్తున్న హార్లేమ్ గ్రోన్ అర్బన్ ఫామ్స్‌ను కూడా ఛార్లెస్ సందర్శించారు.

## యువత పశుసంవర్ధక రంగంలోకి రావాలి

### వ్యవసాయ, పశుసంవర్ధక మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సుమారు 25 లక్షల మంది రైతులు పశుసంవర్ధక రంగంపై ఆధారపడి ఉన్నారని ఏపీ వ్యవసాయ,పశుసంవర్ధకశాఖా మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం ఉదయం పశుసంవర్ధక మార్గదర్శిని ఈ-మ్యాగజైన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. 2025- 26లో ఈ రంగం ద్వారా రూ.1,76,151 కోట్ల స్థూల విలువ వృద్ధి కలిగిందని చెప్పారు. యువత సాంకేతిక రంగాలవైపు వెళుతూ పశుసంవర్ధకానికి దూరమవుతున్నారని అన్నారు. ఏఐ ప్రభావంతో ఉద్యోగాలు తగ్గే పరిస్థితి ఏర్పడుతోందని.. అందుకే యువత పశుసంవర్ధక రంగంలోకి రావాలని కోరారు. పాడి పశువులు, కోళ్ళ, పందుల పెంపకాన్ని వాణిజ్యపరంగా చేపట్టాలని మంత్రి సూచించారు.విశాఖలో 3 రోజుల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని.. ఇప్పటివరకు 1500 మందికి శిక్షణ ఇచ్చామని అచ్చెన్నాయుడు తెలిపారు. అందులో 200 మంది విజయవంతంగా వ్యాపారం ప్రారంభించారన్నారు. ఏప్రిల్ నుంచి ఈ మ్యాగజైన్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. స్కైల్ వెబ్‌సైట్, వాట్సాప్ ద్వారా అందరికీ చేరుస్తున్నామన్నారు. పశుఆరోగ్యం, పోషణ, మార్కెటింగ్‌పై పూర్తి సమాచారం అందుతుందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై విచారణను వాయిదా వేసిన హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై విచారణలో ఏపీ హైకోర్టు గురువారం విచారణ నిర్వహించింది అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ప్రభుత్వం తరపున కోర్టుకు పలు ముఖ్యమైన అంశాలను నివేదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. దీంతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు పూర్తయ్యాయని స్పష్టం చేశారు వేసవి సెలవుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోమని, ఎన్నికలను అనుకూల సమయంలో నిర్వహిస్తామని ఏజీ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై దాఖలైన పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్లు పై హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. బీసీల జనగణన సర్వే వేగంగా కొనసాగుతోందని చెప్పారు. మరో నెల రోజుల్లో ఈ సర్వే పూర్తవుతుందని వెల్లడించారు. ఈ సర్వే పూర్తయ్యాకే ఎన్నికల ప్రక్రియకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 90 పేజీలు: 16 వెల: 6.50

మూడో కాన్పుకు ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందే: -మద్రాసు హైకోర్టు 5

మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం.. 15 మంది మృతి

పెనుభారం మోపిందని కేబినెట్‌లో పాక్ ప్రధాని షరీఫ్ ఆందోళన
800 మిలియన్ డాలర్లకు పెరిగిన చమురు దిగుమతి బిల్లు

## ఇరాన్ యుద్ధంతో పాక్ కుదేలు



5

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## ఆపరేషన్ సిందూర్ నిలిపివేత మా సొంత నిర్ణయమే!

5





## టెన్త్‌లో బాలికలే టాప్

87.90 శాతంతో వారిదే పైచేయి..

బాలురు ఉత్తీర్ణత 82.68 శాతం

పార్వతీపురం జిల్లా టాప్, అల్లూరి జిల్లా లాస్ట్

మే 25 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

విజేతలైన విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందనలు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి ఫలితాలు వెలువడ్డాయి."ఎక్స్' వేదికలో ఫలితాలను విద్యాశాఖ మంత్రి లోకేశ్ విడుదల చేశారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలను తెలియజేశారు. ఫెయిల్ అయినవారు నిరాశ చెందకుండా మళ్లీ ప్రయత్నించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఇక పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం 85.25గా నమోదైంది. పదో తరగతి ఫలితాల్లో గతేడాది 81.14 ఉత్తీర్ణత శాతం నమోదు కాగా ఈ ఏడాది ఉత్తీర్ణత మరింత మెరుగైంది. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికల ఉత్తీర్ణత శాతం 87.90గా ఉండగా, బాలురు ఉత్తీర్ణత శాతం 82.68గా నమోదైంది. ప్రభుత్వ పాఠశాలల్లో >>2

అంతర్జాతీయ స్థాయిలో

# అమరావతి

క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణంతో మౌలిక వసతులు

ఎస్టీఎఫ్‌లో 385 మంది హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

ఢిల్లీలో కొత్త ఆంధ్రప్రదేశ్ భవన్ నిర్మాణం

సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో 26 అంశాలకు ఆమోదం



గురువారం అమరావతిలో చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం దృశ్యం

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే క్రమంలో రూపొందించిన ప్రణాళికలను అమలు చేసే దిశలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిద్దామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఉద్యోగ, మౌలిక వసతులు, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పెట్టుబడులు వంటి అంశాలపై రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంలో సీఎం చంద్రబాబు 20కిపైగా అజెండాల అంశాలపై చర్చ సందర్భంగా పలు మార్గదర్శకాలు జారీ చేసారు.ఈ క్రమంలోనే మున్సిపాలిటీలకు చెందిన ఆస్తుల లీజ్ రెన్యూవల్, అద్దె నిర్ణయ విధానాల సవరణలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో పలు కీలక నిర్మాణాలకు సంబంధించి క్యాబినేట్ పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. సీఎం చంద్రబాబుఅధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం 20కుపైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదించింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు అంగీకారం తెలిపింది. హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో చీఫ్ కోర్ట్ మేనేజర్, సీనియర్ కోర్ట్ మేనేజర్లు, కోర్ట్ మేనేజర్లతో కలిపి 21 కొత్త పోస్టులు సృష్టికి ఆమోదం లభించింది. దిల్లీలోని ఏపీ భవన్‌లో అడ్వకేట్స్ఆన్‌రికార్డ్ కార్యాలయంలో ఆఫీస్ మేనేజర్ పోస్టును సెక్షన్ ఆఫీసర్‌గా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, ఈటీసీ శిక్షణ కేంద్రాల్లో 20 పోస్టులు (6 రెగ్యులర్, 14 అవుట్ సోర్సింగ్) సృష్టించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

**ఢిల్లీలో కొత్త ఏపీ భవన్ నిర్మాణం**

అదనంగా మరో 9 ఆఫీస్ సబ్‌ఆర్డినేట్ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేసే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. ప్రకాశం జిల్లా రామాయపట్నంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు రూ.354 కోట్ల మేర పాలనా అనుమతులకు క్యాబినెట్ ఆమోదించింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదనకు అలానే ఢిల్లీలో 11.5 ఎకరాల్లో రూ.124.50 కోట్ల అంచనాతో కొత్త ఏపీ భవన్ నిర్మాణ ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. నెల్లూరు, కాకినాడ, కర్నూలు, కడప ప్రాంతాల్లో వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రాజెక్ట్ విలువపై 2% స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చే ప్రతిపాదనకు ఇంక కృష్ణా నది తీర రక్షణ పనులకు రూ.443.26 కోట్లతో 3ప్యాకేజీలకు సవరించిన పరిపాలనా అనుమతులు ఇచ్చారు.

**క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వ్యయం**

అమరావతిలో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వ్యయం చేసేందుకు మంత్రివర్గం అమోదం తెలిపింది. సచివాలయ, జీఏడీ, హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణంలో ఫాసేడ్, గ్లేజింగ్, క్లాడింగ్ పనులు చేపట్టేందుకు గానూ రూ.2540 కోట్ల వ్యయం చేసేందుకు, రాష్ట్ర శాసనసభ భవనంలో వివిధ సివిల్ స్ట్రక్చర్ పనులకు గానూ రూ.798 కోట్లను వ్యయం చేసేందుకు ఆమోదం లభించింది. ఎల్పీఎస్ జోన్ 11లో రోడ్లు, డ్రైన్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల లాంటి మౌలిక సదుపాయాలను చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. రాజధానిలో 220 కేవీ లైన్స్ రీరూటింగ్ చేసేందుకు రూ.1180.54 కోట్ల మేర పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. మొత్తంగా అమరావతిలో రూ.2,540 కోట్లతో పలు అభివృద్ధి చేపట్టాలని ఏపీ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. అమరావతి 2వ దశ ఎల్పీఎస్ గ్రామాల్లో రైతులకు యాన్యుటీ, పెన్షన్ మంజూరు కోసం నిబంధనల్లో మార్పు చేసేందుకు అమోదం తెలిపింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.40 వేల చొప్పున, >>2



## 4న లాసెట్

13 జిల్లాల్లోని వంద కేంద్రాల్లో పరీక్షలు

సిఇటి ఛైర్‌పర్సన్ ఆచార్య ఉమ

**తిరుపతి,ఏప్రిల్ 30, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రపదేశ్‌వ్యాప్తంగా మేనెల 4వతేదీ రెండు సెషన్లలో లాసెట్ ప్రవేశపరీక్షలు జరగనున్నాయి. 13 జిల్లాల్లోని వంద పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడతాయి. పరీక్ష ప్రారంభమైన తరువాత నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించరు. పరీక్షలు ప్రారంభానికి కనీసం ఒకటిన్నర గంట ముందుగా అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.లాసెట్ -2026 ప్రవేశపరీక్ష వివరాలను గురువారం ఉదయం తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి, సిఇటిచైర్‌పర్సన్ ఆచార్య వెన్నం, ఉమ, కన్వీనర్ ప్రొఫెసర్ సీత కుమారి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా లాసెట్ పరీక్షలను మేనెల 4వతేదీన జరుగుతాయని, ఈ లాసెట్ పరీక్షలకు 30,020మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. 20,101 మంది పురుషులు, 9,919 మంది >>2

## విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు



ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులలో అవగాహన పెంచాలి

100 రోజుల ప్రణాళిక రూపొందించిన, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రావాలని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.ఆధునీక సాంకేతికత అవసరతలకు అనుగుణంగా క్షేత్రస్థాయి నుంచి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.కోర్సుల ఫోర్ క్యాస్టింగ్ జరగాలని అవసరం ఉందన్నారు. పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్యా విభాగాలపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు...రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అందిస్తున్న కోర్సుల రీస్ట్రక్చరింగ్ జరగాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం.రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్ లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థ మార్పులు అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.క్వాంటం టెక్నాలజీపై కోర్సును ప్రారంభించిన ఆంధ్రా యూనివర్సిటీని అభినందించారు.ఏయూకి ప్రభుత్వం నుంచి రూ.500 కోట్లు ఇస్తామని చంద్రబాబు ప్రకటించిన విషయం ప్రస్తావించారు. విద్యారంగంలో ప్రత్యేకించి మంచి సంస్కరణలు తీసుకుని రావడంలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటులో మంత్రి లోకేష్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ప్రపంచ స్థాయి వర్శిటీలతో ఏపీ విశ్వవిద్యాలయాలు పోటీ పడేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వర్సిటీలు అంటే డిగ్రీలు, పట్టాలు ఇచ్చే కేంద్రాలు కాకుండా సమాజం కోరుకునే ఆవిష్కరణలకు వేదిక కావాలన్నారు. విద్యార్థులు సంపద సృష్టించే మార్గదర్శకులుగా తయారుకావాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది 81.1 శాతంగా ఉన్న ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది 85.25 శాతానికి పెరిగిందని అన్నారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణతా శాతం 5.22 శాతం ఎక్కువగా ఉండటం సంతోషకరమని వ్యాఖ్యానించారు. మంత్రి లోకేష్ విద్యాశాఖ రూపొందించిన 100 రోజుల ప్రణాళికతో ఉత్తమ ఫలితాలను సాధించడం ప్రశంసనీయమని అన్నారు. సమీక్షకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, విద్యాశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**ప్రత్యర్థి పక్షం చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి: సిఎం చంద్రబాబు**

ప్రత్యర్థి పక్షం ప్రభుత్వ అభివృద్ధిపై చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.సింగపూర్‌లో మంత్రుల శిక్షణపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేయడంపై ఏపీ కేబినెట్‌లో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మంత్రులతో మాట్లాడుతూ మనం పాలనలో శిక్షణ కోసం, సంపద పెంపు కోసం వెళ్లాం. సింగపూర్ వాళ్లు ఎవరికీ ఇవ్వని అవకాశం మనకు ఇచ్చారు. దీనిపై కూడా వైసీపీ >>2



గురువారం కుప్పం కోర్టు నుంచి బయటకు వస్తున్న పూడి శ్రీహరి

## పూడి శ్రీహరికి ఇటు బెయిలు అటు అరెస్టు

**కుప్పం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** మాజీ సిఎం వైఎస్ జగనోహ్మన్‌రెడ్డి మాజీ సిపిఆర్వో పూడి శ్రీహరికి కుప్పం కోర్టులో బెయిల్ మంజూరైంది. అయితే మరో కేసులో గుంటూరు జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి గుంటూరుకు తీసుకెళ్లారు. గురువారం ఉదయం పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు కుప్పం కోర్టులో హాజరు పరిచారు. వాదోపవాదాలు విన్న తర్వాత న్యాయమూర్తి శ్రీహరికి యాభైవేల సొంత పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేశారు. అలాగే అతనికి 35సి(3)బిఎన్‌ఎస్‌ఎస్ నోటీసులు అందించాలని ఆదేశించారు. కాగా అప్పటికే కుప్పం కోర్టు బయట గుంటూరు జిల్లా కొత్తపేట పోలీసులు వేచి ఉన్నారు. >>2

## న్యాయశాఖలో కొత్తగా 21 పోస్టులు

హోంశాఖలో 20 యేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులకు ఆమోదం: మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధిని అన్ని రంగాలకు పరిమితం చేసి, కార్యదక్షతతో సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.హోమ్ శాఖ లో 20ఏళ్లకు పైగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులకు ఆమోదం తెలిపామని వివరించారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధిని అన్ని దిశలో జరపడంతో ఆయా ప్రభుత్వ శాఖల్లో దీర్ఘకాలిక అపరిష్కృత అంశాలను పరిష్కరిస్తున్నామన్నారు.న్యాయశాఖలో 21పోస్టులు కొత్తగా సృష్టించామన్నారు. దాదాపు 41అంశాల పై మంత్రివర్గం



నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. రాష్ట్ర విభజనలో భాగంగా వచ్చిన భూమిలో దిల్లీలో ఏపీ భవన్ నిర్మాణానికి ఎన్బీసీసీ సంస్థ ఇచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారని తెలిపారు. స్వర్ణాంధ్ర భవన్ తరహాలో మంచి పేరు కూడా పెట్టాలని సీఎం సూచించారన్నారు. స్థానిక సంస్థల్లో షాపింగ్ కాంప్లెక్స్, కమర్షయల్ కాంప్లెక్స్ లలో యూనిఫాం రేటు పెట్టి ప్రతి ఏడు 7 శాతం పెంచేలా చర్యలకు క్యాబినెట్ ఆమోదం తెలిపినన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. కృష్ణా నది కుడి కరకట్ట డిజైన్ మార్చి 443.26 కోట్ల తక్కువ ఖర్చుతో చేపట్టే మూడు ప్యాకేజీలకు సవరించిన పరిపాలనా అనుమతులు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కరకట్ట నిర్మాణ ఖర్చును 1300కోట్ల రూపాయల నుంచి 443.26కోట్లకు తగ్గించామని అన్నారు. 11కిలోమీటర్లు మొత్తం కరకట్టలో 4 కిలోమీటర్లు మేర రోడ్డు కు సంభందించి ఈ చర్యలు ఉంటాయన్నారు. రాజధాని అమరావతి లో పరిపాలన భవనాలకు సంబంధించిన ఖర్చులకు పరిపాలన అనుమతులు మంజూరు క్యాబినెట్లో లభించింది. క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్లు ఒక్కోటి 43 అంతస్తులు ఉంటాయని తెలిపారు. సెల్ అండ్ కోర్ స్ట్రక్చర్ కోసం 1200 కోట్లు క్వాంటం వ్యాలీకి 37 లక్షల చదరపు అడుగులకు >>2

## 24 X 7 నాణ్యమైన విద్యుత్

సిఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

**విజయవాడ, ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవితో పాటు వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా పెరుగుతున్న పవర్ డిమాండ్ ను అందుకునేందుకు విద్యుత్ సంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ స్పష్టం చేశారు.విద్యుత్ సౌధ నుంచి విద్యుత్ పంపిణీ సంస్థలతో పాటు ఏఎన్ జి ఈ యల్ (ఏపీ జెన్కో ఎన్ హెచ్ పి సి) జాయింట్ వెంచర్ కంపెనీలతో విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ, రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, ప్రజలకు వినియోగదారులకు నాణ్యమైన నమ్మకమైన విద్యుత్ ను 24 గంటలు సరఫరా చేసేందుకు పగడ్బందీగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, రోజువారీ డిమాండ్ సుమారు 275 మిలియన్ యూనిట్లు (ఎంయూ)కు చేరిందని పేర్కొన్నారు. ఉష్ణోగ్రతలు పెరగడం, లోడ్ పరిస్థితులు అధికమవుతున్న నేపథ్యంలో, రుతుపవనాలు ప్రారంభమయ్యే వరకు గరిష్ట వేసవి కాలంలో విద్యుత్ సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే మే, జూన్, జూలై నెలల్లో తీవ్రమైన వేడి పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పడే >>2



వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో ఇళ్లను కూల్చుతున్న దృశ్యం

కోర్టు తీర్పుతో పేద ప్రజల ఇళ్లు తొలగింపు

ఇదేమి సంక్షేమ రాజ్యం.. నిరాశ్రయుల ఆక్రోశం

మత్స్యపురి గ్రామంలో ఉద్రిక్తత

## గూడు కూలింది.. గుండె చెదిరింది!

**ఏప్రిల్ 30, పశ్చిమ గోదావరి జిల్లా బ్యూరో:** ఏళ్ల తరబడి గూడు కట్టుకుని కాపురముంటున్న పేద గుండెలు కోర్టు నిర్ణయంతో రోడ్డుపాలయ్యాయి. పశ్చిమగోదావరి జిల్లాలో యాదృచ్ఛికంగా ఊహించని పరిస్థితులు తలెత్తుతున్నాయి. దశాబ్దాల తరబడి రోడ్ల పక్కన, కాలువల పక్కన చెరువుల పక్కన నివాసం ఉంటున్న వందలాది మంది పేదలు నిరుపేదలు నిరాశ్రయులవుతున్నారు... కాలుష్యం పేరుతో, ట్యాంకు పోరంబోకు స్థలం పేరుతో రోడ్ల అభివృద్ధి పేరుతో పేద ప్రజల ఇళ్ళను తొలగిస్తున్నారు. వెంటనే వారికి పునారావాసం, కల్పించకపోవడం, ప్రత్యామ్నాయంగా ఇళ్ళు వారు ఇవ్వకపోవడం తో వారు రోడ్ల మీద పడడంతో జన జీవన స్రవంతిలో కలవడానికి, సాధారణ జీవనం తిరిగి ప్రారంభించడానికి ఎన్నో ఆటుపోట్లు ఇబ్బందులుకు గురవుతున్నారు.. ఉండి నియోజకవర్గంలో ఇల్లు తొలగింపు ప్రారంభమై ప్రహసనంగా మారిన విషయం తెలిసిందే.. నేడు తాజాగా భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో గురువారం ట్యాంక్ పోరంబోకులో నివసిస్తున్నారంటూ 27 మంది పేదల ఇళ్ళను అధికార యంత్రాంగం >>2

1-5Pg7exHMNWJQET.qxd OK:1-5Pg7exHMNWJQET.qxd 1/1/02 7:37 AM Page 1



## తిరుమల సమాచారం



## శ్రీవారి చెంత మూడుముళ్ళతో ఒక్కటైన సినీనటుడు బెల్లంకొండ శ్రీనివాస్, కావ్య

### • పలువురు రాజకీయ, సినీప్రముఖుల హాజరు

**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వివాహం తిరుమలలో బుధవారం రాత్రి వైభవంగా జరిగింది. శ్రీవారి ఆలయానికి సమీపంలోని కర్ణాటక అతిథి గృహంలోని కల్యాణవేదికపై జరిగిన ఈ వివాహ వేడుకకు టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరు కుటుంబసభ్యులు, సినీ ప్రముఖులు హాజరై నూతన వధూవరులు సాయి శ్రీనివాస్ కావ్యలను ఆశీర్వదించారు. అలాగే ఇరు రాష్ట్రాలకు చెందిన పలువురు సినీ రాజకీయ ప్రముఖులు పెళ్లికి హాజరై కొత్తజంటకు శుభాకాంక్షలు అందజేశారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



## తిరుమలలో వడగళ్ల వాన

**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అసలే వేసవికాలం... ఆపై మండుతున్న ఎండలు.. ఉన్నపళంగా గురువారం మధ్యాహ్నం కొద్దిసమయం తిరుమలలో వడగళ్ళవాన కురిసింది. అదే సమయంలో తిరుపతినగరంలో చిరుజల్లులు పలకరించాయి. సూర్యుడు వేడి రోజురోజుకూ అధికమై రోహిణి కార్తె రాకముందే నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం 8గంటలు దాటిన తర్వాత బయటకు రావాలంటే జనం బెంబేలెత్తిపోతున్నారు. తిరుమల, తిరుపతిలోనూ వేడి తీవ్రత మరింత పెరిగింది. 42డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. రాయలసీమ, తమిళనాడు మీదుగా విస్తరించిన ద్రోణి ప్రభావంతో గురువారం మధ్యాహ్నం తేలికపాటి చిరుజల్లులు కురిశాయి. తిరుమలలో వడగళ్ళవాన రెండునిమిషాలు కురిసింది. దీంతో యాత్రికులు కొంత సేదదీరారు. మళ్ళీ సూర్యుడు వేడి తీవ్రంగా ఉంది. భక్తులు ఒక్కసారిగా వానదేవుడా కరుణించు స్వామీ అంటూ మొక్కారు.



## పద్మావతి అమ్మవారికి ఉపశమనం వసంతోత్సవాలు

**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. నేటి ఉదయం స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంత ఋతువులో మేషరాశిలో సూర్యుడు ఎక్కువ ప్రకాశవంతంగా ఉంటాడు. సూర్యకిరణాల వేడి వల్ల జీవులకు వ్యాధి బాధలు కలుగుతాయి. పద్మావతి అమ్మవారిని వసంతోత్సవాల ద్వారా ఆరాధించడం వల్ల భక్తులకు శారీరక, మానసిక శాంతి లభిస్తుందని విశ్వాసం.

**వైభవంగా స్నపనతిరుమంజనం:** వసంతోత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం అమ్మవారి ఉత్సవర్లను ఆలయం నుండి శుక్రవారపు తోటకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. శుక్రవారపు తోటలో శేషాచలం అడవిని తలపించేలా తీర్చిదిద్దారు. పచ్చని చెట్లు, పుష్పాలు, జంతువుల ఆకృతులు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఆవు, దూడ, కోతి, నెమలి, హంసలు, చిలుకలు వంటి రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇందులో 300 కేజీల వట్టి వేరు, 500 కేజీల సాంప్రదాయ పుష్పాలు, 15 వేల కట్ ఫ్లవర్స్‌తో వివిధ రకాల ఫలాలు వినియోగించారు. ఇందులో బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన అలంకరణ నిపుణులు, టిటిడి సిబ్బంది ఇందుకోసం పనిచేశారని డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మీ ్మ, ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఎఇఒ దేవరాజులు, అర్చకులు బాబుస్వామి, ఆలయ సూపరింటెండెంట్లు ముని చెంగల్రాయులు, రమేష్, సురేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చలపతి, భక్తులు పాల్గొన్నారు.

## తిరుమలలో కాకినాడ ఒంటరి బాలుడు

### • పోలీసుల అప్రమత్తతతో గుర్తింపు



**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అనాయకుడిగా ఒంటరిగా తిరుగుతున్న కాకినాడ బాలుడికి తిరుమల పోలీసులు రక్షణ కల్పించారు. గురువారం ఉదయం 9గంటల ప్రాంతంలో తిరుమలలోని లేపాక్షి కూడలి సమీపంలో ఓ బాలుడు ఒంటరిగా సంచరి స్తూన్నట్లు సిసికెమెరాల్లో కనుగొన్నారు. తిరుమల2 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది గమనించి బాలుడిని స్టేషన్‌కు తీసుకుని రక్షణ కల్పించారు. కాకినాడ జగన్నథపురం బ్రిడ్జి సమీపంకు చెందిన సిహెచ్.ధనుష్ (13)గా తెలిసింది. తల్లిదండ్రులు మందలించడంతో మూడు రోజుల క్రితం ఇంటి నుండి బయలుదేరి వచ్చాడు. రెండు మూడు రోజులుగా తిరుమలలో తిరుగుతున్నట్లు కనుగొన్నారు. తిరుమల పోలీసులు బాలుడి కదలికలను గమనించి అతను ఇచ్చిన వివరాల ఆధారంగా తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు చట్టపరమైన నిబంధనలను అనుసరించి బాలుడిని బాలల సంక్షేమ కమిటీ (సిడబ్ల్యుసి) తిరుపతిలో హాజరుపరిచారు. వారి సూచనల మేరకు తాత్కాలికంగా హోంలో చేర్పించారు. తల్లిదండ్రులు అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియ పూర్తిచేసిన తరువాత అతడిని తల్లిదండ్రులకు సురక్షి తంగా అప్పగించనున్నట్లు సిఐ రాముడు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను యాత్రల సమయంలో జాగ్రత్తగా చూసుకోవాలని, చిన్న విషయాలపై మందలించినప్పుడు వారు భావోద్వేగంగా స్పందించే అవకాశం ఉన్నందున ప్రేమతో మార్గనిర్దేశం చేయాలని ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు.

# ఫలించిన మంత్రి లోకేష్ వ్యూహం

### • టెన్త్‌లో పెరిగిన ఉత్తీర్ణత శాతం • 100రోజుల కార్యాచరణ ప్రణాళిక సత్ఫలితాలు



**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించడం అనేది ఐకమత్యంగా, అంకిత భావంతో సాధించిన సమష్టి విజయమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంకా సాధించాల్సింది చాలా ఉందని, అయితే అమలు చేసిన ప్రణాళికలు విజయవంతం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల్లో నైతిక విలువలు, సమగ్ర వికాసం కోసం మరింత కృషి చేయనున్నట్లు తెలిపారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి సమాజ సహకారం ఎంతో అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ఫెయిలైన వారు ఆత్మన్యూనతకు గురికావొద్దని, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చని భరోసా ఇచ్చారు. ఇక టెన్త్ పరీక్షా ఫలితాలపై ఏపీ విద్యాశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. టెన్త్ ఉత్తీర్ణత పెరగడానికి లోకేష్ 100రోజుల కార్యాచరణ ప్రణాళిక కారణమని వెల్లడించింది.

**100రోజుల కార్యాచరణ ప్రణాళిక:** 'పూనుస్పర్ధలు విద్యలందేవైరములు వాణిజ్యమందే" అనే గురజాడ మాటలను స్ఫూర్తిగా తీసుకుని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ మిషన్ ప్రారంభమైంది. ఇందులో భాగంగా రూపొందించిన 100రోజుల కార్యాచరణ ప్రణాళిక సత్ఫలితాలనిచ్చిందని విద్యాశాఖ వివరించింది. 2025 డిసెంబర్ 6 నుంచి 2026 మార్చి 15 వరకు పకడ్బందీగా అమలు చేసిన ఈ ప్రణాళికలో, విద్యార్థులపై ఒత్తిడి లేకుండా 46 స్లిప్ టెస్టులు నిర్వహించారు. ఈ మార్కులను 'లీప్' మొబైల్ యాప్‌లో నమోదు చేసి, ప్రతిరోజూ 6 డ్యాష్‌బోర్డ్‌ల ద్వారా విశ్లేషించారు.

**షైనింగ్ స్టార్స్.. రైజింగ్ స్టార్స్:** స్లిప్ టెస్టులలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వారిని 'షైనింగ్ స్టార్స్', 'రైజింగ్ స్టార్స్'గా గుర్తించారు. వారి వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రత్యేక బోధన అందించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

**సాధనే విజయం:** "సాధనమున పనులు సమకూరు ధరలోన" అన్న వేమన వాక్కును నిజం చేస్తూ, విద్యార్థులతో క్రమం తప్పకుండా సాధన చేయించడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఇందుకోసం విద్యాశాఖ ప్రత్యేకంగా మోడల్ పేపర్లు, క్వశ్చన్ బ్యాంకులను ఉచితంగా అందించింది. ముఖ్యంగా, నాన్‌లాంగ్వేజ్ సబ్జెక్టుల కోసం ద్విభాషా (బైలింగ్యువల్) పద్ధతిలో, ఒకవైపు తెలుగు మరోవైపు ఇంగ్లీషులో ప్రశ్నపత్రాలు రూపొందించి ఇవ్వడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడింది. ఏ ఒక్క అవకాశం జారకుండా డ్యాష్‌బోర్డ్ విశ్లేషణ ద్వారా విద్యార్థుల బలాబలాలను ముందుగానే అంచనా వేశారు. దీనికి అనుగుణంగా ప్రతి పాఠశాలకు 15 కార్యాచరణ ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేశారు. స్లిప్ టెస్టులలో వెనుకబడిన విద్యార్థుల కోసం 30 రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌ను ప్రత్యేకంగా నిర్వహించి, వారిపై దృష్టి సారించారు. పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు ప్రీఫైనల్, గ్రాండ్ టెస్టులు నిర్వహించారు.

**అమలు చేసిన పథకాలు:** ఈ కార్యాచరణ ప్రణాళికతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా విద్యార్థులకు అండగా నిలిచాయి. రుచికరమైన మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రఖి పేరుతో యూనిఫాం, బ్యాగు, షూ, పుస్తకాలు వంటివి ఉచితంగా అందించారు. తల్లికి వందనంఖి పథకం ద్వారా తల్లులకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించారు. ఈ సమన్వయ కృషి ఉత్తమ ఫలితాలకు బాటలు వేసింది. మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణ, అధికార యంత్రాంగం కృషి ఫలితంగా, మార్చి 2026 పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. గతేడాది 81.1 గా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 85.25 శాతానికి చేరింది. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఉత్తీర్ణత 72.8 నుంచి 78.39 శాతానికి పెరగడం విశేషం.

**ఫలితాల్లో భళా బాలిక అన్పించుకున్న విద్యార్థినీలు:** ఈ ఏడాది ఫలితాల్లో బాలుర కంటే బాలికలు పైచేయి సాధించారు. బాలుర ఉత్తీర్ణత 82.68 శాతం కాగా, బాలికలు 87.90శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటారు. బాలుర కంటే 5.22శాతం అధిక ఉత్తీర్ణత సాధించి భళా అనిపించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సున్నా శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు 16 ఉండగా, వాటిలో 11ప్రైవేట్ పాఠశాలలు కావడం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలలు కేవలం 5 మాత్రమే ఈ జాబితాలో ఉన్నాయి. ఇది ప్రభుత్వ విద్య నాణ్యతకు నిదర్శనంగా నిలుస్తోందని విద్యా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## పదో తరగతి ఫలితాలపై మంత్రి లోకేష్‌ను ప్రశంసించిన హోంమంత్రి అనిత



**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో విడుదలైన పదో తరగతి ఫలితాలపై రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత హర్షం వ్యక్తం చేశారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి, ఆయన ప్రవేశపెట్టిన ప్రణాళికల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం లోకేష్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగానే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పు కనిపిస్తోందని అన్నారు. ఈసారి పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం గతేడాది 81.14 శాతం నుంచి 85.25 శాతానికి పెరగడం సంతోషకరమని మంత్రి అనిత పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో 78.39శాతం ఉత్తీర్ణత నమోదు కావడం, బాలికలు 87.90శాతం ఉత్తీర్ణతతో బాలుర కంటే ముందుండటం శుభపరిణామమని తెలిపారు. లోకేష్ దార్శనికతకు, పక్కా ప్రణాళికకు ఈ ఫలితాలే నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. జిల్లాల వారీగా ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో, విజయనగరం మూడో స్థానంలో, అనకాపల్లి ఆరో స్థానంలో నిలవడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులకు మంత్రి అనిత అభినందనలు తెలిపారు. అదే సమయంలో, పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు నిరుత్సాహపడకుండా, పట్టుదలతో మళ్లీ ప్రయత్నించి విజయం సాధించాలని ఆమె సూచించారు.

## టిటిడి విద్యా సంస్థల అత్యుత్తమ ఫలితాలు




**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న తొమ్మిది ఉన్నత పాఠశాలలు గురువారం వెలువడిన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ స్థానం సాధించాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంక్యచౌదరి, జెఇఒ డాక్టర్ ఎ.శరత్, డిఇఒ వెంకటసునీలు అభినందించారు. రాష్ట్రంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలల నుండి 558 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాశారు. ఇందులో 524 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా 94 శాతం ఫలితాలు సాధించడం జరిగింది. తిరుపతి ఎస్వీ ఉన్నత పాఠశాలలకు చెందిన కె.ఆమని, ఎస్.పి.బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన ఎస్.గీతికా రెడ్డి 587 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ఎస్జీఎస్ హైస్కూల్‌కు చెందిన దత్తసాయి చరిష్మ 584 మార్కులు, ఎస్‌కెఆర్ ఎస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు కు చెందిన కె.యోగేష్ 580 మార్కులు సాధించి ఆ పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు. తాటితోపు ఉన్నత పాఠశాల విద్యార్థి పి.జనని 562 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. ఓరియంటల్ హైస్కూలు కు చెందిన ఎం.నాగచైతన్య 554 మార్కులు, తిరుమల ఎస్వీ హైస్కూలుకు చెందిన కె.వెంకటక్రిష్ణ 559 మార్కులతో ఆయా పాఠశాలల టాపర్‌లుగా నిలిచారు. భీమవరం ఎస్వీ డెఫ్ ప్రత్యేక హైస్కూలుకు చెందిన బి.చైతన్య కు 400 మార్కులకు 375 మార్కులు, తిరుపతి ఎస్వీ డెఫ్ ప్రత్యేక హైస్కూలు కు చెందిన ఇ.శ్రావ్యశ్రీ 400 మార్కులకు 373 మార్కులు సాధించి పాఠశాలల టాపర్‌గా నిలిచారు. ఈ రెండు పాఠశాలలు 100శాతం ఫలితాలు సాధించాయి. స్వీయ పర్యవేక్షణలో అన్ని ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించారు.

## రాష్ట్ర స్థాయి టాపర్ల జాబితాలో రాచమల్ల హేమశ్రీరెడ్డి



**అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా యాడికి మండలం వి.కొట్టాలపల్లి గ్రామానికి చెందిన రాచమల్ల హేమశ్రీరెడ్డి గురువారం ప్రకటించిన 10వ రతగతి పరీక్షల్లో రికార్డు మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. రాచమల్ల హేమశ్రీరెడ్డి తండ్రి ఆర్.వెంకట రామిరెడ్డి తాడిపత్రిలో విద్యుత్ శాఖ ఉద్యోగి కాగా, తల్లి రాచమల్ల ఝాన్సీ రాని గృహిణిగా ఉన్నారు. హేమశ్రీరెడ్డి గుడివాడలోని కెకెఆర్.గౌతమ్ పాఠశాలలో 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోపాటు కెకెఆర్ గౌతమ్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణ హేమశ్రీ పట్టుదలతో చదవడం వల్ల 10వ తరగతి పరీక్షల్లో 598 మార్కులు సాధించినట్లైంది. ఫస్ట్ లాంగ్వేజ్, థర్డ్ లాంగ్వేజ్‌లలో మాత్రమే ఒక్కొక్క మార్కు తగ్గింది. ఆర్.హేమశ్రీరెడ్డి కెకెఆర్ గౌతమ్ స్కూల్‌లో టాపర్‌గా నిలిచారు. ఇదే సమయంలో రాష్ట్రస్థాయిలో 598 మార్కులు వచ్చిన విద్యార్థులు దాదాపు 45 నుంచి 50 మధ్యలో ఉన్నట్లు సమాచారం. 599 మార్కులతో ఒక విద్యార్థి రాష్ట్ర టాపర్‌గా నిలిచారని తెలియవచ్చింది.

# నారాయణ విద్యా సంస్థల ప్రభంజనం

### 590పైన మార్కులు సాధించిన 508 మంది విద్యార్థులు




**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదవ తరగతి ఫలితాలలో నారాయణ విద్యా సంస్థలు మరోసారి ప్రభంజనం సృష్టించాయి. 10 మంది విద్యార్థులు ఏకంగా 598 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. మరో 9 మంది విద్యార్థులు 597 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 33 మంది 596 మార్కులు, 37 మంది 595 మార్కులు, 63 మంది 593 మార్కులు, 91 మంది 592 మార్కులు, 116 మంది 591 మార్కులు, 99 మంది 590 మార్కులు సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ విద్యా సంస్థలలో 590కి పైగా మార్కులు సాధించిన వారు 508 మంది ఉన్నారని నారాయణ విద్యా సంస్థల కోర్ కమిటీ సభ్యురాలు పి.రమా నారాయణ తెలిపారు.

అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను గురువారం విజయవాడలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యురాలు రమా నారాయణతో పాటు డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ, శరణి నారాయణ పాల్గొని విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ లెక్కల పాఠ్యాంశములో 2786 మంది విద్యార్థులు నూటికి నూరు మార్కులు సాధించారన్నారు. తెలుగులో 2432 మంది 100కి 100 మార్కులు సాధించగా, సైన్సులో 782 మంది, సోషల్ లో 1284 మంది వందకు వంద మార్కులు సాధించారని తెలిపారు. నారాయణ విద్యా సంస్థలలో మొత్తం 14186 మంది 99.03 మంది ఉత్తీర్ణులయ్యారని, మొత్తం విద్యార్థులలో సగటున 520.7 మార్కులు సాధించారని వివరించారు. రాష్ట్రంలో అత్యధిక సగటు మార్కులు 520.7 సాధించిన సంస్థగా నారాయణ చరిత్ర సృష్టించిందని స్పష్టం చేశారు. నారాయణ సంస్థ పటిష్ట ప్రణాళిక, ఉపాధ్యాయుల అంకుఠిత దీక్షకు నిదర్శనంగా ఈ ఫలితాలు నిలిచాయని ఆనందం వ్యక్తం చేశారు.

రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలకు సంబంధించిన సిలబస్ ను తమ రోజు వారి పాఠ్యాంశాలలో భాగంగా బోధించటం ద్వారా తమ విద్యార్థులు అంతర్జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభకనబరుస్తున్నారన్నారు. నారాయణ సిటీస్పార్క్, ఒలింపియాన్, మెడిస్పార్న్ ప్రోగ్రామ్స్‌తో బోధన చేయటం కారణంగానే ఘనవిజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు.

పి.సింధూర నారాయణ మాట్లాడుతూ నేటి పోటీప్రపంచంలో అన్ని పరీక్షలు ఆన్ లైన్ లో నిర్వహిస్తున్నందున నారాయణ సంస్థ కూడా తన విద్యార్థుల కోసం స్కూల్ స్థాయి నుండే ఆన్లైన్ ఎగ్జామ్స్‌పై శిక్షణ అందించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింద న్నారు. ఇందులో ముఖ్యంగా అంశాల వారీగా, అధ్యాయాల వారీగా పాఠ్యాంశా లపై పట్టు కోసం పరీక్షలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. ప్రతి అంశంపై అవగాహన కోసం ప్రత్యేకంగా రూపొందిం చిన యానిమేటెడ్ వీడియోలు ఉంటాయ న్నారు. డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ స్కూల్ స్థాయిలోనే విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేందుకు ఇంటిగ్రేటెడ్ సిలబస్ అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నామన్నారు.

విద్యార్థుల్లో అవగాహన స్థాయిని పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పోటీపరీక్షల శిక్షణ కోసం సిటీ స్పార్క్, ఒలింపియాడ్, ఈటెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్‌తో శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ పునాది కారణంగానే జాతీయస్థాయి జెఇఇ మెయిన్స్/ అడ్వాన్స్, నీట్ వంటి పోటీపరీక్షల్లో అల్ ఇండియా టాప్ ర్యాంకులు సాధిస్తున్నామన్నారు. ఇంతటి అద్భుత విజయాలకు కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నారాయణ డైరెక్టర్స్ అభినందనలు తెలిపారు.



## కపిలేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా అంకురార్పణ

**తిరుపతి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో వైష్ణవ ఆలయం కపిలేశ్వ రాలయంలో నేడు జరుగనున్న పత్రపుష్పయాగానికి గురువారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా విష్ణ్వేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అంకురార్పణ, నవకలశస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. నేటి ఉదయం 7 నుండి సోమస్కంద మూర్తి, కామాక్షి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉదయం 10 నుండి పత్ర పుష్పయాగ మహోత్సవం జరుగనుంది. తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలు, పత్రాలతో అభిషేకం చేస్తారు. సాయంత్రం స్వామివారి తిరువీధి ఉత్సవం జరుగనుంది. గృహస్తులు(ఇద్దరు) రూ.200లు చెల్లించి పత్రపుష్పయాగంలో పాల్గొనవచ్చు. ఆలయంలో బ్రహ్మోత్సవాలు, ఇతర ఉత్సవాల్లో అర్చక పరిచారకులు, భక్తుల వల్ల తెలియక జరిగిన పొరబాట్లకు ప్రాయశ్చిత్తంగా పత్రపుష్పయాగం నిర్వహిస్తారు.

## కుప్పం ఎయిర్‌పోర్టు భూసేకరణకు మార్గం సుగమం

### హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ

**విజయవాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కుప్పం విమానాశ్రయ భూసేకరణకు మార్గం సుగమమైంది. 150 ఎకరాల సేకరణ నోటిఫికేషన్లపై జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు తెలిపింది. భూ సేకరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను ఇటీవల ఏపీ హైకోర్టు కొట్టేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం తీర్పుపై పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

ప్రజాప్రయోజనం స్పష్టంగా నిరూపించలేదని పిటిషనర్ల తరపు న్యాయవాది వాదించారు. సామాజిక ప్రభావం అంచనా నివేదిక తమకు ఇవ్వలేదన్నారు. అభ్యంతరం చెప్పే అవకాశం తమకు హైకోర్టులో ఇవ్వలేదని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం, హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. భూసేకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.

# డ్రోన్ టెక్నాలజీతో పోలీసింగ్‌కు కొత్త దిశ

### • తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



**తిరుపతి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనేగాక ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ యాత్రాస్థలంగా, స్మార్ట్‌సిటీ తిరుపతి నగరంలో యాత్రికుల భద్రత, ప్రజల రక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నారు. అందుకు అధునాతన డ్రోన్ సాంకేతికతతో జనసమూహాన్ని క్షుణ్ణంగా లెక్కించే సామర్థ్యంతో ఏర్పాటుచేశారు. రాత్రి-పగలు తేడా లేకుండా నిరంతర పర్యవేక్షణ చేసేలా, థర్మల్ నైట్ విజన్ టెక్నాలజీతో నిఘా బలోపేతం చేస్తున్నారు. స్పాట్‌లైట్‌తో చీకట్లో కూడా సెర్చ్ ఆపరేషన్లు. వాయిస్ మెసేజ్‌లు/హెచ్చరికలు ప్రసారం చేసే సదుపాయం కలిగిఉంది.

తిరుపతి జిల్లా సైబర్ విభాగం ఆధ్వర్యంలో ఆధునిక నిఘా వ్యవస్థ అమలు చేస్తున్నారు. తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత బలోపేతం చేసే దిశగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను పోలీస్ విభాగానికి అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో అసాంఘిక కార్యకలాపాలను ముందుగానే గుర్తించి అరికట్టడంలో డ్రోన్ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ డ్రోన్ కెమెరాలు ఏఐ సాంకేతికతతో పనిచేస్తూ, పెద్ద సంఖ్యలో ఉన్న జనసమూహాన్ని క్షుణ్ణంగా లెక్కించడం, స్పష్టమైన ఫోటోలు, వీడియోలు తీయడం వంటి అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. థర్మల్ కెమెరా, నైట్ విజన్ సదుపాయాలతో రాత్రి-పగలు తేడా లేకుండా నిరంతరాయంగా పర్యవేక్షణ కొనసాగించగలవని తెలిపారు. ఈ డ్రోన్‌లలో ఏర్పాటు చేసిన స్పీకర్ ద్వారా వాయిస్ రికార్డింగ్ మెసేజ్‌లు, హెచ్చరికలను ప్రత్యక్షంగా ప్రజలకు చేరవేయడం సాధ్యమవుతుందని, అత్యవసర పరిస్థితులు, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహ నిర్వహణలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు.

ఈ డ్రోన్‌లో ఉన్న స్పాట్‌లైట్ సదుపాయం వల్ల చిమ్మచీకట్లో కూడా లైట్ వేస్తూ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించడం సులభమవుతుందని తెలిపారు. 48 మెగాపిక్సెల్ కెమెరా, మల్టీడైరెక్షనల్ కెమెరా వ్యవస్థ, 112ఎక్స్ జూమ్ సామర్థం వంటి ఫీచర్లతో దూర ప్రాంతాల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను అందుకోవచ్చ న్నారు. మనుషులు తప్పిపోయినా, ఫైర్ స్పాటింగ్, రాత్రి వేళ ఆపరేషన్లలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. నైట్ విజన్ ఫీచర్స్ కారణంగా తక్కువ వెలుతురు పరిస్థితుల్లో కూడా అధిక నాణ్యత గల వీడియోలు, ఫోటోలు తీయవచ్చు అన్నారు.

ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ప్రతి సబ్ డివిజన్‌కు డ్రోన్ కెమెరాలను ఇప్పటికే అందజేసి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ డ్రోన్ వ్యవస్థ సైబర్ విభాగం ఆధీనంలో పనిచేస్తూ, ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతమైన విజిబుల్ పోలీసింగ్ సేవలు అందించడంలో దోహదపడుతుందని తెలిపారు.




## ప్రతి జిల్లాలో అరకు కాఫీ షాపులు... మహిళల ఉపాధికి మెప్మా చర్యలు

**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళా సాధికారతకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, నేటివ్ అరకు కాఫీ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ ఆధ్వర్యంలో కుదిరిన ఈ ఎంవోయూ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఫ్రాంచైజ్ విధానంలో అరకు కాఫీ దుకాణాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి జిల్లాలో రెండేళ్లలో రెండు అరకు కాఫీ షాపులు స్థాపించనున్నారు. మహిళలకు ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు కల్పించడం ఒప్పందం ప్రధాన లక్ష్యం. రూ.5.90 లక్షలతో ఓ దుకాణం, రూ.10 లక్షలతో మొబైల్ కాఫీ షాప్‌వంటి రెండు మోడల్స్ ఎంపిక చేశారు. పీఎంఎఫ్‌ఎంఈ, పీఎంఈజీపీ పథకాల కింద మహిళలకు రుణాలు, సబ్సిడీలు అందజేస్తారు.

# ఇరాన్ యుద్ధంతో పాక్ కుదేలు

**పెనుభారం మోపిందని కేబినెట్‌లో ప్రధాని షరీఫ్ ఆందోళన : 800 మిలియన్ డాలర్లకు పెరిగిన చమురు దిగుమతి బిల్లు**

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం గత రెండేళ్లలో తాము సాధించిన ఆర్థిక పురోగతిపై తీవ్ర ప్రభావం చూపిందని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా దేశ చమురు దిగుమతి బిల్లు 300 మిలియన్ డాలర్ల నుంచి 800 మిలియన్ డాలర్లకు పెరిగిపోయిందని, ఇది ఆర్థిక వ్యవస్థపై పెనుభారం మోపుతోందని కేబినెట్ సమావేశంలో తెలిపారు. పశ్చిమాసియాలో శాంతిని పునరుద్ధరించి, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రాంతీయ స్థిరత్వం కోసం పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలను కేబినెట్‌కు వివరిస్తూ ఏప్రిల్ 11న ఇస్లామాబాద్ వేదికగా అమెరికా,ఇరాన్ ప్రతినిధుల మధ్య ఏకంగా 21 గంటల పాటు మారథాన్ చర్చలు జరిగాయని, ఇది దౌత్యపరంగా ఒక ముఖ్యమైన ముందడుగు అని షెహబాజ్ పేర్కొన్నారు. ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, ఉప ప్రధాని ఇషాక్ దార్ వంటి సీనియర్ అధికారుల సమన్వయంతో ఈ చర్చలు విజయవంతమయ్యాయని, దాని ఫలితంగానే ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోందని వివరించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ తన బృందంతో పాకిస్తాన్‌లో పర్యటించి, పలు దఫాలు చర్చలు జరిపారని ప్రధాని వెల్లడించారు. తనతో రెండు గంటల పాటు సమావేశమయ్యారని, తమ నాయకత్వంతో సంప్రదించిన తర్వాత సానుకూల నిర్ణయం తీసుకుంటామని అరాఘ్చీ హామీ ఇచ్చారని చెప్పారు. అరాఘ్చీ రష్యా పర్యటనకు ముందు ఫోన్‌లో మాట్లాడారని, ఒమన్‌లో జరిగిన సమావేశాలు సానుకూల దృక్పథంతో జరిగాయని ఆయన చెప్పినట్లు షెహబాజ్ తెలిపారు. త్వరలోనే ఈ వివాదం ముగుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో రెండో విడత చర్చలకు పాకిస్తాన్ ఆతిథ్యం ఇవ్వడానికి ప్రణాళికలు రచిస్తోంది. శాంతి పరిష్కారం కోసం ఇరాన్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవలే పునరుద్ఘాటించారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, పలువురు ఉన్నత కమాండర్లు మరణించడంతో ఈ యుద్ధం ప్రారంభమైంది. ఇరాన్ ప్రతీకార చర్యలతో ఈ ఘర్షణ గల్ఫ్ ప్రాంతమంతటా విస్తరించిన విషయం తెలిసిందే.



పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

**ఇరాన్ యుద్ధంకోసం రూ.2.1 లక్షలకోట్లు ఖర్చు**

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** ఇరాన్‌తో యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థపై పెనుభారాన్ని మోపింది. ఈ యుద్ధం కారణంగా ఇప్పటివరకు 25 బిలియన్ డాలర్లు భారత కరెన్సీలో దాదాపు రూ.2.1 లక్షల కోట్లు ఖర్చయినట్లు పెంటగాన్ బడ్జెట్ చీఫ్ అధికారికంగా ప్రకటించారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత అమెరికా ప్రభుత్వం విడుదల చేసిన అత్యంత సమగ్రమైన అంచనా ఇదే కావడం గమనార్హం. ఇరాన్‌పై జరిపిన దాడుల వల్ల అమెరికా వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణులు, బాంబుల నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. యుద్ధం ప్రారంభమైన మొదటి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను వినియోగించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో రక్షణ బడ్జెట్‌పై జరిగిన కీలక సమావేశంలో అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ పాల్గొన్నారు. రక్షణ బడ్జెట్‌ను 40 శాతం పెంచడం ద్వారా గతంలో జరిగిన తక్కువ పెట్టుబడుల లోటును పూడ్చుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమయంలో, యుద్ధంపై ప్రతిపక్ష డెమొక్రాట్లు, కొందరు రిపబ్లికన్ల వ్యాఖ్యలు "ఓటమిని కోరేవిగా" ఉన్నాయని ఆయన విమర్శించారు. చైనాతో ఆధిపత్యం కోసం కాకుండా, ఒక సమతుల్య సంబంధాన్ని కొనసాగించడానికే అమెరికా ప్రయత్నిస్తుందని హెగ్సెత్ స్పష్టం చేశారు. ఇరాన్‌తో యుద్ధంలో సహకరించని మిత్రదేశాలు, ముఖ్యంగా నాటో సభ్య దేశాలు, తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, పోలాండ్ వంటి దేశాలను ఆదర్శవంతమైన మిత్రదేశాలుగా ఆయన కొనియాడారు. గతంలో ఇరాన్ కూడా యుద్ధం వల్ల తమకు రూ. 25 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని, దానికి అమెరికా బాధ్యత వహించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది.

## ఆపరేషన్ సిందూర్ నిలిపివేత
# మా సొంత నిర్ణయమే!

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఆపరేషన్ సిందూర్ నిలిపివేతపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను భారత్ తన సొంత నిర్ణయం మేరకే నిలిపివేసిందని ఆయన అన్నారు. కానీ అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికీ తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఏఎన్ఐ నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిలిపివేత వ్యూహాత్మక నిర్ణయమేనని అన్నారు. కానీ సామర్థ్యం లేక నిలిపివేయలేదని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్ మన సాయుధ దళాల సమైక్యతకు ఒక ఉదాహరణ అన్నారు. మన త్రివిధ దళాలు సమన్వయంతో ముందుకు వెళ్లాయని ప్రశంసించారు. సొంత నిబంధనలు, నిర్ణయం ప్రకారమే సరైన సమయంలో దానిని ముగించామని తెలిపారు. ఇది మనం స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయమని పునరుద్ఘాటించారు. పాకిస్థాన్ అంతర్జాతీయ ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అని రాజ్‌నాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదం కేవలం దేశ వ్యతిరేక చర్య మాత్రమే కాదని, దానికి బహుముఖ కోణాలు ఉన్నాయని అన్నారు. దానిని కూకటివేళ్లతో పెకలించాలని ఆయన పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అనునిత్యం ఉగ్రవాదానికి మద్దతుగా నిలుస్తోందని ఆరోపించారు. భారత్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి కేంద్రమైతే పాకిస్థాన్‌మాత్రం తీవ్రవాదానికి కేంద్రబిందువు అని రాజ్‌నాథ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాజ్‌నాథ్‌నాథ్‌సింగ్

# మూడో కాన్పుకు ప్రసూతి సెలవు ఇవ్వాల్సిందే

**- తమిళనాడు ప్రభుత్వానికి మద్రాసు హైకోర్టు ఆదేశం**

**- మెటర్నిటీ లీవ్స్ విషయంలో వివక్ష చూపకూడదని వ్యాఖ్య**



**చెన్నై, ఏప్రిల్ 30:** ఉద్యోగులకు ప్రసూతి ప్రయోజనాలను, ముఖ్యంగా మూడో కాన్పుకు ఇచ్చే సెలవును మంజూరు చేయడంలో ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపకూడదని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. పాయా నిషా దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ, జస్టిస్ ఆర్. సురేష్ కుమార్, ఎన్. సెంథిల్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ఫిబ్రవరి 2, 2026 నుండి ఫిబ్రవరి 1, 2027 వరకు ప్రసూతి సెలవు కోరుతూ పిటిషనర్ దాఖలు చేసిన విజ్ఞప్తిని తిరస్కరిస్తూ విల్లుపురం ప్రధాన జిల్లా జడ్జి మార్చి 27, 2026న జారీ చేసిన ఉత్తర్వులను, ఏప్రిల్ 27, 2026న తిరిగి విధుల్లో చేరమని ఆమెను కోరిన విల్లుపురం మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను ధర్మాసనం రద్దు చేసింది. మార్చి 13, 2026 నాటి ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)ను పరిగణనలోకి తీసుకోకుండా, నిషా సమర్పించిన దరఖాస్తును పరిశీలించి, మొదటి, రెండవ గర్భం దాల్చిన మహిళలకు ఇచ్చే ప్రసూతి సెలవుతో సమానంగా ఒక వారంలోగా ప్రసూతి సెలవును మంజూరు చేయాలని ధర్మాసనం జిల్లా జడ్జిని ఆదేశించింది.

# వారి కోసం ఆ చట్టాలను మార్చండి

**- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం.. బాలిక అబార్షన్ కేసులో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** మైనర్ బాలికలపై జరిగిన అత్యాచారాల కారణంగా ఏర్పడిన గర్భాలను చట్టబద్ధంగా తొలగించుకోవడానికి ఉన్న కాల పరిమితిని తొలగించేందుకు, వైద్యపరమైన గర్భ విచ్ఛేద చట్టాన్ని (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్) సవరించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం 30 వారాల గర్భంతో ఉన్న 15 ఏళ్ల బాలిక గర్భాన్ని తొలగించాలన్న ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఆదేశానికి వ్యతిరేకంగా, న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) దాఖలుచేసిన క్యూరేటివ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం గురువారం విచారించింది. గర్భం 24 వారాల గరిష్ట పరిమితిని దాటిందని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈదశలో, మైనర్లపై అత్యాచారాల కేసులలో గరిష్ట పరిమితిని తొలగించేందుకు చట్టాన్ని సవరించాలని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. "మైనర్ బాలికపై అత్యాచారం కారణంగా అవాంఛిత గర్భం దాల్చిన సందర్భాలలో,కాలపరిమితి వర్తించకుండా ఉండేలా దయచేసి మీ చట్టాన్ని సవరించండి," అని సిజెఐ అన్నారు. మైనర్ బాధితురాలు గర్భం దాల్చిన విషయాన్ని గ్రహించి, చట్టబద్ధమైన పరిష్కారాల గురించి తెలుసుకునేలోపే, కాలపరిమితి ముగిసిపోతుందని ధర్మాసనం పేర్కొంది. చాలా మంది బాధితులు ఈ విషయాన్ని బయట పెట్టడానికి వెనుకాడతారని కూడా ధర్మాసనం ఎత్తి చూపింది. అటువంటి పరిస్థితిలో, పరిష్కారాలను నిలిపివేయలేమని తెలిపింది. బాలికలపై అత్యాచారాల కేసులలో విచారణలు వీలైనంత త్వరగా జరి గేలా చట్టాన్ని సవరించాలని సిజెఐ అన్నారు. నేటి విచారణ సందర్భంగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను ఉపయోగించి గర్భస్రావానికి అనుమతి ఇచ్చినప్పుడు, చట్టబద్ధమైన పరిమితులు వైద్యులకు మాత్రమే వర్తిస్తాయని, అవి కోర్టుకు వర్తించవని ధర్మాసనం ఏఎస్‌జీకి తెలిపింది. ఎయిమ్స్ అభ్యర్థనను స్వీకరించడానికి కోర్టు నిరాకరించింది. ఆసుపత్రి తన నిర్ణయాన్ని మైనర్‌పై రుద్దలేదని పేర్కొంది. గర్భాన్ని కొనసా గించాలా లేదా తొలగించుకోవాలా అనేది నిర్ణయిం చుకోవాల్సింది ఆ బాలికేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**పర్షియన్‌గల్ఫ్‌లో 2379**

## అమెరికా సైనికుల డేటా లీక్.. హండాలా సైబర్‌గ్రూప్ వాట్సాప్‌లలో సందేశాలు

**టెహ్రాన్, ఏప్రిల్ 30:** ఇరాన్‌తో సంబంధాలున్న ఓ హ్యాకర్ల బృందం అమెరికాకు గట్టి షాక్ ఇచ్చింది. పర్షియన్ గల్ఫ్‌లో మోహరించిన 2,379 మంది అమెరికా మెరైన్స్ వ్యక్తిగత వివరాలను లీక్ చేసినట్లు హండాలా అనే సైబర్ గ్రూప్ ప్రకటించింది. తమ టెలిగ్రామ్ ఛానెల్‌లో సైనికుల పేర్లు, ఇతర వివరాలను విడుదల చేసినట్లు తెలిపింది. తమ నిఘా సామర్థ్యాలను చాటుకునేందుకే ఈ లీక్‌కు పాల్పడినట్లు హ్యాకర్లు పేర్కొన్నారని అమెరికా పత్రిక ఒకటి వెల్లడించింది. అంతటితో ఆగకుండా ఆ సైనికుల వాట్సాప్‌కు మేం మిమ్మల్ని గమనిస్తున్నాం, మిమ్మల్ని లక్ష్యంగా చేసుకోవచ్చు అంటూ బెదిరింపు సందేశాలు పంపినట్లు ఇరాక్‌కు చెందిన షఫాక్ న్యూస్ రిపోర్ట్ చేసింది. సైనికుల కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి చిరునామాలు, వారి దినచర్యలు, కదలికల సమాచారం తమ వద్ద ఉందని హ్యాకర్ల బృందం హెచ్చరించింది. ఈ ఘటనపై అమెరికా రక్షణ శాఖ పెంటగాన్ తీవ్రంగా స్పందించింది. సైనికుల వివరాలు బహిర్గతం కావడం భద్రతకు పెను ముప్పు అని భావిస్తూ ఈ సైబర్ దాడిపై ఉన్నత స్థాయి దర్యాప్తు ప్రారంభించింది. డేటా ఎలా చోరీకి గురైందనే దానిపై అధికారులు దృష్టి సారించారు. ఇదే హండాలా గ్రూప్ గత నెలలో ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ వ్యక్తిగత ఈ మెయిల్‌ను హ్యాక్ చేసినట్లు ప్రకటించుకోవడం గమనార్హం. ప్రస్తుతం అమెరికా,ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ఈ సైబర్ దాడి జరగడం ప్రాధాన్యంను సంతరించుకుంది. ఈ ఘటనతో అంతర్జాతీయ ఘర్షణల్లో సైబర్ దాడులు మరింతకీలకంగా పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

**భారత్‌కు క్షమాపణలు చెప్పిన నేపాల్ ఎయిర్‌లైన్స్**

**ఖాట్మండు, ఏప్రిల్ 30:** నేపాల్ ఎయిర్‌లైన్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వివాదాస్పద మ్యాప్ విషయంలో వెనక్కితగ్గి, భారత్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పింది. జమ్మూకశ్మీర్‌ను పాకిస్థాన్‌లో భాగంగా చూపడం వంటి సున్నితమైన అంశంపై తలెత్తిన వివాదాన్ని ఆ సంస్థ సకాలంలో గుర్తించి సరిదిద్దుకుంది. సోషల్ మీడి యాలో షేర్ చేసిన నెట్‌వర్క్ మ్యాప్‌లో అంతర్జాతీయ సరిహద్దులకు సంబంధించి భౌగోళిక వ్యత్యాసాలు ఉన్నాయని నేపాల్ ఎయిర్‌లైన్స్ స్పష్టం చేసింది. ఆ మ్యాప్ తమ దేశ అధికారిక వైఖరికాదని, కేవలం అది ఒక సాంకేతిక పొరపాటు మాత్రమేనని పేర్కొంటూ హృదయపూర్వక క్షమాపణలు కోరింది. భారత్‌తో ఉన్న బలమైన సంబంధాలను గౌరవిస్తామని, ఎవరి మనస్తాపానికైనా చింతిస్తున్నామని తెలిపింది. వివాదం రేగిన వెంటనే ఆ పోస్ట్‌ను తొలగించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు తలెత్తకుండా అంతర్గత సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. మన దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన జమ్మూకశ్మీర్ విషయంలో జరిగిన ఈ తప్పిదంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు రావడంతో నేపాల్ ఎయిర్‌లైన్స్ వేగంగా స్పందించింది. ఇరు దేశాల మధ్య ఉన్న సత్సంబంధాల దృష్ట్యా ఇలాంటి పొరపాట్లు దౌత్యపరమైన ఇబ్బందులకు దారితీయకుండా ఉండటానికి వెంటనే క్షమాపణ చెప్పింది.

# మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**15 మంది దుర్మరణం... 30 మందికి తీవ్ర గాయాలు**



సంఘటనా స్థలంలో రోదిస్తున్న బాధితుల కుటుంబసభ్యులు,

**థార్, ఏప్రిల్ 30:** మధ్యప్రదేశ్‌లోని థార్‌జిల్లాలో గత రాత్రి కూలీలతో వెళ్తున్న పికప్ వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడటంతో 15 మంది దుర్మరణం చెందారు. వీరిలో మహిళలు, చిన్నారులు ఉన్నారు. మరో 30మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఇండోర్ అహ్మదాబాద్ జాతీయ రహదారిపై ఈ విషాద ఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, పనులు ముగించుకుని సుమారు 40 మందికి పైగా కూలీలు ఒక పికప్ వ్యాన్‌లో తమ గ్రామాలకు తిరుగు ప్రయాణమయ్యారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులతో, అతివేగంతో వెళ్తున్న వాహనం చిక్లియా ఫాటా సమీపంలో నియంత్రణ కోల్పోయింది. దీంతో వాహనం పలుమార్లు పల్టీలు కొట్టి, డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న ఎస్‌యూవీని ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు వ్యాన్‌లో ఉన్నవారు దాని కింద నలిగిపోయి ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను థార్‌లోని జిల్లా భోజ్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం ఇండోర్‌లోని ఆసుపత్రులకు తరలించారు.

ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని సహాయ నిధి నుంచి రూ. 2 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఈ ఘటనపై తిర్లా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్‌సిఎల్‌టి అధ్యక్షుడిగా జస్టిస్ అనుపిందర్ సింగ్ గ్రేవాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) అధ్యక్షుడిగా పంజాబ్ – హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ (పదవీ విరమణపొందిన) అనుపిందర్ సింగ్ గ్రేవాల్‌ను నియమించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సిబ్బంది,శిక్షణ శాఖ(డిఓపిటి) జారీ చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, "పంజాబ్ – హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన జస్టిస్ అనుపిందర్‌సింగ్ గ్రేవాల్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) అధ్యక్ష పదవికి నియమించాలన్న కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఈ నియామకం రూ.80,000 (స్థిర వేతనం) (సవరణకు ముందు) వేతన శ్రేణిలో, పదవీ బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి ఐదేళ్ల పాటు లేదా ఆయనకు 67 ఏళ్లు నిండే వరకు ఈ రెండింటిలో ఏది ముందుగా సంభవిస్తే అప్పటి వరకు అమలులో ఉంటుంది," అని ఆ ప్రకటన పేర్కొంది. ఎన్‌సిఎల్‌టి అధ్యక్షుడిగా నవంబర్ 1, 2021 నుండి సేవలందించి, ఈ ఏడాది ప్రారంభంలో పదవీ విరమణ చేసిన జస్టిస్ రామలింగం సుధాకర్ స్థానంలో జస్టిస్ గ్రేవాల్ బాధ్యతలు స్వీకరిస్తారు. పంజాబ్‌లోని లూధియానా జిల్లాకు చెందిన ఒక రైతు కుటుంబంలో మార్చి 10, 1964న జన్మించిన జస్టిస్ గ్రేవాల్, ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. అక్కడ ఆయన 1985లో చరిత్రలో బిఎ (ఆనర్స్), 1987లో చరిత్రలో ఎంఎ పూర్తి చేశారు. ఆ తర్వాత ఆయన ఎల్‌ఎల్‌బి పట్టా పొందారు. 1992లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందారు. ఆయన 1992లో పంజాబ్ – హర్యానా హైకోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, పంజాబ్ ప్రభుత్వంలో అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్, డిప్యూటీ అడ్వకేట్ జనరల్, సీనియర్ డిప్యూటీ అడ్వకేట్ జనరల్, అదనపు అడ్వకేట్ జనరల్ వంటి అనేక ముఖ్యమైన న్యాయ పదవులలో పనిచేశారు. జస్టిస్ గ్రేవాల్ నవంబర్ 2009లో పంజాబ్ – హర్యానా హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ కేసులను వాదించడానికి సీనియర్ ప్యానల్ కౌన్సెల్‌గా నియమితులయ్యారు. బెంచ్‌కు పదోన్నతి పొందే వరకు ఆ పాత్రలో కొనసాగారు. ఆయన సెప్టెంబర్ 25, 2014న పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. తరువాత, డిసెంబర్ 2014లో రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ అయ్యి, మే 2016లో అక్కడ శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత, ఆయన తిరిగి పంజాబ్ –హర్యానా హైకోర్టుకు బదిలీ అయ్యారు, అక్కడ అక్టోబర్ 2016లో బాధ్యతలు స్వీకరించారు.



## హెచ్‌1బి లాటరీతో ఉద్యోగం కోల్పోయిన ఎన్నారై టెక్కీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** అమెరికాలో ఏటా 2 లక్షల డాలర్ల (సుమారు రూ.1.6 కోట్లు) భారీ వేతనం అందుకుంటున్న ఓ ఎన్నారై టెక్కీ హెచ్ 1బీ వీసా లాటరీలో ఎంపిక కాకపోవడంతో ఉద్యోగం కోల్పోయి భారత్‌కు తిరిగి రావాల్సి వచ్చింది. ప్రస్తుతం రూ.40 లక్షల అప్పుతో ఇక్కడి కఠినమైన ఉద్యోగ మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని సోషల్ మీడియాలో తన ఆవేదనను పంచుకున్నారు. హెచ్ 1బీలో ఎంపిక కాకపోవడంతో భారత్‌కు బలవంతంగా తిరిగి వచ్చాడు. తన వీసా గడువు ముగిసిపోవడం, పనిచేస్తున్న యూఎస్ కంపెనీకి భారత్‌లో కార్యాలయం లేకపోవడంతో బదిలీకి అవకాశం లేక తప్పనిసరి పరిస్థితుల్లో వెనక్కి రాక తప్పలేదని తెలిపారు. ఉన్నట్టుండి భారీ ఆదాయం సున్నాకి పడిపోవడం, స్వదేశానికి తిరిగి రావడం తనను తీవ్ర షాక్‌కు గురి చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇక్కడి జాబ్ మార్కెట్ అతిపెద్ద అడ్డంకిగా మారింది. పోటీ చాలా తీవ్రంగా ఉంది. కానీ, నన్ను ఆశ్చర్యపరిచిన విషయం ఇంటర్వ్యూల కఠినత్వం. అమెరికాతో పోలిస్తే ఇక్కడ అడుగుతున్న ప్రశ్నలు చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉన్నాయని వాపోయారు. రూ.40 లక్షల అప్పు తీర్చాలన్న ఒత్తిడి తన మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తోందని వివరించారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో నెటిజన్లు పలు సలహాలు ఇచ్చారు. అధిక జీతంపై ఆశలు తగ్గించుకుని, ముందు ఏదో ఒక ఉద్యోగంలో చేరడంపై దృష్టి పెట్టండని ఒకరు సూచించారు. మీ అంతర్జాతీయ అనుభవం, 2 లక్షల డాలర్ల జీతం అనే అహాన్ని పక్కనపెట్టండి. ఇప్పుడు రూ.15-20 లక్షల ప్యాకేజీ వచ్చినా అదృష్టమే అని మరో యూజర్ వ్యాఖ్యానించారు. అమెరికా జీతంతో పోల్చుకోవద్దని, భారత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అంచనాలు పెట్టుకోవాలని చాలామంది సలహా ఇచ్చారు.

**ఇరాన్‌పై భూతల దాడిచేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు..!**

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ వార్నింగ్

**మాస్కో, ఏప్రిల్ 30:** ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయొద్దని, అలాచేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వార్నింగ్ ఇచ్చారు. ఇరువురి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ సందర్భంగా పుతిన్ ఈ హెచ్చరిక చేసినట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దాదాపు 90 నిమిషాల పాటు మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన కీలక సమాచారం రష్యాకు చెందిన విదేశీ సలహాదారు యురి ఉషకోవ్ వెల్లడించారు. ట్రంప్, పుతిన్ ఇరాన్ యుద్ధం, ఉక్రెయిన్ యుద్ధాలపై చర్చించారు. ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయడం ప్రమాదకరమని, అలా జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్‌ను హెచ్చరించారు. మరోవైపు ఉక్రెయిన్‌పై కాల్పుల విరమణ అంశంలో ట్రంప్ సూచనను పుతిన్ స్వాగతించారు. ఇరాన్ వద్ద ఉన్న యురే నియం నిల్వలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ ట్రంప్‌తో చెప్పారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు అవసరమైతే మధ్యవర్తిత్వంలో సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా ట్రంప్‌తో పుతిన్ తెలిపారు. ఈ అంశంపై ట్రంప్ కూడా స్పందించారు. పుతిన్‌తో చర్చలు బాగా సాగాయని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించడంలో సాయం అందించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ట్రంప్ అన్నారు. త్వరలోనే ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు రష్యా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోందని ట్రంప్ అన్నారు. త్వరలోనే దీనిపై ఒక సానుకూల ప్రకటన వెలువడే అవకాశం ఉందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# భూ వివాదాలకు ప్రత్యేక రెవెన్యూ జ్యుడీషియల్ సర్వీస్

**- సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు**

**- విచారించిన ధర్మాసనం... కేంద్రానికి నోటీసులు**

**- నాలుగు వారాల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక రెవెన్యూ జ్యుడీషియల్ సర్వీస్ కేడర్‌ను ఏర్పాటు చేయాలని, భూ వివాదాలను పరిష్కరించే అధికారులకు కనీస న్యాయ అర్హతలను నిర్దేశించాలని ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) దాఖలైంది. ఈ పిల్‌ను పరిశీలించడానికి సుప్రీంకోర్టు గురువారం అంగీకరించింది. న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. అధికారిక న్యాయ విద్య, న్యాయ శిక్షణ లేని రెవెన్యూ, కన్సాలిడేషన్ అధికారులు టైటిల్, వారసత్వం, సంక్రమణ, స్వాధీనం, ఇతర ఆస్తి హక్కులపై తీర్పులు ఇవ్వడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 21, 50లను ఉల్లంఘిస్తుందని ఈ పిటిషన్‌లో వాదించారు. విచారణ సందర్భంగా సిజెఐ కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, "ఈ అంశం చాలా ఆసక్తికరంగా కూడా ఉంది.

కానీ ఇది శాసనసభ పరిధిలోకి వస్తుందని వారు అంటారు" అని వ్యాఖ్యానించింది. స్వయంగా హాజరైన ఉపాధ్యాయ్, ఈ సమస్య జిల్లాల వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ భారతదేశంలో వ్యాజ్యదారులు లేవనెత్తిన అత్యంత తీవ్రమైన ఆందోళనలలో ఒకటిగా మారిందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. "అవును, నేను ప్రతి వారం 2-3 జిల్లాలకు వెళ్తాను. చాలా అభ్యర్థనలు ఈ విషయానికి సంబంధించినవే. ఏ దస్తావేజు చెల్లుబాటు అవుతుందో నిర్ధారించడానికి ఒక చకబందీ అధికారి (ఏకీకరణ అధికారి) వద్ద 40 ఏళ్లుగా ఒక కేసు పెండింగ్‌లో ఉంది. ఇది అధికారాల విభజనను ప్రభావితం చేస్తుంది" అని ఆయన అన్నారు. లేవనెత్తిన సమస్యలు చాలా వరకు శాసనపరమైనపరిధిలోకి రావచ్చని వ్యాఖ్యానిస్తూనే,సిజెఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, "నాలుగు వారాల్లోగా తిరిగి సమాధానం ఇవ్వవలసిన నోటీసు జారీ చేయండి," అని ఆదేశించింది.

పిటిషన్ ప్రకారం, భారతదేశంలో దాదాపు 66 శాతం సివిల్ వ్యాజ్యాలు భూమి, ఆస్తి వివాదాలకు సంబంధించినవే, కానీ అటువంటి విషయాలు తరచుగా అధికారిక న్యాయ శిక్షణ లేని కార్యనిర్వాహక అధికారులచే మొదటి దశలోనే నిర్ణయించబడుతున్నాయి, దీని ఫలితంగా అస్థిరమైన, ఆలస్యమైన, చట్టపరంగా లోపభూయిష్టమైన నిర్ణయాలు వెలువడుతున్నాయి.

# ఇరాన్ అమ్ములపొదిలోకి కొత్త అస్త్రం!

**టెహ్రాన్, ఏప్రిల్ 30:**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. శాంతి చర్చలు విఫలమవుతున్న తరుణంలో అమెరికాకు ఇరాన్ నౌకాదళ కమాండర్, రియర్ అడ్మిరల్ షహ్రామ్ ఇరానీ సరి కొత్త హెచ్చరిక జారీ చేశారు. శత్రువు వెన్నులో వణుకుపుట్టించే ఒక ఆయుధాన్ని టెహ్రాన్ త్వరలో మోహరిస్తుందని, వారికి గుండెపోటు రాదని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ఆయన ఆ ఆయుధం వివరాలను వెల్లడించనప్పటికీ, అది యుద్ధభూమిలో పరిస్థితిని ఏకపక్షంగా మార్చివేస్తుందని పేర్కొన్నారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ అనేక ప్రతీకార చర్యలు చేపట్టిందని, వాటిలో అమెరికా విమానవాహక నౌక అబ్రహాం లింకన్‌ను లక్ష్యంగా చేసుకుని జరిపిన పలు క్షిపణి దాడులు కూడా ఉన్నాయని ష్రామ్ ఇరానీ తెలిపారు. ఈ దాడులు అమెరికా వైమానిక కార్యకలాపాలకు తాత్కాలికంగా అంతరాయం కలిగించాయని వివరించారు. పశ్చిమాసియా అంతటా అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై ఇరాన్ బలగాలు 100కు పైగా విడత దాడులు చేసినట్లు గుర్తు చేశారు. మా కొత్త ఆయుధం అమెరికా గుండెల్లో రైళ్లు పరిగెత్తించడం ఖాయమన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 15/2025-26, తేది: 28.04.2026
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్, పాలకొండ పరిధిలో MPLAD నిధుల నుండి 01 బస్ షెల్టర్ నిర్మాణం పని నిమిత్తం రూ.10.00 లక్షల అంచనా వ్యయంతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తేది: 06.05.2026 తదుపరి ఇ-మార్కెట్ నందు లభ్యమగును. ఇతర వివరాలను https://tender.apeprocurement.gov.inలో చూడగలరు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్, పాలకొండ.
DIPR.NO. 20269/CL/ADVT/1/1/2022-23 తేది: 30.04.2026

1-5Pg6exHMNWJQE.qxd OK:1-5Pg6exHMNWJQE.qxd 1/1/02 7:37 AM Page 1





## భక్తికి ప్రతిరూపం వెంగమాంబ

**● వెంగమాంబ విగ్రహానికి పుష్పాంజలి**

**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** తరిగొండ వెంగమాంబ భక్తి, జ్ఞానం, యోగసాధనల సమన్వయంగా వెలుగొందిన మహనీయురాలని ప్రముఖ సాహితీవేత్త శ్రీదేవి పేర్కొన్నారు. ఆమె జీవితం సంపూర్ణంగా వేంకటేశ్వర స్వామి భక్తికి అంకితమై, ఆత్మసాక్షాత్కారానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో గురువారం వెంగమాంబ 296వ జయంతి ఉత్సవాలు భక్తి వాతావరణంలో ముగిశాయి. సాహితీ సదస్సులో పండితులు వెంగమాంబ జీవితం, సాహిత్య విశిష్టతపై విశ్లేషణా త్మక ప్రసంగాలు చేశారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం సహాయాచార్యులు డాక్టర్ సుభాషిని ప్రసంగించారు. సాయంత్రం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంగీత కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి. ఎంఆర్‌పల్లి కూడలిలోని వెంగమాంబ విగ్రహానికి శ్వేత ఇన్‌చార్జ్ సంచాలకులు సువర్ణమ్మ పుష్పాంజలి



## తిరుపతిలో తరిగొండ వెంగమాంబ జయంతి

**తిరుపతి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ జయంతి సందర్భంగా శ్రీవారికి ఆమె చేసిన అపారమైన సేవలను స్మరించుకుంటూ తిరుపతిలో భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలు నిర్వహించారు. తిరుపతి ఎస్వీ నగర్ కూడలిలోని తరిగొండ వెంగమాంబ విగ్రహానికి రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాతృశ్రీ వెంగమాంబ కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పట్ల అచంచల భక్తి కలిగిన మహనీయురాలిగా చరిత్రలో నిలిచారన్నారు. ఆమె తిరుమలలో నివసిస్తూ ఆధ్యాత్మిక జీవనానికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఆమె రచించిన అనేక కీర్తనలు, సాహిత్య కృతులు భక్తి మార్గాన్ని ప్రజల్లో వ్యాప్తి చేశాయన్నారు. తిరుమలకు విచ్చేసే భక్తుల కష్టాలను అర్థం చేసుకుని, ఆ కాలంలోనే అన్నదానాన్ని ప్రారంభించి యాత్రికులకు భోజన సౌకర్యం కల్పించడం ద్వారా సేవామూర్తిగా వెంగమాంబ నిలిచారని కొనియాడారు. తిరుమల తిరుపతి దేవస్థానాల చరిత్రలో వెంగమాంబ సేవలు చిరస్మరణీయమైనవని, ఆమె చూపిన భక్తి, త్యాగం, సేవా మార్గం నేటి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని గుండాల గోపీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవులు, పురోహితుడు సురేష్ స్వామి, కొట్టే సుబ్రమణ్యం రెడ్డి, జయంత్ కుమార్, లోక ప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, టీచర్ రామ్మోహన్, ఉజ్వల్ నరసింహ, మెట్టపల్లి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రీజెన్సీ గ్రూప్ అధినేత మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం

**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ పారిశ్రామికవేత్త జీఎన్ నాయుడు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. జీఎన్ నాయుడు మరణం పారిశ్రామిక రంగానికి తీరని లోటు అని సిఎం వ్యాఖ్యానించారు. ఎపికి చెందిన జీఎన్ నాయుడు 1983లో యానాంలో సిరామిక్స్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నేడు కృష్ణా జిల్లాలో సిఎం చంద్రబాబు పర్యటన

**● నేడు పమిడిముక్కలలో 'పేదల సేవలో' కార్యక్రమానికి హాజరు**

**● 'మే డే' సందర్భంగా కార్మికులతో ముఖ్యమంత్రి ముఖాముఖి**



**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటించనున్నారు. జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొనున్నారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా పామర్రు నియోజకవర్గం పమిడిముక్కలకు వెళ్లనున్నారు. ఎన్టీఆర్ భరోసా లబ్దిదారులతో మాట్లాడ నున్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రూ.63,158 కోట్లను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో పేదలకు అందించింది. ప్రతీ నెల కృష్ణాజిల్లాలో 2.34 లక్షల మందికి రూ.102 కోట్లను ప్రభుత్వం పింఛను రూపంలో ఇస్తోంది. పింఛన్ల పంపిణీ అనంతరం 'మే డే'ను పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు భవన నిర్మాణ కార్మికులతో సమావేశం అవుతారు. గుడ్లవల్లేరులో నిర్మించిన ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు:** కృష్ణా జిల్లాలో పేదల సేవలో, మేడే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన నివాసం నుంచి బయలుదేరి పమిడిముక్కల మండలం, వీరంకిలాకు గ్రామానికి ఉదయం 10.15 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి పమిడిముక్కలకు 10.25 గంటలకు చేరుకుని ప్రజావేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం ఎన్టీఆర్ కాలనీలోని ఎన్టీఆర్ భరోసా లబ్దిదారుల ఇళ్లకు వెళ్తారు. వారికి పింఛను అందించి వారితో కాసేపు మాట్లాడతారు. ఎన్టీఆర్ కాలనీ నుంచి వీరంకిలాకు గ్రామానికి చేరుకుంటారు. మేడే సందర్భంగా మధ్యాహ్నం 12.45 గంటలకు భవన నిర్మాణ కార్మికులతో ముఖాముఖి నిర్వహిస్తారు. మధ్యాహ్నం 01.55 పామర్రు నియోజకవర్గ టిడిపి నేతలు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం ముగించుకుని 03.40 గంటలకు గుడ్లవల్లేరు చేరుకుంటారు. 03.50 గంటలకు ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ప్రారంభిస్తారు. సాయంత్రం 04.45 గంటలకు సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

# ఓట్ల జాబితా సవరణపై దృష్టి పెట్టండి

**● పార్టీ శ్రేణులకు వైసిపి స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు**





**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలని వైసిపి స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో ఎస్ఐఆర్‌పై సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, పార్టీ ఐటీ, సోషల్ మీడియా, బూత్ కమిటీలకు సంబంధించి అధ్యక్షులు, పలు జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ ఎస్ఐఆర్ పేరుతో అధికార పక్షం చేసే అవకతవకలు, అక్రమాలను అడ్డుకోవాలని సూచించారు. పార్టీ ఓట్లు తొలగించకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ కమిటీలు చేయబోయే పని చాలా కీలకమన్నారు.

ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం చాలా పెరిగిందన్నారు. అదే టెక్నాలజీ మోసం అప్రమత్తంగా పని చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. ఓట్లు తీసివేయకుండా అక్రమ ఓట్లు చేర్చకుండా చాలా జాగ్రత్త పడాల్సి ఉంటుంది. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు నాయుడు తర్వాతే ఎవరైనా 2019 ఎన్నికలకు ముందు 40 నుంచి 45 లక్షల ఓట్లు తొలగించారు. ఆ సమయంలో జగన్ నాయకత్వంలో ఢిల్లీకి వెళ్లి ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేశాం. 2002 నాటి ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. అప్పటి నుంచి రాష్ట్రంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. 1984 తర్వాత పుట్టి ఓటర్ల జాబితాలో ఉన్నవారు తిరిగి మళ్ళీ తమను తాము నిరూపించుకుంటేనే ఓటర్ల తుది జాబితాలో ఉంటారు. ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్ఐఆర్‌లో భాగంగా 97 లక్షల మంది ఓటర్లను తొలగించారు. ఎస్ఐఆర్ ప్రారంభానికి ముందే అవసరమైన డేటా మొత్తం సిద్ధం చేసుకోవాలి. జోనల్ వారీగా చురుకైన కార్యకర్తనుల గుర్తించి వారికి తగిన శిక్షణ ఇవ్వాలి. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా టీమ్‌లను సిద్ధం చేసి, ఎస్ఐఆర్‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలి. మైక్రో లెవల్ మేనేజ్‌మెంట్, ఆర్గనైజేషన్ బలంగా ఉంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయం సాధించవచ్చు. 2019 ఎన్నికల ఫలితాల కంటే మెరుగైన ఫలితాలు సాధించే సామర్థ్యం మనకు ఉంది. అని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి నేతలకు దిశా నిర్దేశం చేశారు.

## 9లోపు ఆర్డిటి సిట్‌కు దరఖాస్తు చేసుకోండి

**ఆర్డిటి ఎడ్యుకేషన్ డైరెక్టర్ మోహన్ మురళీ**

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఆర్డిటి సెట్‌కు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు మే 9లోపు దరఖాస్తులను చేసుకోవాలని ఆర్డిటి ఎడ్యుకేషన్ డైరెక్టర్ మోహన్‌మురళీ సూచించారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఇంటర్‌లో చేరేందుకు ఆర్డిటి ద్వారా సహాయం పొందే విద్యార్థులు తమ దరఖాస్తులను సంబంధిత ఆర్డిటి కార్యాలయాలలో 9లోపు అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు 520 మార్కులు సాధించిన విద్యార్థులు స్పెషల్ స్కాలర్‌షిప్‌లు, సెమిస్కాలర్‌షిప్ ప్రోగ్రాంలకు అర్హులన్నారు. అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలో, స్టేట్ సిలబస్‌లో చదివిన విద్యార్థులు 550కిపైగా మార్కులు సాధించిన విద్యార్థులు సెమి స్కాలర్‌షిఫ్‌కు మాత్రమే అర్హులని ఆయన సూచించారు. అదే విధంగా సిబిఎస్ఈ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 430 మార్కులు సాధించిన విద్యార్థులు స్పెషల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాంతోపాటు సెమి స్కాలర్‌షిప్ ప్రోగ్రాంలకు అర్హులని ఆయన సూచించారు. అదే విధంగా విద్యార్థులు బిపిఎల్ కార్డు కలిగిన వారు మాత్రమే అర్హులని ఆయన సూచించారు. విద్యార్థులు 10వ తరగతి మార్కుల జాబితాతోపాటు తల్లిదండ్రుల ఆధార్‌కార్డు, పాస్‌పోటోలు, ఆధాయ ధృవీకరణ పత్రాలతో జిల్లాలోని ఆర్డిటి ప్రాంతీయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. సెమిస్కాలర్‌షిప్‌కు 1000 మంది, స్పెషల్ స్కాలర్‌పిప్‌లకు 400 మందికి అవకాశం కల్పించనున్నట్లు తెలియజేశారు.

## అసిస్టెంట్ కమిషనర్ శాంతి బెయిల్ పిటిషన్ డిస్మిస్

**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తుల కేసులో సస్పెండెడ్ అయిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతికి చుక్కెదురైంది. ఆమె బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎసిబి కోర్టు డిస్మిస్ చేసింది. కేసు ప్రాథమిక దశలో ఉన్నందున శాంతికి బెయిల్ ఇస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కోర్టులో ప్రాసిక్యూషన్ వాదించింది., ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవించిన ఎసిబి కోర్టు శాంతి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఇక శాంతిని ఇప్పటికి రెండు సార్లు ఎసిబి కస్టడీకి తీసుకుని విచారించింది. కస్టడీలో ఆమె ఆస్తుల గురించి ఎటువంటి వివరాలు తెలపలేదని, అవి తన స్వార్జితమని వాదించినట్లు ఎసిబి అధికారులు సమాచారం మేరకు ప్రాసిక్యూషన్ న్యాయస్థానానికి వివరించింది.



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ బొర్రా రాధాకృష్ణ

## దుర్గమ్మ ఆలయంలో నూతన వాటర్ ప్లాంట్

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** దుర్గమ్మవారిఆలయంలో భక్తుల దాహార్తి తీర్చేందుకు నూతన వాటర్‌ప్లాంట్‌న చైర్మన్ బొర్రా రాధాకృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డీవీస్ లేబొరేటరీస్ (హైదరాబాద్) వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన మంచినీటి ప్లాంట్‌ను రూ.15 లక్షల వ్యయంతో ఈ 5వ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. గత ఆరు నెలల కాలంలోనే డీవీస్ లేబొరేటరీస్ వారు 1. దుర్గాఘాట్, 2. టోల్‌గేట్, 3. కొత్త యాగశాల, 4. శివాలయం వద్ద నాలుగు ప్లాంట్‌లను ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ఈవో గారు, పాలకమండలి నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సి.వి. రెడ్డి ఛారిటీస్ వద్ద కూడా మరో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ట్రస్ట్ బోర్డు తీర్మానం ఆమోదించిందని, అందుకు సంబంధించిన అనుమతులు కోరడం జరిగిందని వెల్లడించారు. ఈ ప్లాంట్‌లను విరాళంగా అందజేసిన డీవీస్ లేబొరేటరీస్ యాజమాన్యాన్ని ఇఓ వీకే శీనా నాయక్, చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీవీస్ మేనేజర్ శ్రీనివాస్ గారు, ఆలయ అధికారులు మరియు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

**మహామండపం వద్ద భక్తులకు విశ్రాంతి సౌకర్యం:** "ఇంద్రకీలాద్రిపైకి చేరుకోటానికి వున్న లిఫ్ట్‌ల వద్ద మహామండపంలో విశ్రాంతి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. లిఫ్ట్ ఏరియాలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా "భక్తుల సౌకర్యమే పరమావధిగా మహామండపంలో పారిశుద్ధం, వసతులపై ప్రత్యక్ష తనిఖీ చేశారు. ఈ వెయిటింగ్ హాల్కు సంబంధించిన ఫ్లోరింగ్ పనులు గురువారం నాడు పూర్తయ్యాయి. అనంతరం ఈవో, ఆలయ ఈ.ఈ. రామ, ఇతర ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి మహామండపంలోని అన్ని అంతస్తులలో పర్యటించారు. భక్తుల ఆరోగ్యం మరియు పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని, అక్కడి మరుగుదొడ్లను మరియు పారిశుధ్య నిర్వహణను క్షుణ్ణంగా తనిఖీ చేసి పారిశుధ్య సిబ్బందికి పలు ఆదేశాలిచ్చారు.

**జూనియర్ అసిస్టెంట్ పదవీ విరమణ:** శ్రీ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పి. కోటేశ్వరమ్మ గురువారం పదవీ విరమణ సందర్భంగా మహా మండపం 4వ అంతస్తులో జరిగింది. ఆలయ ఈవో వీకే శీనా నాయక్ పదవీ విరమణ చేసిన కోటేశ్వరమ్మ కు పదవీ విరమణ ప్రయోజన చెక్ అందించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ అమ్మవారి సన్నిధి లో ఇంత కాలం సేవాలందించడం గొప్ప సదవకాశమని, అంచెలంచలుగా ఎదిగి అమ్మవారి ఆశీస్సులతో పదవీ విరమణ చేయడం ముదావహమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ సుధారాణి, చంద్రశేఖర్, రమేష్ బాబు, గంగాధర్, తిరుమలేశ్వరరావు తదితరులు కోటేశ్వరమ్మను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ డివివి సత్యనారాయణ, రిటైర్డ్ ఏఈవో సిహెచ్ విజయలక్ష్మి, ఇంజినీరింగ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో రవీంద్రభారతి విద్యార్థులు విజయ దుందుభి

**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పదవ తరగతి ఫలితాల్లో రవీంద్ర భారతి విద్యార్థులు తమ సత్తాను చాటారు. క్రమశిక్షణనే ఆయుధంగా మలచి, నవీన పద్ధతులు, పురాతన విలువలు నానుడితో సుపరిచితమైన రవీంద్ర భారతి విద్యాసంస్థలు అందించిన ప్రోత్సాహం, విలువలతో కూడిన విజ్ఞానం, పాఠ్యప్రణాళికా రచనా విధానం, ఉపాధ్యాయులు అందించిన ప్రేరణ, తమ విజయానికి దోహదమయ్యాయని విజయాన్ని సాధించిన విద్యార్థులు పేర్కొన్నారు. తమ విద్యార్థులు 593, 593, 592, 591, 590 లాంటి మరెన్నో మార్కులు, రాష్ట్రం మొత్తం రవీంద్రభారతి విదార్థులలో 15 శాతం మంది 580కి పైబడి మార్కులు, 10 శాతం మంది తెలుగులో 100 శాతం 100 మార్కులు, 25 శాతం మంది గణితములో 100 కి 100. మార్కులు, 20 శాతం మంది సైన్స్, సోషల్‌లో 100కి 100 మార్కులు సాధించారని రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ ఎంఎస్ మణి అన్నారు. ఈ విజయంతో తమకెంతో ఆనందంగా ఉన్నదని, భవిష్యత్యులో మరిన్ని విజయాలను సాధించడానికి మరింత ఉత్సాహంతో, ఉత్తేజముతో ప్రణాళికా విధానాన్ని రూపొందిస్తామని, ఇంత గొప్ప ఫలితాలు సాధించిన తమ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.





# భక్తి- శాస్త్ర- శిల్ప సమ్మేళనం వేదనారాయణ స్వామి దివ్యక్షేత్రం

**● మత్స్యావతార మహిమతో వెలుగొందుతున్న నాగలాపురం ఆలయం**

**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరుజిల్లాలో టిటిడి ఆధ్వర్యంలోని ఆధ్యాత్మికత, శిల్పకళ, శాస్త్రజ్ఞానంతో నిండిన పవిత్ర క్షేత్రం నాగలాపురం వేదనారాయణ స్వామి ఆలయం. భక్తులకు ఆధ్యాత్మికతను మరింత ప్రసాదించే దివ్యస్థలంగా ప్రసిద్ధి చెందింది. ప్రతిరోజూ వివిధ రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు విచ్చేసి స్వామిని దర్శించుకుంటూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు. ఇక్కడ జరుగుతున్న పూజలు, సేవలు భక్తుల్లో భక్తి భావాన్ని మరింతగా పెంపొందిస్తున్నాయి. మత్స్యావతార మహిమ సోమకాసురుడు వేదాలను అపహరించగా లోకం అజ్ఞానాంధకారంలో మునిగిపోయింది. దేవతల ప్రార్థనలతో మహావిష్ణువు మత్స్యావతారాన్ని ధరించి అసురుని సంహరించి వేదాలను తిరిగి బ్రహ్మకు అందజేశాడు. ఆ దివ్య ఘట్టం జరిగిన ప్రదేశమే నాగలాపురమని భక్తుల విశ్వాసం.. మహాలక్ష్మి, పరమేశ్వరుడు మత్స్యరూపంలోని శ్రీహరిని దర్శించారని చెప్పబడటంతో ఈ క్షేత్రం "హరికాంతపురం"గా ప్రసిద్ధి చెందింది. పంచప్రాకారాలు, సప్తద్వారాలు, నాలుగు వైపులా గోపురాలతో ఆలయం అద్భుతంగా నిర్మించబడింది. పల్లవుల నిర్మాణ శైలి, శ్రీకృష్ణదేవరాయల అభివృద్ధి కలగలసి ఈ ఆలయాన్ని విశిష్టంగా నిలబెట్టాయి. నాలుగు ద్వారాలకు విభిన్న ద్వారపాలకులు ఉండటం అరుదైన విశేషం. ఉప ఆలయాల్లో లక్ష్మీ నరసింహ, కోదండరామ, హయగ్రీవ స్వామి భక్తులకు దర్శన మిస్తారు. ప్రతి సంవత్సరం సూర్యకిరణాలు గర్భగుడిలోని మూలవిరాట్‌ను తాకడం ఈ ఆలయ విశేషం. పాదాలు, నాభి, శిరస్సును వరుసగా స్పృశించే ఈ దివ్య దృశ్యం శిల్పవిజ్ఞానానికి నిలువెత్తు నిదర్శనం. ఈ ఘట్టాన్ని "సూర్య పూజోత్సవం"గా భక్తి భరితంగా నిర్వహిస్తారు. మత్స్యనారాయణ స్వామివారి దర్శనం కేతు దోష నివారణకు, విద్యాభివృద్ధికి శ్రేయస్కరమని భక్తులు విశ్వసిస్తున్నారు. స్వామివారిని భక్తిశ్రద్ధలతో శరణు కోరిన వారికి శత్రు బాధలు తొలగుతాయని పురాణాలు తెలియజేస్తున్నాయి. ప్రతి రోజు నైవేద్యాలు సమర్పించి భక్తులకు ప్రసాదం అందిస్తున్నారు. టిటిడి ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాదం నిర్వహించబడుతూ భక్తులకు ఆధ్యాత్మిక తృప్తిని అందిస్తోంది. ఆలయంలో ప్రతి శనివారం అభిషేకం, సంవత్సరంలో సూర్యపూజోత్సవాలు, తెప్పోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, పుష్పయాగం, పవిత్రోత్సవాలు భక్తి పరవశంలో నిర్వహించబడుతున్నాయి. మత్స్యజయంతి సందర్భంగా మత్స్యకారులు దీక్షలతో స్వామివారిని దర్శించుకోవడం ఈ క్షేత్ర ప్రత్యేకతగా నిలుస్తోంది.

# విధి నిర్వహణలో ఆ అధికారులది కీలకపాత్ర

**● ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ కె. విశ్వనాథన్ ● స్వర్ణలతకు ఘనంగా వీడ్కోలు**





**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** బాధ్యతల నిర్వహణలో మాత్రమే కాకుండా, అచంచల నిబద్ధతకు, ఉన్నతమైన వృత్తి నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తూ, శాఖ ప్రతిష్టను మరింతగా పెంపొందించడంలో పదవీ విరమణ పొందుతున్న అధికారులు కీలక పాత్ర పోషించారని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.విశ్వనాథన్ తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండవ అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయంలో సంయుక్త సంచాలకులు ఎల్. స్వర్ణలత, ఉపసంచాలకులు బి. పూర్ణచంద్రరావు, జూనియర్ అసిస్టెంట్ వి.హరిబాబు ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు సమావేశానికి సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.విశ్వనాథన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించిన ఉద్యోగులకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారన్నారు. తమ సుదీర్ఘ సేవాకాలంలో ప్రతి దశలో వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రభుత్వ సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో వారు ప్రదర్శించిన సమయస్ఫూర్తి, ఓర్పు ప్రశంసనీయం అన్నారు. తోటి ఉద్యోగులు, జూనియర్ అధికారులకు మార్గనిర్దేశం చేస్తూ, ఆదర్శకులుగా నిలిచారన్నారు. శాఖ కార్యక్రమాల విజయవంతానికి రాత్రింబవళ్లు కృషి చేస్తూ వారు చూపిన అంకితభావం మరువలేనిదన్నారు. పదవీ విరమణ అనేది బాధ్యతల ముగింపు మాత్రమే కాదని వ్యక్తిగత అభిరుచులకు, విశ్రాంతికి దొరికే కొత్త ఆరంభం అని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. వారి అనుభవం, వారు నెలకొల్పిన విలువలు శాఖలో ఎల్లప్పుడూ నిలిచి ఉంటాయని తెలిపారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సంచాలకులు ఆకాంక్షించారు. సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘకాలంపాటు సేవలు అందించిన అదనపు సంచాలకులు తమ పదవీ విరమణ సంతోషం, సుఖ శాంతులతో ఉండాలని కె. విశ్వనాథన్ కోరుకుంటున్నట్లు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖలో అదనపు సంచాలకులుగా పదవీ విరమణ చేస్తున్న ఎల్.స్వర్ణలత మాట్లాడుతూ 1992 నుండి ఇప్పటి వరకు సుదీర్ఘ కాలం సమాచార శాఖలో సేవలందించారని పేర్కొన్నారు. తనకు కుటుంబం తర్వాత సమాచార శాఖే అంతటి ప్రాముఖ్యమని, ఈ శాఖలోని వారందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేశారని ఆమె భావోద్వేగంతో తెలిపారు. వృత్తిలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ, పనిని ఇష్టపడి ఆస్వాదిస్తూ చేశానని చెప్పారు. ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కార్యాలయంలో పనిచేస్తూ జోన్ 1, 2, 3 పరిధిలోని అన్ని జిల్లాల వారితో సాన్నిహిత్యం కలిగి ఉన్నానని, జోన్ 4 లో విద్యాభ్యాసం జరిగిందని గుర్తుచేసుకున్నారు. తనకు సహకరించిన ఉన్నతాధికారులు, ఇతర మిత్రులు, సహోద్యోగులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి ఓఎస్డీ డాక్టర్. ఎన్.ప్రకాశరావు, మాట్లాడుతూ ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో వారు ప్రదర్శించిన ఓర్పు, సమయస్ఫూర్తి అభినందనీయమన్నారు. పదవీ విరమణ సందర్భంగా ఎల్. స్వర్ణలత, బి. పూర్ణచంద్రరావు, వి. హరిబాబు చేసిన సేవలను కొనియాడుతూ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. వీడ్కోలు కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు పి. కిరణ్ కుమార్, కస్తూరిబాయి తేళ్ల, ఐ. సూర్యచంద్రరావు, ఛీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూదన్, ఆర్ఐఇలు కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, డాక్టర్. టి.నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు పి.తిమ్మప్ప, పి.వెంకట్రాజ్‌గౌడ్, డి.రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, పి.రాజశేఖర్, తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఎఇ పి.సుదర్శనరావు, జెఇఓ నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డబ్బులివ్వు... లేదంటే ఆ ఫొటోలు బయటపెడతా

**● విజయవాడ యువతికి అగంతకుడు బెదిరింపులు ● కేసు నమోదు...**

**నిందితుడు దుబాయ్‌లో ఉన్నట్లు గుర్తింపు**

**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** నగ్న చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ ఓ యువతిని బెదిరించిన యువకునిపై విజయవాడ పోలీసులు కేసు నమోదు చేసారు. దుబాయ్‌లో పనిచేసుకుంటున్న ఓ యువకుడు తరచు తన స్నేహితురాలికి ఫోన్ చేసి వేధిస్తున్నాడు. భారీగా నగదు డిమాండ్ చేస్తున్నాడు, తనతో మాట్లాడాలని, వీడియో కాల్స్ చెయ్యాలని, లేకపోతే తనతో సన్నిహితంగా ఉన్న ఫోటోలను బంధువులు, స్నేహితులకు పంపిస్తానంటూ చీకటి బెదరింపు వర్తమానాలు పంపుతున్నాడు. బంగారం, డబ్బులు ఇవ్వకపోతే ఇంటి వద్దకు వచ్చి అందరి ముందు పరువు తీస్తా అంటూ దుబాయ్ నుంచి వేదిస్తున్న వ్యక్తిపై విజయవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. విజయవాడ నగర శివారు ప్రాంతానికి చెందిన ఒక యువతికి షేక్ సుభానీ అనే యువకుడితో పరిచడం ఉంది. ఇద్దరూ కలిసి ఉన్న సమయంలో కొన్ని సన్నిహిత ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. యువతి మరొకరిని వివాహం చేసుకున్న తర్వాత నుంచి సుభానీ వేధించడం ప్రారంభించాడు. ప్రతి రోజూ రాత్రి వేళ ఫోన్ చేసి, వీడియో కాల్ చేయమనేవాడు. దీంతో అతనితో మాట్లాడడం మానేసింది. యువతి నగ్న చిత్రాలను ఆమె భర్తకు పంపించాడు. ఆయన వాటిని తన సెల్ నుంచి తొలగించి, నంబర్‌ను బ్లాక్ చేశారు. అయినా వేర్వేరు నంబర్ల నుంచి ఫోన్లు చేసి వేధిస్తున్నాడు. ఈ క్రమంలో యువతి సెల్‌లో ఉన్న ఫోన్ నంబర్లతో సుభానీ ఒక వాట్సాప్ గ్రూప్ చేశాడు. అందులో యువతి నగ్న చిత్రలు, వీడియోలు పెడతానని బంగారం, డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు దిగేవాడు. అందులో కొన్ని అంతర్జాతీయ నంబర్లు ఉండడంతో ఆరా తీయగా సుభానీ దుబాయ్స్ ఉన్నట్లు గుర్తించారు. సుభానీ భార్య, తల్లి ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఉన్నట్లు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విజయవాడ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# విద్యాశాఖలో విప్లవాత్మకమైన మార్పులు

**మంత్రి లోకేష్ అమలు చేసిన 100 రోజుల ప్రణాళిక సత్ఫలితాలు... హోం మంత్రి అనిత**

అమరావతి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మంత్రి లోకేష్ అమలు చేసిన 100 రోజుల ప్రణాళిక మంచి ఫలితాలు ఇచ్చిందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం 81.14% నుంచి 85.25%కి పెరగడం, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో 78.39% ఉత్తీర్ణత నమోదవడం ఆయన దూరదృష్టి, పక్కా ప్రణాళికకు నిదర్శనమని అన్నారు. ఈ ఫలితాల్లో బాలికలు 87.90% ఉత్తీర్ణతతో ముందంజలో నిలవడం 8వ పేజీలో

# పరిశ్రమల స్థాపన, అభివృద్ధి ప్రక్రియలు వేగవంతం చేయాలి

**పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్**



విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

జిల్లాలో పరిశ్రమల స్థాపన, అభివృద్ధి ప్రక్రియలు వేగవంతం చేయాలని, సంబంధిత కార్యకలాపాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన అధ్యక్షతన జరిగిన జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో పారిశ్రామిక రంగంపై సమగ్ర సమీక్ష చేపట్టారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. తుంగ్లం ప్రాంతంలో ఏపిఐఐసి భూమికి రైల్వే అండర్‌పాస్ ఏర్పాటును వేగవంతం చేయాలని, గంగవరం పోర్ట్ – జాతీయ రహదారి రోడ్డు కనెక్టివిటీ పనులకు 45 రోజుల్లో అనుమతులు పూర్తి చేయాలని సూచించారు. ఆటోనగర్, గాజువాక, మధురవాడ ప్రాంతాల్లో బస్ స్టాప్‌ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రత్యేక బస్సు సర్వీసులు ప్రారంభించాలన్నారు. మీవీజు పార్కుల కోసం భూముల గుర్తింపు, నీటి సరఫరా, మౌలిక వసతుల పనులను ఆలస్యం లేకుండా చేపట్టాలని ఆదేశించారు. ఆటోనగర్ ఆర్వోబి పనులు గడువులోగా పూర్తి చేయాలని, పైప్‌లైన్ మార్పిడి వెంటనే పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఇండస్ట్రియల్ పార్కులకు ఐలా హోదా మంజూరును వేగవంతం చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులు త్వరగా మంజూరు చేయాలని, ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు వేగంగా అందించాలని తెలిపారు. పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ యోజనల అమలులో లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో పెట్టుబడులు ఆకర్షించేందుకు అన్ని అనుమతులు సమయానికి ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఆదిశేషు, ఏపీఐఐసీ జెడ్ఎం సింహాచలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తొలిసారిగా విశాఖలో పర్యటించిన బీసీ డెడికేటెడ్ కమిషన్

**బీసీ సంఘాల ప్రతినిధుల నుంచి వినతులు స్వీకరించిన ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా -కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్‌తో కలిసి సమావేశం, అభిప్రాయాల సేకరణ**

విశాఖపట్టణం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం కోసం, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్ తొలిసారిగా విశాఖపట్టణం జిల్లాలో పర్యటించింది. ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని అధికారులు గురువారం జిల్లాకు విచ్చేసి జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, అధికారులు, స్థానిక బీసీ సంఘాల నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి నుంచి పలు అంశాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల నుంచి సంఘాల ప్రతినిధుల నుంచి ఛైర్మన్ వినతులు స్వీకరించారు. వారు చెప్పిన సూచనలను వినడంతో పాటు నమోదు చేసుకున్నారు.





### పలు అంశాలను నివేదించిన బీసీ సంఘాల ప్రతినిధులు

బట్రాజు కులానికి చెందిన వారికి కూడా రాజకీయపరమైన అవకాశాలు కల్పించాలని ఆ సంఘ ప్రతినిధి ఎన్. రాజీవ్ కుమార్ కోరారు. సామెతల ద్వారా తమని హేళన చేస్తున్నారని, దానికి నివారణ చర్యలు తీసుకోవటంతో పాటు తమని ఎస్సీ జాబితాలో చేర్చాలని నాయీ బ్రాహ్మణ ప్రతినిధి కోట నరేశ్ విజ్ఞప్తి చేశారు. రాబోవు రోజుల్లో విశాఖపట్టణం కార్పొరేషన్ ఎన్నికల్లో కనీసం ఐదు వార్డుల్లో ప్రాతినిధ్యం కల్పించేలా అవకాశం కల్పించాలని కళింగ కార్పొరేషన్ ప్రతినిధి విన్నవించారు. అలాగే బీసీ-డిలో ఉన్న తమను బీసీ-ఏ జాబితాలో చేర్చాలని, రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్ వై. రామారావుతో పాటు, అదే కులానికి చెందిన కె.రామానాయుడు, గాడు చిన్నికుమారి లక్ష్మి కోరారు. దేవాలయాల్లో వాయిద్యం వాయించే విధంగా అవకాశం కల్పించాలని, మంగలి అని కాకుండా నాయీ బ్రాహ్మణిగా అందరూ పిలవాలని ఆ సంఘ ప్రతినిధి ముసిడిపల్లి రమణ విజ్ఞప్తి చేశారు. తమను బీసీ-బి నుంచి బీసీ-ఏ జాబితాకు మార్చాలని విశ్వబ్రాహ్మణ సంఘ ప్రతినిధి బోడి నరసింహాచారి, రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కళింగ వైశ్య సంఘ ప్రతినిధి కోరాడ రాజారావు కమిషన్ కు విన్నవించారు. వీరితో పాటు ఇతర ప్రతినిధులు వారి అభిప్రాయాలను వెల్లడించారు.

### పంచాయతీ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డేటా మ్యాపింగ్ పక్కాగా ఉండాలి

పంచాయతీ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో బీసీ కులాలకు సంబంధించి సేకరించే డేటా మ్యాపింగ్ పక్కాగా జరగాలని, తారతమ్యాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బీసీ డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఆదేశించారు. వినతులు స్వీకరణ అనంతరం అధికారులతో మాట్లాడిన ఆయన పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. సెన్సస్ ప్రక్రియలో కూడా బీసీ కులాలకు సంబంధించిన సమాచారాన్ని పరిశీలించుకోవాలని సూచించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల ద్వారా జరిగే సర్వే ప్రక్రియలను పూర్తిగా పరిశీలిస్తూ.. సంబంధిత సమాచారాన్ని పంచాయతీ రాజ్, మున్సిపల్ కార్పొరేషన్ విభాగాలు సరి చూసుకోవాలని చెప్పారు. గత ఎన్నికల్లో బీసీ కులం నుంచి ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధుల వివరాలను సేకరించాలని సూచించారు. బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్, విశాఖపట్టణం, అనకాపల్లి బీసీ వెల్ఫేర్ అధికారులు రాజేశ్వరి, శ్రీదేవి, సీపీవో శ్రీనివాసరావు, డీపీవో శ్రీనివాసరావు, ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# వీఎంఆర్‌డీఏలో ఘనంగా పదవీ విరమణ వేడుకలు

**భవానీ శంకర్, నరసింహమూర్తికి సత్కారం**



విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ)లో పదవీ విరమణ చేస్తున్న పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, చైన్‌మెన్ సింక్ నరసింహమూర్తి లను ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భవానీ శంకర్ సుమారు 40 సంవత్సరాలపాటు విశిష్ట సేవలు అందించి సహాయక ఇంజనీర్ స్థాయి నుంచి పర్యవేక్షక ఇంజనీర్ స్థాయికి ఎదిగారని తెలిపారు. ఆయన సమయపాలన, నిబద్ధత, విధుల పట్ల అంకితభావం ఇతర ఉద్యోగులకు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన అనుభవాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే నరసింహమూర్తి కూడా ప్రణాళిక విభాగంలో కష్టపడి పనిచేస్తూ అందరి మన్ననలను పొందారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఇద్దరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజ ప్రక్రియ అని, అనంతరం ఇతర రంగాల్లో కూడా చురుకుగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వారికి గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌కు సంబంధించిన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదనరావు, చీఫ్ అర్బన్ ప్లానర్ వి.శిల్పా, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, ఎస్టేట్ అధికారి దయానిధి తదితరులు పాల్గొన్నారు.

# 'పది'లో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థుల ప్రతిభ

**డిడి సోషల్ వెల్ఫేర్ కె.రామారావు**

విశాఖపట్నం-ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు గణనీయమైన మార్కులుతో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు అని డిడి సోషల్ వెల్ఫేర్ కె.రామారావు తెలియజేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో 73 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 50 మంది ఫస్ట్ క్లాస్‌లో 15 మంది సెకండ్ క్లాస్‌లో ముగ్గురు థర్డ్ క్లాస్‌లో ఉత్తీర్ణత కాగా ఐదుగురు విద్యార్థులు స్వల్ప మార్కులతో పరీక్ష తప్పారు. పాసైన 68 మంది విద్యార్థుల్లో 500 పైబడి 13 మంది విద్యార్థులు మార్కులు సాధించారు ఇందులో తొంపల తులసి 561 మార్కులు పొట్లూరు వరుణ్ సందేశ్ 558 మార్కులు ఎం.మణికంఠ 556 మార్కులు అంబెరు గిరీష్ కుమార్ 551 మార్కులు సాధించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో 93. 1 శాతంతో పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం జిల్లా కలెక్టర్ కూడా సంతృప్తిని వ్యక్తం చేశారు.

# టెన్త్ ఫలితాల్లో రాణించిన విద్యార్థులు

**89.51% ఉత్తీర్ణతతో విశాఖ జిల్లాకు రాష్ట్రంలో 7వ స్థానం -సత్తా చాటిన బాలికలు**



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖపట్నం జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి (ఎస్ఎస్సీ) ఫలితాలు ఉత్సాహభరితంగా నమోదయ్యాయి. జిల్లా విద్యార్థులు సమష్టిగా కృషి చేసి 89.51 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది. ఈ ఫలితాలతో విశాఖ జిల్లా రాష్ట్ర స్థాయిలో ఏడవ స్థానాన్ని కైవసం చేసుకోవడం గర్వకారణంగా మారింది. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఈ (25-26) ఏడాది జిల్లాలో మొత్తం 28,929 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. అందులో 15,258 మంది బాలురు, 13,671 మంది బాలికలు ఉన్నారు. వీరిలో 25,894 మంది ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి ఫలితాన్ని అందించారు. ఉత్తీర్ణులలో 13,418 మంది బాలురు ఉండగా, 12,476 మంది బాలికలు ఉన్నారు. అయితే ఉత్తీర్ణత శాతాన్ని గమనిస్తే బాలికలు మరోసారి బాలుర కంటే మెరుగైన ప్రదర్శన కనబరిచారు. బాలుర ఉత్తీర్ణత శాతం 87.94 శాతం కాగా, బాలికలది 91.26 శాతంగా నమోదైంది. ఇది విద్యారంగంలో బాలికలు ముందంజలో ఉన్నారనే విషయాన్ని మరొకసారి రుజువు చేస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ ధోరణి ఈసారి కూడా స్పష్టంగా కనిపించింది. జిల్లాలో పాఠశాలల స్థాయిలోనూ మంచి ఫలితాలు నమోదయ్యాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు రెండూ సమానంగా ప్రతిభ కనబరిచినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించడం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశంగా మారింది. మొత్తం మీద ఈ ఫలితాలు విశాఖపట్నం జిల్లాలో విద్యా ప్రమాణాలు క్రమంగా మెరుగుపడుతున్నాయనే సంకేతాలను ఇస్తున్నాయి. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఎన్నాళ్లో వేచిన ఉదయం

**నిజమైన సొంతింటి కల -టిడ్కో ఇళ్లను అందజేసిన గణబాబు**

గోపాలపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఏళ్ల తరబడి సొంతింటి కోసం నిరీక్షిస్తున్న ఆ పేదల కల నేడు నెరవేరింది. ఏడేళ్లుగా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూసిన వారి నిరీక్షణకు తెరపడింది. టిట్కో గృహ సముదాయాల రూపంలో సొంత గూటికి చేరుకున్న వారి కళ్ళల్లో ఆనందభాష్పాలు జాలువారాయి. స్థానిక పద్మనాభ నగర్ ప్రాంతంలో నిర్మించిన టిట్కో గృహాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి.గణబాబు గురువారం లబ్ధిదారులకు అందించారు. అన్ని వసతులు, మౌలిక సదుపాయాలతో కూడిన గృహ సముదాయాలలోని ఇళ్లకు సంబంధించిన తాళాలను ఆయా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ గృహసముదాయాలకు ఆనుకొని హైస్కూల్, అంగన్వాడీ కేంద్రం, రేషన్ డిపో, హెల్త్ సెంటర్ వంటి సదుపాయాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలోనే కమ్యూనిటీ హాలు, పార్కులు బస్ స్టాప్ వంటి సౌకర్యాలను పునరుద్ధరించనున్నట్టు తెలిపారు. టాటా సంస్థ భాగ్యస్వామ్యంతో షీర్వాల్ సాంకేతికను ఉపయోగించి ఇళ్ల నిర్మాణం 8వ పేజీలో





# పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థుల ప్రతిభ





విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పాఠశాల నుంచి 95 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. పాఠశాల నుంచి 78 మంది పరీక్షలకు హాజరు కాగ 74 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 71 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందారు. పాఠశాలకు చెందిన జి.మేఘన 586 మార్కులు, పి.ప్రవల్లిక 585 మార్కులు, టి.శశాంక్ 581 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ నేడు ఆయన కార్యాలయంలో విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. పాఠశాల కరస్పాండెంట్ ఆచార్య బి ప్రసాదరావు, కో కరస్పాండెంట్ ఆచార్య ఏ.నాగేశ్వరరావు మరియు ప్రిన్సిపాల్ జి.సుధారాణి తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం సహాయ నిధి

## 27 మందికి రూ 37 లక్షల చెక్కుల పంపిణీ-గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

తీవ్ర అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరంలా మారిందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొ న్నారు. గురువారం సాయంత్రం గాజువాక లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 27 మంది లబ్ధిదారులకు సుమారు రూ 37 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని చెప్పారు. ఇప్పటివరకు గాజువాక నియోజకవర్గ పరిధిలో సుమారు రూ 3 కోట్ల మేర వైద్య సహాయాన్ని బాధితులకు అందించినట్లు వివరించారు. కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తను, సామాన్య ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్, నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, కనకమాలక్ష్మి ట్రస్ట్ బోర్డు సభ్యుడు సాలాపు రామారావు, మహిళా నాయకురాలు గంధం యజ్ఞప్రియ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ సభ్యుడిగా సాలాపు రామారావు



గాజువాక,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా గాజువాక ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాలాపు రామారావు ఎం పికయ్యారు. ఆయన గురువారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సామాన్య కార్యకర్తను సైతం పొలిట్ బ్యూరో సభ్యుడిగా చేసిన ఘనత తమ పార్టీకే దక్కుతుందని గుర్తుచేశారు. ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా ఎంపికైన రామారావును అభినందిస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, తెదేపా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డి.వి.సత్యారావు, 72వ వార్డు అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. కన్నారావు, మహిళా అధ్యక్షురాలు గంధం యజ్ఞప్రియ, సంద్రాన లక్ష్మి, కొమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభా పాఠవాలు

## పది ఫలితాల్లో భవ్యశ్రీకి 583 మార్కులు-అక్కిరెడ్డిపాలెం పాఠశాలలో తృతీయ స్థానం



గాజువాక, ఏప్రిల్ 30,ప్రభాతవార్త

పదో తరగతి ఫలితాల్లో జీవీఎంసీ 69వ వార్డ్ అక్కిరెడ్డిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలకు చెందిన దండు భవ్యశ్రీ 600 మార్కులకు గాను 583 మార్కులు సాధించి సత్తా చాటింది. పాఠశాల స్థాయిలో భవ్యశ్రీ తృతీయ స్థానంలో నిలిచి ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, కార్పొరేట్ సంస్థలకు పోటీగా అత్యుత్తమ మార్కులు సాధించడంపై విద్యార్థిని తల్లిదండ్రులు దండు రాంప్రసాద్, బాలాజీ దేవి హర్షం వ్యక్తం చేశారు. తమ కుమార్తె సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. వార్డ్ మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆమెను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. క్రమశిక్షణతో కూడిన చదువు, ఉపాధ్యాయుల ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని విద్యార్థిని పేర్కొంది.

# పదో తరగతి ఫలితాల్లో నడుపూరు పాఠశాల ప్రభంజనం

## 592 మార్కులతో జిల్లాలోనే టాపర్‌గా గుర్తింపు -విజయకేతనం ఎగురవేసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు -ఘనంగా విజయోత్సవ ర్యాలీ



గాజువాక,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

పదో తరగతి ఫలితాల్లో గాజువాక సమీపంలోని నడుపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన ఫలితాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలను సాధించి, ప్రభుత్వ పాఠశాలల గౌరవాన్ని చాటిచెప్పారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థి దేవకి 592 మార్కులు సాధించి జిల్లాలోనే టాప్ స్కోరర్‌లలో ఒకరిగా నిలిచారు. పి పల్లవి 588, ఏ లోకేష్ 587మార్కులు సాధించి పాఠశాల సత్తా చాటారు. కేవలం టాపర్లే కాకుండా, ఈ పాఠశాల నుండి పదుల సంఖ్యలో విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి సత్తా చాటారు. ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కఠోర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు, గ్రామస్తులు నడుపూరు వీధుల్లో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల విజయానికి గుర్తుగా బాణా సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శివ, రవి, రమేష్ నాయుడు, షేక్ బాబ్జి, నరసింహ, మాధవిలత విద్యా కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి జనసేన నేత నివాళి

## మంత్రి మనోహర్‌ను పరామర్శించిన కరణం కనకరావు



గాజువాక,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల జనసేన పార్టీ గాజువాక నియోజకవర్గ నాయకులు,ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరణం కనకరావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. తెనాలిలో నిర్వహించిన నాదెండ్ల భాస్కరరావు సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, దివంగత నేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం భాస్కరరావు తనయుడు, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కనకరావు మర్యాద పూర్వకలగా కలిసి ఓదార్చారు. ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. నాదెండ్ల భాస్కరరావు రాజకీయ ప్రస్థానాన్ని, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కనకరావు గుర్తుచేసుకున్నారు.

# అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

## మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ



గాజువాక,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వార్డు పరిధిలోని అజిమాబాద్ ఫరీద్ స్ట్రీట్‌లో జీవీఎంసీ నిధులు సుమారు రూ.10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను ఆయన గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అన్సర్ వల్లి, మోతి, స్థానిక నాయకులు సాలేహీన్, షకీల్, ఇమ్రాన్, షరీఫ్, గౌస్, అన్వర్, మున్వర్, జహంగీర్ పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు కార్మికుల పోరుబాట



గాజువాక,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం మేడే తర్వాత నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పిలుపునిచ్చింది. గురువారం చినగంట్యాడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు గొలగాని అప్పారావు, నక్క నాగరాజు మాట్లాడుతూ.. విలీన పంచాయతీ కార్మికులకు కనీస కాలపరిమితి వేతనం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 4 నుంచి 13 నెలల బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మేడే రోజున వార్డుల్లో జెండా ఆవిష్కరణలు, జంక్షన్లలో ర్యాలీలు నిర్వహించి సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో గొల్ల రాము, గణేష్, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# 'పది'లో ప్రభుత్వ బడుల ప్రభంజనం

## జిల్లా స్థాయిలో నడుపూరు, నరవ విద్యార్థుల సత్తా -దేవిక, పునీత్ కుమార్‌లకు 592 మార్కులు-లక్ష్యం ఐఐటీ..అభినందించిన ఉపాధ్యాయులు



గాజువాక, ఏప్రిల్ 30,ప్రభాతవార్త

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కార్పొరేట్ బడులకు దీటుగా ఫలితాలు సాధించి జిల్లాలోనే టాప్ స్కోరర్లుగా నిలిచారు. గాజువాక సమీపంలోని నడుపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని దేవిక 592 మార్కులు సాధించగా, నరవ ఉన్నత పాఠశాల విద్యార్థి పునీత్ కుమార్ కూడా 592 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ జిల్లా టాపర్లుగా నిలిచిన ఈ ఇద్దరు విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాన్ని వెల్లడించారు. తాము ఐఐటీలో చేరి ఇంజినీర్లు కావడమే ధ్యేయంగా చదువుతున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ స్థాయి మార్కులు సాధించగలిగామని వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను పెంచిన దేవిక, పునీత్ కుమార్‌లను ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా అభినందించారు.

# కంటిశుక్లం శస్త్రచికిత్సలో నూతన ఆవిష్కరణలు

ఆరిలోవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



సహజంగా వృద్ధాప్యంలో కంటి శుక్లాలు రావటం మామూలే. అయితే వయసు ప్రభావం వలన మాత్రమే కాక మధుమేహం, గ్లాకోమా, కంటికి దెబ్బ తగలటం, పొగత్రాగటం, ఇన్ఫెక్షన్లు, స్టెరాయిడ్స్ తోకుడిన మందులు దీర్ఘకాలం వాడటం వలన జన్యుపరమైన కొన్ని సమస్యలు వలన కూడ కంటి శుక్లాలు వయసుతో నిమిత్తం లేకుండా త్వరితంగా రావచ్చును. కంటి శుక్లాల శస్త్ర చికిత్సలో ఆవిర్భవించిన ప్రీమియం ఇంట్రాఓక్యులర్ లెన్స్‌లు గురించి ఎల్వి ప్రసాద్ కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ దీక్షా తోరత్ మాట్లాడుతూ కంటిశుక్లం శస్త్రచికిత్సలో ఇది ఒక వినూత్న ఆవిష్కరణ. ఇవి ఆస్టిగ్మాటిజంను సవరించి, రాత్రి దృష్టిని మెరుగుపరచి, రోగులు వివిధ దూరాలలోని వాటిని కళ్లద్దాలు లేకుండా చూసే సామర్థ్యాన్ని అందిస్తాయి అన్నారు. రోగులు కేవలం దృష్టిలో స్పష్టతనే కాకుండా, వారి దైనందిన జీవితం హాయిగా గడపటం చూశామన్నారు. దృష్టి మసకగా ఉండటం, వెలుగు చూడలేక పోవటం, రాత్రుళ్ళు వాహనం నడపడంలో ఇబ్బంది, కళ్లద్దాలను తరచుగా మార్చాల్సి రావటం, తక్కువ వెలుతురులో చదవడంలో ఇబ్బంది వంటివి కంటిశుక్లం సాధారణ లక్షణాలని తెలిపారు. కంటిలోని లెన్స్ మసకబారి చూపు సరిగా కనిపించదు. దీనికి కంటిశుక్లం శస్త్రచికిత్స ఒక విశ్వసనీయమైన పరిష్కారమన్నారు. ఈ శస్త్రచికిత్స చేయించుకున్న రోగలు స్వల్ప వ్యవధిలోనే స్పష్టంగా చూడగలుగుతారని, కళ్ళాద్దాల వినియోగం బాగా తగ్గుతుందని, కళ్లద్దాలు లేని దృష్టి ఒక నూతన శక ఆరంభానికి నాంది అని పేర్కొన్నారు.

# పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ విద్యార్థుల సొంతం



ఆరిలోవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక పదో వార్డు ఆదర్శనగర్ ప్రాంతంలో ఉన్న శ్రీ కృష్ణ గ్రామర్ స్కూల్ విద్యార్థులు గురువారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకు న్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ ముని మోహన్ కృష్ణ మాట్లాడుతూ మా పాఠశాల మరోసారి చరిత్ర సృష్టించిందని ఈ సంవత్సరం కే.త్రినాథ్ 597, పి.భారత్ 595 మార్కులతో మా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబ రుస్తూ విశేష ఫలితాలు సాధించారన్నారు. కే. త్రినాథ్ 597 మార్కులు సాధించగా, పి.భారత్ 595 మార్కులు సాధించడంతోపాటు 83 మంది విద్యార్థులు 550 మార్కులు, అదేవిధంగా 138 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్టను మరింత పెంచారన్నారు. ఈ విజయాలతో పాఠశాల గత విజయాలను మళ్లీ పునరావృతం చేస్తూ మరోసారి చరిత్ర సృష్టించిందని, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధతతో కూడిన బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి అన్నారు. ఈ ఫలితాలు ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలుస్తాయని ఆనందం వ్యక్తం చేశారు.

# రాసాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న వైసీపీ నేతలు



గాజువాక,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ రాసాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవాలు అత్యంత వైభవం గా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురు వారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. 87వ వార్డు పార్టీ వైకాపా అధ్యక్షుడు బొద్ద గోవింద్, 76వ వార్డు పరిశీలకుడు ముద్దపు దామోదర్ రావు తదితర వైకాపా నేతలు ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి సాదర స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం చేసుకున్న నేతలకు ఆలయ మర్యాదలతో ప్రసాదాలను అందజేశారు. ఈ వేడుకల్లో స్థానిక భక్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

## ఫలితాల్లో బాలికలదే పై చేయి -మే 25 నుండి జూన్ 4వ తేదీ వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు -జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్

ఆరిలోవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో బాలికల ఉత్తీర్ణత శాతం 91.26%గా నిలిచారు. జిల్లా నుండి 15,258 మంది బాలురు, 13671 మంది బాలికలు మొత్తం 28,929 మంది హాజరవ్వగా అందులో 13418 మంది బాలురు, 12,476 మంది బాలికలు మొత్తం 25894 మంది ఉత్తీర్ణతలయ్యారు. ఈ ఫలితాల్లో బాలుర ఉత్తీర్ణత 85.94% కాగా బాలికల ఉత్తీర్ణత 91.26% ఉండగా మొత్తం జిల్లా ఉత్తీర్ణత 89.51%గా నిలిచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత పొందిన వారు 22,977 మంది విద్యార్థులు కాగా సెకండ్ క్లాస్ ఉత్తీర్ణత పొందిన వారు 2141 మంది అదేవిధంగా థర్డ్ క్లాస్ పొందిన వారు 776 మంది విద్యార్థులని తెలిపారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 25వ తేదీ నుండి జూన్ 4వ తేదీ వరకు జరుగుతాయని, ఎటువంటి పెనాల్టీ లేకుండా మే 1వ తేదీ నుండి మే 9వ తేదీల వరకు ఉంటుందని, మే 10వ తేదీ నుండి 25వ తేదీల మధ్యలో 50 రూపాయలు పెనాల్టీతో చెల్లించ వచ్చునని తెలిపారు. అదేవిధంగా రీకౌంటింగ్ కు సబ్జెక్టుకు 500 రూపాయలు చొప్పున, రీ వెరిఫికేషన్ కొరకు సబ్జెక్టుకు 1000 చొప్పున మే 1వ తేదీ ఉదయం 10:00 నుండి మే 7వ తేదీ వరకు ప్రధానోపాధ్యాయులు చెల్లించవలసి ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయఢంకా మోగించిన ప్రభుత్వ పాఠశాలలు

పద్మనాభం, ఏప్రిల్30, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరిక్ష ఫలితాలలో విజయఢంకా మోగిం చారు. ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ పి.వి.రమణ చెప్పారు. ఈ పదివ తరగతి ఫలితాలలో 95.25 శాతం సారించారన్నారు. పది జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలు, ఒక కెజిబివి పాఠశాలలకు చెందిన 442 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరు కాగా 421 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యా రని ఆయన అన్నారు. అయితే ఆర్వి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన నమ్మి మౌనిక 583, వల్లూరి పూర్ణచందు 573,బి ఆర్ తాళ్లవలస పాఠశాలకి చెందిన జొన్నాడ గీతిక 575, కెజిబివి పాఠశాలకి చెందిన కిలారి సుప్రియ, 573 మార్కులు సాధించడంతో ట్రిబుల్ ఐటికి ఎంపికైనట్లు ఆయన అన్నారు.

# మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం

మాధవధార, ఏప్రిల్ 30 ప్రభాతవార్త




ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భం గా, కార్మికులు తమ హక్కుల సాధన కోసం చేసిన త్యాగాలను స్మరించు కుంటూ మహిళా వాకర్స్ క్లబ్ మాధవధార ఆధ్వర్యం లో సేవా కార్యక్రమం నిర్వహించారు. జీవీ ఎంసీ 50వ వార్డు పరిధిలో పనిచేస్తున్న సుమారు 60 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఎండలో ఉపశమనం కలిగించే విధంగా టోపీలు, మజ్జిగ ప్యాకెట్లు మరియు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశు భ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో కార్మికులకు తగిన సూచనలు, సలహాలు అందిస్తూ ప్రజలు కూడా వారికి సహకరించాలని కోరారు. గౌరవ అతిథులుగా జిల్లా 101 గవర్నర్ మహేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సనపల వరప్రసాద్ పాల్గొన్నారు. మహేష్ మహిళా వాకర్స్ క్లబ్ మాధవధార చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, సమాజ సేవలో క్లబ్ సభ్యులు నిరంతరం ముందుండడం ప్రశంసనీయమని తెలిపారు. వరప్రసాద్ మాట్లాడుతూ డంపింగ్ యార్డులు, కాలువలు, గెడ్డలలో చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు కె.వి.రమణ, వాకర్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు సనపల భాను ప్రకాష్ పాల్గొన్నారు. మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డి.శిరీష, పి.కమల, పూర్వ అధ్యక్షులు సలహాదారులు ఎం.శేషమణి, కె.మాధవి, సత్తి లలితారెడ్డి, ఉపాధ్యక్షులు ఏ.రాధ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కె.వి.జయలక్ష్మి, మహాలక్ష్మి, కె.శకుంతల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సత్తా చాటిన తోటగరువు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఆరిలోవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

తోటగరువు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదు వుతున్న విద్యార్థులు గణనీయమైన మార్కులతో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. 351 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 241 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ స్థానంలో 571 మార్కులతో జె. కుశ్వంత్, 567 మార్కులతో గుడపువలస గౌతమి, 567 మార్కులతో ఛాదువల అజయ్, అదేవిధంగా కాకి ప్రవీణ్ 559 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల సత్తాచాటారు. వీరందరినీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భవాని సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.



vsp10:vsp10.qxd 30-04-2026 20:55 Page 1






## పది ఫలితాల్లో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రభంజనం





పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 595 మార్కులతో కెజిడివి సాయిశ్రీ, 593 మార్కులతో టి లక్ష్మి సహస్ర , 592 మార్కులతో ఆర్ సీతా హాసిని అగ్రగాములుగా నిలిచారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ గురువారం తెలిపారు. తమ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 580 కి పైగా మార్కులు 14 మంది విద్యార్థులు, 550 పైగా మార్కులు 71 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్ వికె నరసింహారావు, సీనియర్ ప్రిన్సిపల్ ఎంవీవీఎస్ మూర్తి, ప్రధానోపాధ్యాయులు డీవీ శ్రీనివాస్, సీతారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ







ఎలమంచిలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణంలో గల శ్రీ చైతన్య పాఠశాలల్లోని విద్యార్థులు జిల్లాలోని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. పాఠశాలలోని పదో తరగతి పరీక్షలు హాజరైన ఎర్ర వర్షిత, లామి సదియా 600 మార్కులు గాను 5 95 మార్కులు సాధించి జిల్లాలోని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. అత్యధి మార్కులు సాధించిన విద్యార్థులను ఇద్దరిని పాఠశాల ఏజీఎం సురేష్, ఆర్ ఐ గోపి, ఏ సి ఓ పట్నాయక్, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీను, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, ఇతర పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు తమకు ఈ ఘనత సాధించడానికి మాకు వెన్ను దన్నుగా ఉన్న పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పదిలో మెరిసిన ప్రభుత్వ పాఠశాల ఆణిముత్యం

### జిల్లాలోనే 593 మార్కులు సాధించిన ఆడారి ప్రశాంతి



ఎలమంచిలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లాలోని అత్యుత్తమ మార్కులు సాధించిన ఆడారి ప్రశాంతి 600 మార్కులు గాను 593 మార్కులు సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోని అత్యుత్తమ బోధన అందిస్తున్నామన్నడానికి ఇదే నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల మాట్లాడుతూ బాలిక ఉన్నత పాఠశాల నుండి 134 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకాగా 122 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు అత్యధిక మార్కులు సాధించిన ఆడారి ప్రశాంతి జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ మార్కులు ఘనత సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలిపారు.

## పాయకరావుపేట సీఐగా శంకరరావు



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : పాయకరావుపేట సిఐగా సాకేటి శంకరరావును విశాఖపట్నం డిఐజి నియమించారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేస్తోన్న సిఐ గంటలాన అప్పన్నను విశాఖపట్నం డిఐజి కార్యాలయంలో విఆర్ (వేకెన్సీ రిజర్వుడు) కు పంపారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి సిఐ శంకరరావు పాయకరావుపేట పోలీస్ స్టేషనుకు చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 24 న డిఐజి ఆఫీసు నుంచి సిఐ శంకరరావుకు పాయకరావుపేట స్టేషన్లో పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అయినప్పటికీ సిఐ శంకరరావు ఇక్కడకు వచ్చి బాధ్యతలు చేపట్టలేదు. ఆయన పాయకరావుపేట స్టేషనులో పనిచేయడానికి ఆసక్తి కనబరచడంలేదని ప్రచారం జరిగింది. దీంతో సిఐ అప్పన్న బదిలీ నిలిచిపోయిందని, మరలా ఆయనే ఇక్కడ సిఐగా కొనసాగుతారని అంతా భావించారు. ఈ క్రమంలో విశాఖపట్నం డిఐజి ఆఫీసులో విఆర్‌లో ఉన్న సిఐ శంకరరావు బుధవారం రాత్రి పాయకరావుపేట స్టేషనుకు చేరుకొని సిఐగా బాధ్యతలు స్వీకరించారు.

## అనకాపల్లి జిల్లా టాపర్ సాయిశ్రీకి అభినందనలు



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అనకాపల్లి జిల్లా టాపర్‌గా నిలచిన శ్రీ ప్రకాష్ విద్యార్థిని కెజిడివి సాయి శ్రీని ఎంఇఒ కెవిఎన్ గాంధీ అభినందించారు. గురువారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సాయిశ్రీ 600/595 మార్కులు సాధించి అనకాపల్లి జిల్లాలో టాపర్‌గా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న ఎంఇఒ గాంధీ సాయిశ్రీకి మెమెంటో బహూకరించి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు.

## పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గుంటపల్లి విద్యార్థులు





పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని గుంటపల్లి జెడ్పీ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. గొట్టాల అఖిల్ 586 మార్కులు, టి సత్యనారాయణ 575 మార్కులు, గుద్దటి రత్నవల్లి 570 మార్కులు సాధించారు. పాఠశాలలో 41 మంది విద్యార్థులకు గాను 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సంపాదించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన ఈ విద్యార్థులను జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడి చదివి గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్షలను గ్రామ పెద్దలు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పల్లి దుర్గారావు, ప్రధానోపాధ్యాయులు జి. రామారావు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ



ఎలమంచిలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: మండలంలోనీ మండల వ్యవసాయ అధికారి మోహన్‌రావు ఆధ్వర్యంలో ఎరువులు దుకాణాలను మండల టాస్క్ ఫోర్సు సిబ్బంది జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలో ఎరువుల లభ్యత ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు లైసెన్సుడు జారీ చేయబడిన దుకాణదారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వం సూచనలు మేరకు ఆధార్ , పట్టాదార్ పాస్ పుస్తకాలు దృష్టిలో పెట్టుకొని పంటల సరళిని బట్టి ఎరువులను రైతులకు సరఫరా చేయాలని ఎట్టి పరిస్థితుల్లో ని స్టాక్ నిల్వ , ఈ పాస్ మిషన్‌లో డేటా సరిపోయేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తూ అట్లా లేనియెడల శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది తాసిల్దార్, ఎంపీడీవో ఎస్సై సిబ్బంది ఉండగా రాబోయే ఖరీఫ్ సీజన్లను దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ విజయరామరాజు పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ వృత్తి ఎంతో ఒత్తిడితో కూడికున్నది : అదనపు ఎస్పీ



అనకాపల్లి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త): పోలీస్ వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నది అని జిల్లా అదనపు ఎస్పీ ఎల్ మోహన్ రావు అన్నారు. పోలీసుశాఖలో దశాబ్దాల పాటు నిస్వార్థసేవలు అందించి, క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణతో ఆదర్శంగా నిలిచిన ముగ్గురు అధికారులకు గురువారం అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా, జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథం, సబ్ ఇన్స్పెక్టర్ జక్కుల నాగేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ, ఈత వెంకట కృష్ణ మునేశ్వ రరావు, జంపరంగి విశ్వనాథం, బయవరపు పెంటయ్య పదవి విరమణ పొందారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఎస్ బి. డి.ఎస్.పి మోహనరావు, సిఐ లక్ష్మణరావు, బాలసూర్యరావు, సీఐ లక్ష్మి పదవీ విరమణ పొందిన అధికారులను వారి సతీమణి తో కలిపి కుటుంబ సభ్యుల ఎదుట శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పోలీసు వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నది. అటువంటి బాధ్యతాయుతమైన రంగంలో నిబద్ధతతో పనిచేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో, ఆర్మడ్ రిజర్వు విధులలో, బందోబస్తుకు వీరు అందించిన సేవలు శాఖకు గర్వకారణం అన్నారు. వీరంతా సుదీర్ఘ విధి నిర్వహణ తర్వాత విశ్రాంత జీవితం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. వెల్ఫేర్ రామకృష్ణ, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ అప్పలరాజు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని రిటైర్డ్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గణనీయంగా పెరిగిన నూకాంబిక అమ్మవారి ఆదాయం



అనకాపల్లి, ఏప్రిల్ 30,(ప్రభాతవార్త): ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు రాష్ట్ర పండుగా గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఈ ఏడాది కొత్త అమావాస్య జాతర నెల రోజులు పండగ ఘనంగా జరిగిందని దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అన్నారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మాజీమంత్రి కొణతాల రామకృష్ణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర రామకృష్ణ (రామ్కి) ఈఏడాది నూతన ఆలయం ప్రారంభోత్సవం, కొత్త అమావాస్య జాతర గురించి గత మూడు నెలల నుంచి కూడా ప్రతి రెండు రోజులకు ఒకసారి ఆలయానికి వచ్చి ఏవిధంగా ప్రారంభోత్సవం జాతర ఏర్పాటు చేయాలో అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించే వారిని, గత ఏడాది కంటే ఈ ఏడాది ఆలయ ప్రారంభోత్సవం, కొత్త అమావాస్య జాతర పండగ ఘనంగా జరిగాయని, అందుకు కారుకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ , మాజీమంత్రి దాడి వీరభద్రరావు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద్ సత్యనారాయణ, బుద్ధ నాగ జగదీశ్వరరావు, మల్ల సురేంద్ర, విరుతోపాటు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, దేవాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, రైతులు, దేవాలయ పరిసర ప్రాంత ప్రజలు, సహకారంతో ఘనంగా పండగ జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది జాతర సందర్భంగా 50 రోజులకు వచ్చిన ఆదాయం 3,21,82,102 గణనీయంగా ఆదాయం వచ్చిందని సుమారు 50 శాతం ఆదాయం పెరిగిందని ఆయన తెలియజేశారు. ఎన్టీఆర్ స్టేడియంలో నెలరోజుల పాటు మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్కి సొంత నిధులతో నెలరోజులపాటు సంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, సినీ గాయకుల భక్తి పాటలు, చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు, భరతనాట్యం, వంటి కార్యక్రమాలు అనకాపల్లి పట్టణ ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలందరూ కూడా నెల రోజులు తిలకించి ఆనందించారని ఆయన తెలియజేశారు. దేవస్థానములో కొత్త భవనాలు నిర్మాణానికి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాస్టర్ ప్లాను తయారు చేయించారని, త్వరలోనే , శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ సహకారంతో కొత్త భవనాలకు శంకుస్థాపన కార్యక్రమం కూడా చేపడతామని ఆయన తెలియజేశారు. దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషన కెవిల్ సుధారాణి మాట్లాడుతూ. రాష్ట్రంలో 8 పెద్ద దేవాలయాలు ఉన్నాయని, త్వరలోనే నూకంబిక అమ్మవారి దేవాలయం కూడా ఆ జాబితాలో చేరుతుందని తెలియజేశారు. ఈఏడాది ఆలయ ప్రారంభోత్సవం, నెలరోజుల కొత్త అమావాస్య జాతర పండగ ఘనంగా జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్ ,పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తును వీడాలి : కలెక్టర్



అనకాపల్లి , ఏప్రిల్ 30, (ప్రభాతవార్త): డ్రగ్స్ , గంజాయి లాంటి మాదక ద్రవ్యాల వినియోగానికి, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి ప్రజలను వాటికి దూరంగా ఉంచాలనే లక్ష్యంతో అధికారులు కృషి చేయాలని అన్నారు. మాదకద్రవ్యాలు గంజాయి నియంత్రణ చర్యలు , నార్కో కో ఆర్డినేషన్ సెంటర్ (ఎన్ సి ఓ ఆర్ డి ) అవగాహన కార్యక్రమాలకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ విసి హాల్ నుండి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి అనకాపల్లి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గంజాయి మహమ్మారి చాలా సమస్యలకు మూలకారణంగా నిలుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాల భారి నుంచి బయట పడేందుకు డి. అడిక్షన్ సెంటర్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. కళాశాల, యునివర్సిటీ విద్యార్థులు క్యాంపస్ అంబాసిడర్లుగా తయారవ్వాలని, తోటి యువతలో మార్పు తీసుకురావాలని హితవు పలికారు. గంజాయి లాంటి మహమ్మారిని తరిమికొట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గంజాయి సరఫరా, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలని పేర్కొన్నారు. కమిటీలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా నిరోధానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో తనిఖీలు చేపట్టి రోజువారీగా కేసులు నమోదు చేస్తున్నాయని తెలిపారు. సమావేశంలో డి.అర్ ఓ. వై.సత్యన్నారాయణ రావు, జిల్లా రవాణా, ప్రజా రవాణా, వ్యవసాయ, విద్యా, అటవీ, ఎక్సయిజ్ శాఖ, వెనుకబడిన, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటిలిజెన్స్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్, వైద్య ఆరోగ్యశాఖ, డ్రగ్ కంట్రోలర్, జి ఆర్ పి, ఆర్పిఎఫ్, ఇతర జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపండుగ 2 పనులు త్వరితగతిన పూర్తిచేయాలి



జిల్లాలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న పల్లె పండుగ-2 కార్యక్రమం లో భాగంగా మంజూరైన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను మే నెల 15 నాటికి పూర్తి చేసి, సంబంధిత బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. పనుల అమలులో ఎటువంటి ఆలస్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని కూడా సమీక్షించారు. ఆయా పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించాలని, ఎటువంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. జగదీష్, డిప్యూటీ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మొదటి దశ జనాభా గణన



గొలుగొండ, ఏప్రిల్ 30, ప్రభాత వార్త : మే ఒకటి నుండి జనాభా గణన మొదట దశ ప్రారంభమవుతుందని తహసిల్దార్ కాకర నూకరాజు తెలిపారు. జనాభా లెక్కించే కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో నివాస ప్రాంతాల గణన ప్రారంభం అవుతుం దన్నారు. ఒకటి నుంచి 31 వరకు మండలంలో అన్ని గ్రామాల్లో ఇండ్ల గుర్తింపు జరుగుతుందని ప్రతి ఒక్క పౌరుడు జనగణనకు సహకరించి పూర్తి సాయి సమాచారాన్ని సిబ్బందికి అందించాలని సూచించారు. ఇందుకు తగిన సూపర్వైజర్స్ సహాయ సిబ్బంది ఇప్పటికే గ్రామాల వారీగా నియమించడం జరిగిందని అన్నారు. ఈ నమోదులో ప్రతి ఇంటికి ఒక గుర్తింపు నెంబర్ కేటాయించబడుతుందని వాటి ద్వారానే తదుపరి జన గణ మన నమోదవు తుందన్నారు. ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ కూడా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి ఇంటి వద్ద ఉండే సభ్యులు ఇందుకు సహకరించాలని నేడు అందించే సమాచారం మీ ఇంటి స్థితిని పరిస్థితులను గుర్తింపుకు ఆధారంగా నిలుస్తుంది అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

## జనగణన 27 ను విజయవంతం చేయాలి : కలెక్టర్



అనకాపల్లి, ఏప్రిల్ 30 (ప్రభాత వార్త): జనగణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. మే నెల 1 నుండి 30 రోజుల పాటు జరగనున్న ఇంటింటి జనగణన తప్పులు లేకుండా కచ్చితత్వంతో కూడిన జనగణన చేయడం ముఖ్యమని స్పష్టం చేసారు. ఇంటింటి జనగణనపై గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనాభా గణన ప్రక్రియ విజయవంతంగా నిర్వహించాలన్నారు. జనగణనలో సేకరించిన వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచాలని, ఎన్యుమరేటర్లకు అప్పాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వాలని, వారు కిట్, ఐ.డి. కార్డు, ధరించి ఎన్యుమరేషన్ కు వెళ్ళాలని , ఉదయం, సాయంత్రం వెళ్ళాలని, ఏ ఒక్కరూ లెక్కింపు పూర్తయ్యేవరకు సెలవులు పెట్టరాదని తెలిపారు. అధికారులు ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లి పర్యవేక్షించాలని, లెక్కింపు కార్యక్రమాన్ని వీడియో తీయాలని తెలిపారు. జిల్లాలో సుమారు 5,57,334 కుటుంబాలు ఉన్నాయని, జనగణన నిర్వహించడానికి 26 చార్జ్ ఆఫీసర్స్ ను నియమించడం జరిగిందని, అదేవిధంగా 490 మంది సూపర్వైజర్‌లను, 2804 మంది ఎన్యుమరేటర్లను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 27,807 మంది స్వీయ గణనలు నమోదు చేసుకున్నారని అన్నారు. జనగణనలో ఎటువంటి సందేహాలు ఉన్న జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 1855 నకు కాల్ చేయాలన్నారు. జనగణన పై విస్తృత ప్రచారం చేయాలనీ సూచించారు. సిగ్నల్ లేని చోట ఆఫ్‌లైన్‌లో చేసి సిగ్నల్ ఉన్న చోటకు వచ్చి ఆన్లైన్ చేయాలనీ తెలిపారు. జనాభా లెక్కల కార్యక్రమం ఎన్నికల నిర్వహణ లాంటిదేనని, తప్పులు చేసే వారిపై జనగణన చట్టం ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి, మ్యాప్ ఆధారంగా సరిహద్దులను గుర్తించి వారి మొబైల్ యాప్‌లో వివరాలను నమోదు చేస్తారన్నారు. జనాభా గణన ప్రారంభించే ముందు ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ప్రాంతం యొక్క లేఅవుట్‌ను సిద్ధం చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. సరైన సమాచారం ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన తదితరమైనటువంటి ప్రణాళికలు రూపొందించడానికి వీలవుతుందన్నారు. జనాభా గణనలో వివరాలు ఇవ్వడం వల్ల ప్రభుత్వ పథకాలు లేదా బెనిఫిట్స్ కోల్పోతారనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలందరూ ధైర్యంగా, ఖచ్చితమైన సమాచారాన్ని ఎన్యుమరేటర్లకు అందించాలని కోరారు. ఖచ్చితమైన జనగణన వల్ల భవిష్యత్తులో అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన వంటి ప్రభుత్వ ప్రణాళికలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణరావు, ఎలక్షన్ సెల్ సూపర్నెంట్ వాసు, జిల్లాలోగల మండల రెవెన్యూ అధికారులు, సూపర్వైజర్లు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలతో పిల్లల భవిష్యత్ నాశనం : సీఐ



(నక్కపల్లి, ప్రభాతవార్త), ఏప్రిల్ 30: సైబర్ నేరాలు, డ్రగ్స్ వల్ల పిల్లల జీవితాలు నాశనమవుతాయని, మొబైల్ ఫోన్లలో వచ్చే అనవసరమైన లింకులను ఓపెన్ చేస్తే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పోతాయని నక్కపల్లి సీఐ జె. మురళీ, ఎస్ఐ సాహిబా అంజుమ్ హెచ్చరిం చారు. గురువారం మండలంలోని డి. యల్ . పురం గ్రామంలోసైబర్ నేరాలు, డ్రగ్స్ పైన ఆయన అవగాహన కల్పించారు. 18 ఏళ్ల లోపు వయస్సున్న బాలికల పట్ల తల్లిదండ్రులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. బాలికలకు వివాహ వయస్సు రాకుండా బాల్య వివాహాలు చేయకూడదని, ఇది నేరమని దాని వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతింటుందున్నారు.బెట్టింగులు,ఇతర చెడు వ్యసనాలకు యువత బానిసలైతే జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, ఎంపీటీసీ కొండ్రకాసులు, సింహాద్రి ఉన్నారు.

## డ్రైవింగ్, డ్రగ్స్ నిర్మూలనపై ఆటోడ్రైవర్లకు అవగాహన



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : పట్టణంలోని గౌతమ్ థియేటర్ జంక్షన్ వద్ద గురువారం ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లకు సిఐ సాకేటి శంకరరావు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ సీలా సన్యాసిరావు, ఏఎస్ఐలు జెర్రిపోతుల గోవిందరావు, యజ్జల తాతీలు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఇతర అవసరాలకు విక్రయిస్తే చర్యలు



కశింకోట, ఏప్రిల్ 30, ప్రభాత వార్త: ప్రభుత్వం యూరియా రైతులకు రాయితీపై అందిస్తుందని, వ్యాపారులు వ్యవసాయ ఇతర అవసరాలకు అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల టాస్క్‌ఫోర్స్ టీమ్ సభ్యులు,తహసిల్దార్ తిరుమలరావు, ఎంపీడీఓ చంద్రశేఖర్ రావు ఎస్ఐ మనోజ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి స్వప్న,వి.ఓ.ఏ రాములు హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాలమేరకు టాస్క్ ఫోర్స్ టీమ్ కశింకోట ఎరువుల షాపులో స్టాక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ టీమ్ మాట్లాడుతూ ప్రైవేట్ వ్యాపారులు తమ వద్ద విత్తనాలు, డీఏపీ తదితర ఎరువులు కొనుగోలు చేసిన వారికి మాత్రమే యూరియాను ఇవ్వాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారుల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి : పల్లా



అగనంపూడి, ప్రభాత వార్త : 85వ వార్డు దిబ్బపాలెం గ్రామానికి చెందినటువంటి డ్వాక్రా సంఘం ఎస్ హెచ్ జి సభ్యురాలైనటువంటి ఈగల లక్ష్మికి ఎగ్ మార్ట్ బండిని ,అందుకు సంబంధించిన సామాన్లను మెప్మా ద్వారా ఆర్థికంగా వ్యాపారం చేసుకొని అభివృద్ధి చెందటానికి ఉచితంగా అందించడం జరిగింది. ఈ ఎగ్‌మార్టును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు గౌరవనీయులు పల్లా శ్రీనివాసరావు ప్రారం భించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి డ్వాక్రా సంఘాల ద్వారా వ్యాపారాలను అభివృద్ధి చెందడానికి ఎన్నో రకాలుగా కృషి చేస్తుందని, దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని సమర్థవంతంగా ముందుకు నడవాలని ఇంకా ఎటువంటి ఆర్థిక సాయం కావాలన్నా బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ గారు,85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర గారు, జనసేన అధ్యక్షులు గవర సోమశేఖర్, నాయకులు ఇల్లపు ప్రసాదు, హాస్పటల్ డైరెక్టర్ దొక్కా రమేష్, విందుల రాజు, బలిరెడ్డి సత్యనారా యణ, మాడిశ వెంకట్రావు, ఈగల పోలినాయుడు, గొల్లవిల్లి నూకరాజు, పొన్నగంటి వెంకటరమణ, ఉరికూటి రాజు,చందు రమేష్, కొర్రాయి జగదీష్, పాముల వసంత్, శీరంశెట్టి జగదీష్ ,పలక అచ్యుత్, ఈగల కన్నారావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం

### అధ్యక్షులుగా పివిపి, కార్యదర్శిగా మహేష్



(నక్కపల్లి , ప్రభాతవార్త) : నక్కపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గ ఎన్నిక మండలం మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామంలో గురువారం ఏకగ్రీవంగా నిర్వహించారు. మండల పంచాయతి కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా పివిపి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా జి. మహేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పివిపి రాజశేఖర్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా వీ. నరసింహారావు ,ఉపాధ్యక్షులుగా చిన్నంనాయుడు ,కోశాధికారిగా ఎం. అరుణ్ కుమారితోపాటు పలు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్ , మహేష్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై ఐక్యమత్యంగా పోరాటం చేద్దామని సమస్యలు పరిష్కారం కృషి చేద్దామని చెప్పారు. దీంతోపాటు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం బలోపేతానికి కృషి చేద్దామని ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించే విషయంలో ముందడుగు వేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీడీవో కే. చలపతిరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు ,డిప్యూటీ ఎంపీడీవో జ్యోతి తదితరులను కలిశారు.

## పదిలో మెరిసిన విద్యాకుసుమం ఎలమంచిలి చైతన్య



గొలుగొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో ఏ ఎల్ పురం పాఠశాలకు చెందిన ఎలమంచిలి చైతన్య మండల టాపర్ గా 575 మార్కులతో ప్రథమ స్థానంలో పొందినట్లు ఎం ఈ ఓ సత్యనారాయణ తెలిపారు 55 మంది పరీక్షలు వ్రాయిగా 523 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్‌గా యలమంచిలి చైతన్య-575 మార్కులు సాధించి ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో సిహెచ్. హేమశ్రీ (ఏ.ఎల్.పురం జడ్పీ హైస్కూలు) - 574 మార్కులు, గొల్లు తన్విక (కొత్తమల్లంపేట జడ్పీ హైస్కూలు 574 మార్కులు, తృతీయ స్థానంలో ఎం. ఉమా జస్వంత్ ఏ.ఎల్.పురం హైస్కూలు 567 మార్కులతో ప్రతిభ కనబరిచారు.

vsp12:vsp12.qxd 30-04-2026 22:37 Page 1



## రోడ్డు ప్రమాదంలో వేంపాడు ఎంపీటీసీకి గాయాలు

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త) : మండలంలోని ఉద్దండపురం జాతీయ రహదారిపై ఆటో ఢీకొట్టిన సంఘటనలో మండలంలోని వేంపాడు ఎంపీటీసీ కుంచె మధు గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పరామర్శించి ఆసుపత్రిలో చేర్పించారు. దగ్గరుండి వైద్య పరీక్షలు చేయించారు.



## దివ్యశ్రీని అభినందించిన పలువురు నేతలు



(నక్కపల్లి, ప్రభాతవార్త ) : చైతన్య కళాశాలలో పదో తరగతి చదువుతూ గురువారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో గ్రామీణ ప్రాంతమైన ఉపమాక గ్రామానికి చెందిన ఎంపీటీసీ కొలనాటి పార్వతీ ,బుజ్జి దంపతుల కుమార్తె దివ్యశ్రీ (588) మార్కులు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన దివ్యశ్రీని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,గొడుగులు బంగారు రాజు లు తదితరులు అభినందించారు.

## పదిలో మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



అగనంపూడి, ప్రభాత వార్త : అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో అధిక శాతం ఉత్తీర్ణశాతం సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు మాట్లాడుతూ సుమారుగా 150 మంది విద్యార్థులు రాస్తే 122 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. చట్టె మని శ్రీ 600 మార్కులకు 589 మార్కులు వచ్చాయని, మేడిశెట్టి హర్షత నాగబావనకు 6ూ మార్కులకు 589 మార్కులు వచ్చాయని, ఎడ్ల హేమలత కూడా సేమ్ మార్కులు రావడం సంతోషకరమైన విషయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంచి మార్కులు రావడం పట్ల సిబ్బంది ఎంతో కృషి ఉందని ఆయన కొనియాడారు.

## ప్రశాంతంగా సాగిన ఉపాధి హామీ పథకం ప్రజావేదిక

(నక్కపల్లి, ప్రభాతవార్త): మండలం లోని ఐకెపి కార్యాలయ ఆవరణలో ఏపీవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీడీవో కే. చలపతిరావు సారథ్యంలో గురువారం నిర్వహించిన 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 18వ సామాజిక తనిఖీల ప్రజా వేదిక సభ ప్రశాంతంగా జరిగింది. ఏపీవో భా గ్యలక్ష్మి 2026 సంవత్సరానికి గాను 25 కోట్ల 90 లక్షల 61 వేల 687 రూపాయలకు సంబంధించి నిర్వహిం చిన ఈ సామాజిక తనిఖీల ఆయా గ్రామాలకు సంబంధించి గ్రామ సభల నివేదికలను సభలో డిఆర్పిలు వివరించారు. ఈ మేరకు పీడి నిర్మలాదేవి వచ్చిన అభియోగాలపై పూర్తిస్థాయిలో పరిశీలించి సొమ్మును రికవరీ చేయమని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా నిఘా విభాగం అధికారితో పాటు టిడిపి నియో జకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఏపిడి ఎరకయ్య, ఈశ్వరరావు , మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు ఈశ్వరరావు, ఎస్ఆర్పి దాసు, తదితరులు ఉన్నారు.



## నర్సీపట్నంలో రేపటి నుంచి జనాభా లెక్కల ప్రక్రియ



నర్సీపట్నం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త : జనగణన మొదటి దశ ఎన్యుమరేషన్ కార్యక్రమం మే 1వ తేదీ నుండి ప్రారంభం కానుందని తహశీల్దారు రామారావు పేర్కొన్నారు. ఇందుకుగాను నర్సీపట్నం మండలానికి సంబంధించి 46 మంది ఎన్యూ మరేటర్లను, 8 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 2027 భారతదేశ జనాభా లెక్కల కార్యక్రమానికి సంబంధించి కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నెలరో జుల పాటు మొదటి దశగా సమాచారం సేకరించడం జరుగుతుందన్నారు. ఎన్యూమరేటర్స్ మీ ఇంటి వద్దకు వచ్చి సంబంధించిన వివరాలు సేకరించడం జరుగుతుందని తెలియజేశారు. మొదటి దశలో జనాభా లెక్కల సేకరణ కాకుండా ఇంటి పరిసరాలకు సంబంధించి వివరాలు సేకరిస్తారని, ఫిబ్రవరి 2027లో జరిగే రెండవ దశలో జనాభా లెక్కల ప్రక్రియ కొనసాగుతుందని తెలియజేశారు. మీ ఇళ్లకు వచ్చిన ఎన్యూమరేటర్లకు వారు అడిగిన సమాచారాన్ని అందించి వారికి ప్రజలు సహకరించాలని తహశీల్దారు కోరారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన



నర్సీపట్నం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త : 100 డేస్ యాంటీ డ్రగ్ అవేర్నెస్ క్యాంపైన్‌లో భాగంగా నర్సీపట్నం భూషణ్ ఐటీఐ కళాశాలలో గురువారం అవగా హన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై ఉమామహేశ్వరరావు విద్యార్థులకు మాదకద్ర వ్యాల వల్ల కలిగే తీవ్ర దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజాన్ని కూడా నాశనం చేస్తుందని హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే మహిళలపై హింస జరగకుండా చూడాలని, మహిళలను గౌరవించే విధంగా ప్రవర్తించాలని సూచించారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, అనవసర లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారం పంచుకోకూడదని హెచ్చరించారు. అదేవిధంగా ఆన్లైన్ బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వేసవి క్రీడా శిక్షణ తరగతులు



నర్సీపట్నం,ఏప్రిల్ 30,ప్రభాతవార్త : అనకాపల్లి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వేసవి అథ్లెటిక్స్(రన్స్, జంప్స్, త్రోసు) శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం జడ్పీ హైస్కూల్ పీడి అనురాధ తెలిపారు. ఉదయం, సాయంత్రం 5:30 గంటల నుంచి 7:30 గంటల వరకు వివిధ క్రీడల్లో శిక్షణ తరగతులు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున విద్యార్థిని విద్యార్థులు 9398208182, 8790302787, 93327777788 5 చేసి ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత జ్ఞాపకశక్తి మంచి ఆలోచన విధానం పెరుగుతుందని, అలాగే మంచి ఆహారం మీద అవగాహన, మంచి అలవాట్లు అలవర్చుకునే అవకాశం ఉంటుందని, వ్యాయామం, ఆరోగ్యం, ఆనందం ఇప్పుడు మీ పిల్లల వెంట ఉండాలంటే ఇటువంటి శిక్షణ కార్యక్రమం పిల్లలకి ఎంతగానో ఉపయోగపడుతుందని, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన జశ్వంత్, మేఘసందేశ్



( నక్కపల్లి, ప్రభాతవార్త) : మండలంలోని అమలాపురం శివారు మూలపర్ర, డిఎల్ పురం గ్రామాలకు చెందిన గింజల మేఘసందేశ్‌తో పాటు సూరకాసులు జస్వంత్ వారు చదువుతున్న పాఠశాలల్లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మూలపర్ర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,వేంపాడు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గోవిందు, రామలక్ష్మి కుమారుడు జస్వంత్, డి ఎల్ పురం గ్రామానికి చెందిన గింజాల వెంకటరమణ తనయుడు గింజాల మేఘ సందేశ్ లు ఉత్తమ మార్కులు సాధించారు. మేఘసందేశ్ 597 (600), జస్వంత్ 587 (600) లు మార్కులు సాధించారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ మార్కులు సాధించిన పట్ల వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. విజయవాడలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో పదో తరగతి చదువుతున్నారు. కృష్ణాజిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన గింజల మేఘసందేశ్‌ను మాజీ ఎంపీటీసీ సభ్యులు గింజాల వెంకటరమణ అభినందించారు.

## పది ఫలితాల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు



(ఎస్.రాయవరం,ప్రభాతవార్త): మండలంలో పదవ తరగతి ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఏడాది 888 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 801 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలికలు 445 మందికి 412 మంది 92 శాతం ఉత్తీర్ణత సాధించారు.బాలురు 443 మందికి 389 మంది 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో అత్యుత్తమ మార్కులు మండలంలోని పెద్ద గుమ్మలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కనిగిరి హరిణి 591, ద్వితీయ స్థానంలో కొరుప్రోలు పాఠశాల లో మొల్లేటి లోకేష్ 587 , తృతీయ స్థానంలో ధర్మవరం అగ్రహారం పాఠశాలలో గూడె గీతాన్విత 582, ఆదర్శ పాఠశాలలో మామిడి ఎన్విఎస్ ప్రవీణా దేవి 582, ప్రతిభ కనబరిచారు. పెద్ద గుమ్మలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినికనిగిరి హరిణి విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ మేతుషల మెమొంటూ అందజేశారు. ఆయా పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను వారి వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, పెద్దలు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



(ఎస్. రాయవరం,ప్రభాత వార్త ) : మండలంలోని ధర్మవరం అగ్రహారం జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదం లో మహిళ మృతి చెందింది. ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాలు ప్రకారం.. ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన అందె సత్యవతి (60) వేరే గ్రామానికి వివాహానికి వెళ్లి, ధర్మవరం అగ్రహారం జంక్షన్ బస్సు దిగి రోడ్డు పక్కన నిలబడి రోడ్డు దాటుతుండగా, ఆయిల్ ట్యాంకర్ ఆమెను బలంగా ఢీకొట్టడంతో అక్కడకక్కడే మృతి చెందిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : సీఐ

( నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త) : జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా ఎస్పీ , డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ ఆదేశాల మేరకు సిఐ జూరెడ్డి మురళి పటిష్టమైన చర్యలు చేపట్టారు. ప్రధానంగా నక్కపల్లి జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్లు (స్టాపర్లు) ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాలను నివారించేందుకు రేడియం స్టికర్లు అమర్చిన ఇసుక డ్రమ్స్ , ట్రైర్లను కూడా ఏర్పాటు చేశారు. ప్రధానమైన జంక్షన్లో వద్ద ప్రమాదాల నివారణకు ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీఐ జూరెడ్డి మురళి చెబుతూ గురువారం జాతీయ రహదారిపై రేడియం స్టిక్కర్లను దగ్గరుండి అతికించారు. వాహనదారులు వేగవంతమైన ప్రయాణాన్ని మానుకోవాలని జంక్షన్ వద్దకు వచ్చేసరికి కొద్దిగా ఆగి ముందుకు వెళ్లాలని కోరారు. ప్రాణం చాలా విలువైనదని ఆ ప్రాణాన్ని రక్షించుకునే విషయంలో ఎదుటివారి ప్రాణాన్ని రక్షించే విషయంలో పూర్తిస్థాయిలో ఆలోచించి వాహనాలను నడపాలని సూచించారు.



## నాదెండ్ల చిత్రపటానికి నివాళులర్పించిన 'బోడపాటి'

(నక్కపల్లి ,ప్రభాతవార్త): మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జనసేన పార్టీ నాయకులు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో పిఎస్‌సి ఛైర్మన్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన పరమర్శించారు. అనంతరం దివంగత నేత నాదెండ్ల భాస్కర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, యలమంచిలి చంద్రరావు, బత్తిన గోవిందరావు, కనకరాజు, బంగారి రాజు, జంపా సంతోష్, చుక్కా గణేష్, బర్రే సూర్యదుర్గ, మధు, నాని, మిరియాల రమణ, తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.





## కొప్పుల, పోలినాటి వెలమలను బీసీఏలోకి మార్చాలి



విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: వెలమ సామా జిక వర్గాన్ని బీసీడి కేటగిరీ నుండి బీసీఎ కేటగిరీకి మార్చాలని కోరుతూ గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈరోజు విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా సం ఘం ప్రతినిధులు మాట్లాడుతూ కొప్పుల వెలమ, పోలినాటి వెలమ కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిశీలిస్తే తమ వర్గం బీసీఎ కేటగిరీకి చెందడానికి అర్హత కలిగి ఉందని పేర్కొన్నారు. గత అనేక సంవత్సరాలుగా తమ వర్గాన్ని బీసీఎ కేటగిరీలో చేర్చాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతూ వస్తున్నప్పటికీ ఇప్పటివరకు సమస్యకు సరైన పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న సమావేశం నేపథ్యంలో తమ సమస్యలను బీసీ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. తమ వర్గం అభివృద్ధి, సామాజిక న్యాయం దృష్ట్యా బీసీడి నుంచి బీసీఎ కేటగిరీకి మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం తరఫున ఆల్ వెలమ సమన్వయకర్త అల్లు శంకరరావుతో పాటు సిరికి పోతురాజు, సింగంపల్లి రామారావు, బార భాస్కరరావు, సబ్బవరపు లక్ష్మీనారాయణ (చంటి) తదితరులు పాల్గొన్నారు.

## హరే కృష్ణ వైకుంఠ మందిరంలో నరసింహ జయంతి



ఆనందపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: ఆనందపురం మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠం మందిరంలో గురువారం శ్రీ నరసింహ జయంతి మహోత్సవాన్ని నిర్వహించారు. హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో శ్రీ నరసింహ జయంతి సందర్భంగా ప్రపంచ శాంతి కొరకు శ్రీ నరసింహ యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నరసింహ యజ్ఞంతో పాటు హరినామ సంకీర్తన శ్రీ నరసింహ లీలలు పై ప్రవచనం నిర్వహించారు. శ్రీ అంబరీష దాస శ్రీ నరసింహ అవతారం ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. భక్తులను రక్షించుటకు, అధర్మాన్ని నిర్మూలించుటకు, సత్యాన్ని స్థాపించుటకు పరమాత్ముడు అవతరించిన దివ్య ఘట్టమే శ్రీ నరసింహ స్వామి అవతారమని చెప్పారు. భక్త ప్రహ్లాదుని పరిరక్షణార్థం స్తంభమును చీల్చి ప్రత్యక్షమైన ఆ ఉగ్రకరుణామూర్తి స్మరణే మన జీవితానికి ధైర్యం, భక్తి, విశ్వాసం ప్రసాదిస్తుందని వివరించారు.

## పదిలో టాప్ లేపిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



(నక్కపల్లి, ప్రభాతవార్త) : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ, అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి టాప్ లేపారు. ఎన్నడూ ఊహించిన విధంగా ఈ ఏడాది అత్యుత్తమైన మార్కులను సాధించారు. మండలంలోని గొడిచర్ల ఉన్నత పాఠశాలలో చదువుతున్న సత్య ప్రశాంత్ (587) మార్కులు సాధించడంతో మండలంలోని ప్రథమ స్థానంలో కనిపించాడు. ఈ ఉత్తమ మార్కులు సాధించిన సత్య ప్రశాంతను ఎంఈఓ నరేష్ ,అదనపు ఎంఈఓ దొర, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు అభినందించారు. తల్లిదండ్రులకు ఎంఈఓ నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం విడుదలైన పదోతరగతి ఫలితాల్లో మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాలలో 892 మంది పరీక్షకు హాజరుకాగా 755 మంది ఉత్తీర్ణత సాధించి మండలానికి 85 శాతం ఉత్తీర్ణత దక్కేటట్లు చేశారు. మండలంలో మొదటి స్థానంలో 587 మార్కులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లకు చెం దిన ఎస్. సత్య ప్రశాంత్ మొట్టమొదటి స్థానంలో నిలిచారు. ఈ విద్యార్థి తండ్రి ప్రైవేటు ఉద్యో గస్తులు ,తల్లి అదే పాఠశాలలో హిందీ టీచర్‌గా పని చేస్తున్నారు. మండలములో రెండవ స్థానము సిహెచ్ రేణుకా దేవి, బాలికల ఉన్నత పాఠశాల నక్కపల్లి కేజీబీవీ, నక్కపల్లి నందు గల సిరిపల్లి సమీరా 584 మార్కులు సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవవరం 94 శాతంతో ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలోనే నిలిచింది. నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 71 శాతంతో ఫలితాలను సాధించింది మండలం మొత్తం మీద 85 ఉత్తీర్ణత పొంది గత సంవత్సరం కంటే 13 శాతం అదనముగా ప్రగతిని సాధించారు. నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన మత్స్యకారు గ్రామానికి చెందిన విద్యార్థిని తోపాటు పలువురు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడంతోపాటు పదో తరగతి పరీక్షలు హాజరైన ప్రతి విద్యార్థినిలు అయ్యారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఉషారాణితో పాటు ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, శ్రీలక్ష్మి, జయశ్రీ, వరలక్ష్మి, కేజీబీవీ ప్రిన్సిపాల్ సలీంతో పాటు పలువురు అభినందించారు.

## బుద్ధ జయంతి సందర్భంగా నేడు మాంసం దుకాణాలకు సెలవు

### జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్

విశాఖపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా శుక్రవారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలోని అన్ని మాంసం, చేపల దుకాణాలకు సెలవు ప్రకటించినట్లు జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. బుద్ధ జయంతిని పురస్కరించుకుని నగరంలోని మాంసం, చికెన్, చేపలు, రొయ్యలు తదితర దుకాణాలతో పాటు జంతు వధశాలలను కూడా పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఆ రోజు నగరంలో మాంసం మరియు చేపల విక్రయాలను పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. అందువల్ల సంబంధిత దుకాణదారులు, వ్యాపారులు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా దుకాణాలు తెరిచి మాంసం, చేపలు, రొయ్యలు విక్రయించినా లేదా జంతు వధశాలలు నిర్వహించినా జీవీఎంసీ తరఫున కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



## ఆ.. పాఠశాలలో 94 శాతం ఉత్తీర్ణత

( నక్కపల్లి, ప్రభాతవార్త): మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో చక్కటి ఫలితాలు సాధించారు . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవవరం లో ఈ సంవత్సరం 34 మంది పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. ఆ 34 మంది పదవ తరగతి పరీక్షలు వ్రాయగా 32 మంది పాసయ్యారు. 94 ఉత్తీర్ణత సాధించారు. వీరిలో చెల్లపు లోకేశ్వరి (1 వ స్థానం 561మార్కులు. గొర్ల పావని వసంత ( 2వ స్థానం) 554 మార్కులు, మునుకుర్తి ఉమాదేవి (3 వ స్థానం )542, మార్కులు సాధించగా 500 మార్కులు పైబడి 6 గురు విద్యార్థులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు అభినందించారు.



## రాజవరంలో గ్రామకంఠాన్ని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలి

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : మండలంలోని రాజవరం గ్రామంలో సర్వే నెంబర్ 82 లో ఉన్న య. 2. 08 సెంట్లు గ్రామ కంఠం భూమిని గ్రామంలోని పేదలకు ఇండ్లు స్థలాలు మంజూరు చేయాలని గజపతినగరం గ్రామానికి చెందిన కాకాడ కృష్ణ గురువారం ట్రైనీ డిప్యూటీ తహసీల్దారు కె సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. కొంత మంది వ్యక్తులు ఈ భూమిని ఆక్రమించి లే అవుట్లుగా మార్చి విక్రయించాలని ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఈ భూమిని గ్రామంలోని పేదలకు ఇండ్ల స్థలాలుగా మంజూరు చేయాలని కాకాడ కృష్ణ విజ్ఞప్తి చేశారు. అధికారులకు ఫిర్యాదు అందజేసిన వారిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ యజ్జల సత్యనారాయణ (అన్నవరం) ఉన్నారు.



## టెన్త్ ఫలితాల్లో సత్తాచాటిన మేఘసందేశ్



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలానికి చెందిన గింజాల మేఘ సందేశ్ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టెన్త్ క్లాస్ ఫలితాల్లో సత్తా చాటాడు. 600/ 597 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచి శభాష్ అనిపించాడు. మేఘ సందేశ్ ప్రస్తుతం విజయవాడ శ్రీ చైతన్య గోసాల ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్నాడు. మేఘ సందేశ్ తండ్రి గింజాల వెంకట రమణ పాయకరావుపేటలో సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబరచిన మేఘ సందేశ్ ను పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.

## దివ్యశ్రీని అభినందించిన పలువురు ఉపాధ్యాయులు

(నక్కపల్లి, ప్రభాతవార్త ) : చైతన్య కళాశాలలో పదో తరగతి చదువుతూ గురువారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో గ్రామీణ ప్రాంతమైన ఉపమాక గ్రామానికి చెందిన ఎంపీటీసీ కొలనాటి పార్వతీ ,బుజ్జి దంపతుల కుమార్తె దివ్యశ్రీ (588) మార్కులు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన దివ్యశ్రీని చైతన్య కళాశాల ఉపాధ్యాయులు అభినందించారు. వారితోపాటు మాజీ ఉప సర్పంచ్ వీసం రాజు లు తదితరులు అభినందించారు.



1skl13:1skl13.qxd 30-04-2026 23:20 Page 1



## బాధిత కుటుంబానికి 'హెల్పింగ్ హార్ట్స్' ఆర్థిక సాయం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలంలోని కొల్లిపాడు గ్రామానికి చెందిన ముద్దాడ ఎర్రయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్రయ్య ప్రస్తుతం పెరాల్సిస్ అనే వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గోవిందపురం శ్రీ రెయ్యమ్మ తల్లి యూత్ హెల్పింగ్ హార్ట్స్ సంస్థ సభ్యులు ఆ బాధిత కుటుంబానికి ఆదుకోవడానికి ముందుకొచ్చారు. ఈ మేరకు పలువురు దాతలు సహకారంతో 17వేల రూపాయలు సేకరించారు. ఇలా సేకరించిన మొత్తాన్ని బాధిత కుటుంబానికి కమిటీ సభ్యులు స్వయంగా వెళ్ళి అందజేశారు. ఈ సహాయం ఆ కుటుంబ సభ్యులకు కొంతవరకైనా సహాయపడి ధైర్యం అందిస్తుందని కమిటీ సభ్యులు ఆశా భావం వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న ఎర్రయ్య కుటుంబం కోసం తాము చెప్పగానే స్పందించి సహాయం అందించేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్క దాతకు మా గ్రూప్ తరపున పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన శ్రీకాకుళం యువకుడు దేవేంద్ర



కవిటి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : శ్రీలంక రాజధాని కొలంబోలో ఏప్రిల్ 24 నుంచి 28 వరకు జరిగిన దక్షిణాసియా గోల్ షాట్ బాల్ పోటీల్లో భారత జట్టు ఘన విజయం సాధించింది. ఈ పోటీల్లో తొత్తిడిపుట్టుగ గ్రామానికి చెందిన జెన్నీ దేవేంద్ర అద్భుత ప్రతిభ కనబరిచి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించాడు. సాధారణ కుటుంబానికి చెందిన దేవేంద్ర కష్టపడి సాధన చేసి అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకోవడం విశేషం. ఇండియా శ్రీలంక మ్యాచ్‌లో అతని ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లాకు చెందిన యువకుడు అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడం గర్వకారణమని పలువురు అభినందించారు. స్వగ్రామానికి చేరుకున్న దేవేంద్రకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా దేవేంద్ర మాట్లాడుతూ తనకు ఆర్థికంగా తోడ్పాటు అందించి, ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ప్రోత్సహించిన నియోజవర్గ దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం లేకపోతే ఈ విజయాన్ని సాధించడం సాధ్యమయ్యేది కాదని, వారికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

## శ్రీపట్టాభిరామ కళాపీఠంలో కూచిపూడి నృత్యప్రదర్శన



కవిటి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : శ్రీ పట్టాభిరామ కళా పీఠంలో సరితా నెహ్రూ తన శిష్య బృందంతో గుడివాడ నుంచి వచ్చి కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. ఆహుతులు ఆశాంతం అభినందనలు తెలియజేశారు. సరితా నెహ్రూను సత్కరించారు. కీర్తిశేషులు బెందాళం పట్టాభిరామయ్య వారసులు కామరాజు నారాయణమూర్తి దంపతులు కార్యక్రమాన్ని నిర్వహించారు. పండి తిరుపతిరావు అలాగే ఆరంగి వెంకటరావు వారిని ఘనంగా సత్కరించారు.

## చిత్తశుద్ధితో జనగణన నిర్వహించండి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : జనగణన కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని స్థానిక తహసిల్దార్ చింతలపూడి ప్రసాదరావు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో సిబ్బందికి జనగణన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ తేడాలు రాకుండా, ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ జనగణన కార్యక్రమం కోటబొమ్మాళి మండలం ఆదర్శంగా నిలిచేలా పని చేయాలన్నారు. ఎవరికి కేటాయించిన గ్రామాలు వారు ఇంటికి తిరిగి నమోదు పత్రంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని అడిగి తెలుసుకుని పూరించాలన్నారు. ఆయనతో పాటు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## కొత్తమ్మ తల్లి సన్నిధిలో అన్నదానం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో గురువారం దర్శినానికి వచ్చిన భక్తులకు ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ గురువారం జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ దర్మకర్తల మండలి అద్యక్షుడు కోరాడ గోవిందరావు, సభ్యులు మంచాల వెంకటరావు, దేవాది లక్ష్మణరావు, సుసరాపు గణపతిశర్మ, తదితరులు ఉన్నారు.

## సెలగపేటలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలంలోని సెలగపేట గ్రామంలో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కస్పా నౌపడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యధికారి డాక్టర్ జర్జాన ప్రవీణ్ కుమార్ 73మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా వెన్ను మోకాళ్ళ నొప్పులు, డయాబెటిస్, శ్వాస సమస్యలు, చర్మ రోగాలు మరియు ఇతర దీర్ఘకాలిక సమస్యలకు మందుల పంపిణీ చేసి, ఎండాకాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపుతూ ఆయుర్వేదంపై ఉన్న అపోహలు వదిలి ప్రజలకు ప్రాచీన వైద్యాన్ని మరింత చేరువ చేసే ఉద్దేశంతో ఆయుర్వేద వైద్యశిబిరం ప్రభుత్వం వారు నిర్వహిస్తున్నారు. కావున ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మరియు నిత్యం వైద్యశాలలో ఉచిత యోగ శిక్షణ వంటి సేవలు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులతో పాటు యోగ గురువులు చంద్ర శేఖర్, ఉషారాణి, ఆసుపత్రి సిబ్బంది పద్మావతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో గిరిజనుడి మృతి



సీతంపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : ఒకటో గేద్ద బ్రిడ్జి సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జంపర్ కోట గ్రామానికి చెందిన జీలకర్ర మోహన్‌రావు (60) మృతి చెందాడు. సీతంపేట ఎస్సై వై.అమ్మన్నరావు ఇచ్చిన వివరాలు మేరకు రాయికురుడి గ్రామంలో ద్విచక్ర వాహనంపై మృతుడు భార్య జీలకర్ర వరలక్ష్మీతో కలసి గ్రామ దేవత పండగలకు వెళ్లి తిరిగి వస్తుండగా సీతంపేట ఒకటో గేద్ద వద్దకు వచ్చేటప్పటికి పాలకొండ వైపు నుంచి సీతంపేట వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పిస్తుండగా అదే సమయంలో కారు ఎదురుగా ఉండడంతో దానిని తప్పించి బోయిన సమయంలో ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం తగలడంతో భార్యాభర్తలు ఇద్దరు రహదారిపై పడిపోయారు. జీలకర్ర మోహన్‌రావు తలకు బలమైన గాయం తగలడంతో సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. వరలక్ష్మికి గాయాలు తాగడంతో సీతంపేట ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స అందించగా మెరుగైన చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ వైద్యులు రిఫర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా వెంకన్న ఆలయ తృతీయ వార్షికోత్సవం



సీతంపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : టీటీడీ దేవస్థానం ఆధ్వర్యంలో సీతంపేటలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర దివ్య క్షేత్రంలో గురువారం తృతీయ వార్షికోత్సవం వేద పండితులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వామివారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఒంగోలుకు చెందిన సినీ ప్రొడ్యూసర్ కెవి సుజాత సహకారంతో స్వామివారి తృతీయ వార్షికోత్సవాన్ని అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీ ఏఈఓ జగన్మోహన చార్యులు. సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ రమేష్. ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ. రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జనగణ 2027 సర్వే

సంతకవిటి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మే 1 నుండి మే 31 వరకు ప్రజలందరూ మీ ఇండ్ల వద్దకు సర్వే గురించి సచివాలయం సిబ్బంది వచ్చినప్పుడు వారు అడిగిన సమాచారాన్ని తెలియపరచి సిబ్బందికి సహకరించవలసిందిగా సబ్జా ఆఫీసర్ తహసిల్దార్ బి.సుదర్శన్ రావు మరియు ఆర్ఐ కృపారావు తెలిపారు. సదరు సర్వే సిబ్బంది సర్వేని ఉదయం 6 గంటల నుండి 11 వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు అందుబాటులో ఇల్లు వద్దకు ఉండి సర్వేకు సహకరించవలసిందిగా కోరారు. అదేవిధంగా సర్వే సిబ్బంది వారి నుండి సమాచారం పొంది ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఖచ్చితమైన జనగణన 2027 సర్వేను పూర్తిచేసి విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ఆక్రమణలో మహారాజు చెరువు




సంతకవిటి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలం మండకురిటి గ్రామంలో మహారాజు చెరువు71 సర్వేనెంబర్ ఆక్రమణ జరిగింది. తహసిల్దార్ బి.సుదర్శన్ రావు ఆర్ఐ కృపారావు, వీఆర్ఓ చెరువు దగ్గరకు వెళ్లి గవర్నమెంట్ ల్యాండ్ బోర్డులు పాతడం జరిగింది. ప్రభుత్వం భూములు ఎవరైనా ఆక్రమించిన కఠిన చర్యలు ఉంటాయని వారు శిక్షకు అర్హులని సూచించారు.

## టెన్త్‌లో మెరిట్ విద్యార్థులకు అభినందన సభ



సంతబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు గురువారం అభినందన సమావేశం నిర్వహించారు. ఈ విద్యార్థులకు శుభాభినందనలు తెలుపుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న, ఉపాధ్యాయులు విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఈ సంవత్సరం 77మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 71 మంది 92 శాతంతో ఉత్తీర్ణత సాధించారని, మద్దెల రమ్య 581 మార్కులు సాధించి మండలంలో అత్యధిక మార్కులు సాధిం చిన వారిలో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, అన్నాజీ, శారదాంబ, లక్ష్మీనారా యణ, మురళీధర రాజు, రాము, శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మన్నాయుడు, కొర్లాపు శ్రీనివాసరావు, లక్ష్మణ మూర్తి, నారాయణరావు డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు సిఆర్పీ గిరి పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో 86 శాతం ఉత్తీర్ణత



ఇచ్ఛాపురం,ఏప్రిల్ 30, ప్రభాతవార్త : 10వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో మండలం, మున్సిపాలిటీ మొత్తం 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు సూర్యారావు, విశ్వనాధం చెప్పారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని నందిని మహర్ణ 590 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. 1248 మంది పరీక్షలకు హాజరు కాగా 1074 మంది ఉత్తీర్ణత సాధించారని 174 మంది ఫెయిల్ కాగా 500 పైబడి మార్కులు సాధించినవారు 200 మంది ఉన్నారని చెప్పారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని సిందిరి దీక్ష 588 మార్కులు, కె.శాసనాం విద్యార్థిని కె.స్నేహ 584 మార్కులు, ఈదుపురం కంద్రవార్డు విద్యార్థి జాదబో బెహరా 555 మార్కులు, బూర్జపాడు విద్యార్థి టి.వైష్ణవి 524, కస్తూర్బా విద్యార్థిని గాయత్రి 545, లొద్దపుట్టి నుంచి కె.జానకమ్మ 511, మోడల్ స్కూల్ విద్యార్థి దీపక్‌కుమార్ 565, ధర్మపురం నుంచి దల్లి కార్తీక్ 564, కొలిగాం నుంచి మిక్కి బెహరా 580, భిర్లంగి నుంచి యాసిని శెట్టి 560, ఈదుపురం దువ్వు చిన్ను 573, డొంకూరు దున్న గాయత్రి 577, పురుషోత్తపురం బి.రుక్మిణి 549, రత్తకన్న జి.నరేంద్ర 573, మండపల్లి నందిని బెహరా 550 మార్కులు సాధించినట్లు తెలిపారు.

## గ్రంథాలయంలో భగవద్గీత శ్లోకాల పఠనం



పాతపట్నం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : స్థానిక శాఖాగ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరం ఆధ్యాత్మిక శోభతో అలరారింది. వేసవి సెలవులను పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో భాగంగా గురువారం భగవద్గీత శ్లోకాల పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి డి సాయమ్మ, సచివాలయ ఉద్యోగిని రూపావతి, లైబ్రెరీ అసిస్టెంట్ సోమేశ్వరరావులు పాల్గొని విద్యార్థులకు భగవద్గీత విశిష్టతను వివరించారు. చిన్నతనం నుండే భగవద్గీత వంటి పవిత్ర గ్రంథాలను అధ్యయనం చేయడం వల్ల పిల్లల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత మరియు నైతిక విలువలు పెరుగుతాయని వారు పేర్కొన్నారు. శిక్షణా శిబిరానికి హాజరైన విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా శ్లోకాలను ఆలపించారు.

## పూర్తిస్థాయిలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలి : రెడ్డి శాంతి



పాతపట్నం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో గురువారం వైకాపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం మరియు రాబోయే కార్యక్రమాలపై నాయకులకు ఆమె దిశానిర్దేశం చేశారు. గ్రామీణ స్థాయి కమిటీలలో పెండింగ్‌లో ఉన్న సభ్యుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల వివరాలను త్వరితగతిన సరిచూసి, వెరిఫికేషన్ ప్రక్రియను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటూ, ప్రతి కార్యకర్తను భాగస్వామిని చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీల్లో పెండింగ్‌లో ఉన్న సభ్యులను నమోదు, వెరిఫికేషన్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదిలో సత్తా చాటిన విద్యార్థులు



ఆమదాలవలస, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : 10వ తరగతి ఫలితాలు గురువారం ఉదయం విడుదలైన సందర్భంగా పట్టణ, మండలంలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 98శాతంతో ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారు. స్థానిక శ్రీవాణి విద్యానికేతన్ హైస్కూల్ శతశాతం ఫలితాలతో విజయకేతనం ఎగరవేసినట్లు సంస్థ డైరెక్టర్ బలివాడ వెంకటేశ్వర్లు తెలిపారు. 10వ తరగతిలో 26 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 26 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని కరెస్పాండెంట్ బలివాడ నారాయణమూర్తి తెలిపారు. కే.సాయి సుశాంత్ 600 మార్కులకు గాను 579 మార్కులతో అగ్రసేనులో నిలిచారని తెలిపారు. 18 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా సరుబుజ్జిలి మండలం రొట్టవలసలో ఉన్న కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుతున్న 33 విద్యార్థులకు గాను 21 మంది విద్యార్థులు 500 కు పైబడి మార్కులు సాధించారని స్కూల్ డైరెక్టర్ బెవర హరి నారాయణ తెలిపారు. గొల్లంగి భావన 600 మార్పులకు గాను 589 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## 195 గ్రామాల్లో దోమల నివారణకు ఐఆర్ఎస్ పిచికారీ

సీతంపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలం దోనుబాయి, మర్రిపాడు, కూసిమి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న 195 గ్రామాల్లో దోమలు నివారణకు మొదటి విడత మే 2 నుంచి 15తేదీ వరకు ఐఆర్ఎస్ పిచికారి చేయడం జరుగుతుందని మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు.

## పది ఫలితాల్లో అమరజ్యోతి పాఠశాల విద్యార్థుల విజయభేరి



పాతపట్నం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా గురువారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక అమరజ్యోతి పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి పి.కారుణ్య పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలవగా, ఇప్పిలి జాహ్నవి 589 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, వండాన గగన్ కుమార్ 585 మార్కులు సాధించి తృతీయ స్థానం, ఇప్పిలి హితేష్ 572 మార్కులతో నాల్గోవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సోమేశ్వరావు మాట్లాడుతూ తమ పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన 87 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారని, మండలంలోనే 100శాతం ఫలితాలు సాధించిన పాఠశాలగా అమరజ్యోతి నిలిచిందన్నారు. మొత్తం విద్యార్థులలో 40 మందికి పైగా 500 కంటే ఎక్కువ మార్కులు సాధించడం విశేషమన్నారు. విద్యార్థుల ఈ అద్భుత విజయానికి గాను ప్రిన్సిపాల్ సోమేశ్వరావు, వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీకృష్ణ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.౧

## పది ఫలితాల్లో తలవరం హైస్కూల్ ప్రథమం



వీరఘట్టం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తలవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి బి.తరుణికి 591 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాదించింది. అలాగే మండల కేంద్రం వీరఘట్టంలోని శ్రీ గాయత్రి స్కూల్ విద్యార్థి ఆర్.అంజలి 585 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలబడింది. అలాగే మహర్షి హైస్కూల్ విద్యార్థి పి.భార్గవికి 584, తెట్టంగి హైస్కూల్‌కి చెందిన కె.జ్యోత్స్నకు 581, బిటివాడ హైస్కూల్‌కు చెందిన కె.విజయకు 578, నీలానగరం హైస్కూల్‌కు చెందిన కె.హరి వెంకట సాయి వరప్రసాద్‌కు 577, ప్రగతి హైస్కూల్‌కి చెందిన ఎ.గాయత్రికి 575, నర్సిపురం గోర హైస్కూల్‌కు చెందిన జి.హర్షితకు 570 మార్కులు సాధించి మండలంలో టాపర్లుగా నిలిచారు. మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలలో వీరఘట్టం జిల్లా పరిషత్ హై స్కూల్ తప్ప మిగిలిన 11 పాఠశాలలో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఆరు ప్రైవేట్ పాఠశాలల్లో 5 పాఠశాలలో శతశాతం సాధించగా, ఆర్.సి ఎం. పాఠశాలలో మాత్రం 95.71 శాతం ఉత్తీర్ణత సాధించింది.

## శభాష్ వరప్రసన్న



కవిటి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : శభాష్ వరప్రసన్న అంటూ ఎంఈఓ ధనుంజయ మజ్జి అన్నారు. గురువారం వెలువడిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలంలో అత్యధిక మార్కుల సాధించిన బాలక కాత్యాయని వరప్రసన్న 591 మార్కులు సాధించి అజేయంగా నిలిచింది. కవిటి మండలంలో పలు పాఠశాలల విద్యార్థులు అత్యధిక మార్పులు సంపాదించి మండలానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన వైనం పట్ల ఆయన స్పందించారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బాల క కాత్యాయిని వరప్రసన్న 600 మార్కులు గాను 591 మార్పు సాధించగా బెలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూజిత సాహూ 586 మార్కులు, మాణిక్యపురం జిల్లా పాఠశాలకు చెందిన సంతోష్ సాహు, కుసిబాసాహు 585 మార్కులు అలానే ముత్యాలపేట జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పిరియా మురహరి 585 మార్కులు సహలాలపుట్టుగకు చెందిన సుధశ్రీ 583 మార్కులు, కిషోర్ 583 మార్కులు సాధించి విజేతగా నిలిచారు.

# శ్రీకాకుళం వార్త



## టెన్త్ ఫలితాల్లో జిల్లా ఫస్ట్ సాధించిన సాధ్విక



సంతకవిటి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : చినయ్యపేట గ్రామంలో నివసిస్తున్న గొర్లి మండలనాయుడు లక్ష్మి కుమార్తె సాద్విక మందరాడ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదో తరగతి చదువుతూ 594 మార్కులతో జిల్లా ఫస్ట్ స్థానంలో నిలిచింది. ఈ విద్యార్థినికి తల్లిదండ్రులు కర్ణాటకలో బొంతలు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అటు కార్పొరేట్ స్కూల్లో చదివే విద్యార్థులకు ఇది ప్రభుత్వ పాఠశాలకు నమ్మకం కలిగించేలా ఒక మట్టిలో మాణిక్యం, నీ స్ఫూర్తిని అందరు విద్యార్థులు తీసుకుని రాబోయే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలను తీసుకు రావడానికి మరింత ఉత్తేజంగా చదవడానికి విద్యార్థులకు మరియు మన పాఠశాల ఉపాధ్యాయులకు రెట్టింపు ఉత్సాహంతో పని చేయుటకు సిద్ధంగా ఉన్నారు. అలాగే ముదురు శంకర్ పేట గ్రామానికి చెందిన చిన్నారావు శ్యామల కుమార్తె పావనికి 586 మార్కులు వచ్చాయి. ఈ విద్యార్థిని రాజాం సెంటెన్స్ స్కూల్లో సెకండ్ ర్యాంకు సాధించడం జరిగింది. అలాగే శేషాద్రిపురం సంతోష్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు బి.మానస 588 మార్కులు సౌమ్య ప్రియదర్శిని 586 మార్కులు సాధించారు.

## పదిలో సత్తా చాటిన సంతబొమ్మాళి మండల విద్యార్థులు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పదోతరగతి పరీక్ష ఫలితాలలో మండలంలో పలువురు విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మండలంలోని 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు బోరుభద్రలోని ఒక ప్రైవేట్ పాఠశాలతో కలిపి 643 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో 568 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలలో సంతబొమ్మాళి ఎంజెపి పాఠశాలకు చెందిన శివ హరీష్ అంజంగి 591/600మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచాడు. అలాగే అదే పాఠశాల నుంచి తమ్మినేని సాయికుమార్ 588/600 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలవగా దండుగోపాలపురం ఉన్నత పాఠశాల విద్యార్థిని మద్దెల రమ్య 581/600 మార్కులు సాధించి మండలంలో మూడో స్థానం కైవసం చేసుకుంది. అలాగే ఎంజేపీ పాఠశాలకు చెందిన పందిరి చిరంజీవి 580/600మార్కులు సాధించి మండలంలో నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ ఏడాది మండలంలోని వడ్డీవాడ పాఠశాలలో 12మంది పరీక్షలు రాయగా 12మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే వివేకానంద ప్రైవేట్ పాఠశాలలో కూడా 8మంది పరీక్షలు రాయగా 8మంది ఉత్తర్ణత సాధించారు. సంతబొమ్మాళి ఎం జె పి స్కూల్ లో 39మందికి 38 మంది ఉత్తీర్ణత సాధించగా, నౌపడ పాఠశాలలో 106మంది విద్యార్థులకు 101 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత ఉన్నత పాఠశాలలో 131మంది పరీక్షలు రాయగా 101 మంది ఉత్తీర్ణత సాధించి ఫలితాల్లో వెనకబడింది. గత ఏడాదో పోల్చి చూస్తే ఈ ఏడాది ఈ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గిపోయింది. గత ఏడాది మండలం టాపర్లు ఈ పాఠశాల నుంచే ఎంపిక కావడం విశేషం. ఇక పోతే మండలంలో జగన్నాథపురం పాఠశాల నుంచి 12మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 8మంది ఉత్తీర్ణత సాధించి మండలంలో అత్యల్పంగా 66 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

## పదిలో సత్తా చాటిన విద్యార్థులు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో మండలంలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 98శాతంతో ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారు. స్థానిక శ్రీ నలంద పాఠశాలకు చెందిన మంచాల గ్రీహిత 593/600లు మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో, జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచింది. అమెకు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అలాగే స్థానిక మహాత్మగాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలకు చెందిన డి.హేమంత్ 587/600లు మార్కులు సాధించి ద్వితీయ స్థానం, మండలం కురుడు ప్రభుత్వ పాఠశాలకు చెందిన జోగు గౌతమి 586/600లు, స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన సింహాద్రి పావని 586/600లు సాధించి ద్వితీయ స్థానం, కస్తూరిభా గాంధీ పాఠశాలకు చెందిన నక్క లావణ్య 585/600 మార్కులు సాధించి తృతీయ స్థానం సాందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి డబ్బీరు గోవిందరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## జలమూరు విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణత

జలుమూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మండలంలోని 2025-26 విద్యా సంవత్సరంనకు ఎస్ఎస్‌సి ఫలితాలలో మండల స్థాయిలో 93శాతం ఫలితాలు సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల స్థాయిలో అత్యధిక మార్కులను జడ్పీహెచ్ఎస్ యలమంచిలి స్కూలుకు చెందిన విద్యార్థి సిహెచ్ యశ్వంత్ 589/600 మార్కులను కైవసం చేసుకున్నారు. అదే పాఠశాల 100శాతం ఫలితాలను సాధించింది. ఏపీ మోడల్ స్కూల్ కరవంజి విద్యార్థినిలు చిన్నాల ఝాన్సీ, మెరుగు యమునాకు 588/600, జడ్పీహెచ్ఎస్ రామకృష్ణాపురం విద్యార్థి రేగాన శ్రీవల్లి 573/600 మార్కులను సాధించారు. జడ్.పి.హెచ్.ఎస్, కరవంజి స్కూలుకు ఎస్ సువర్ణ 565, జడ్పీహెచ్ఎస్ లింగాలపాడు సిహెచ్ సుధీర్ కు 570(100% ఫలితాలు), కేజీబీవీ జలుమూరు విద్యాసంస్థకు 566/600(92.5% ఫలితాలు), జడ్పీహెచ్ఎస్ పెద్ద దుగాం విద్యార్థిని వై ఉషా రాణి580/600, జడ్పీహెచ్ఎస్ లింగాలవలస పి రాఘవేంద్ర 527, జడ్పీహెచ్ఎస్ అచ్యుతాపురం వై కిరణ్కు 557, జడ్.పి.హెచ్.ఎస్ పోగోడుకు 100శాతం రిజల్ట్‌తో పాటు ఎన్.వాసుదేవరావుకు 561, జడ్పీహెచ్ఎస్ అల్లాడ విద్యార్థిని అక్షయకు 578, జడ్.పి.హెచ్.ఎస్ శ్రీముఖలింగం స్కూలు విద్యార్థిని భాగ్యశ్రీ 582/100 మార్కులను స్కూలు ప్రథమ ర్యాంకులను సాధించినందుకు ఆయా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు, ఏ.యశోద, ఎన్ కోటి బాబు, జే.రాజశేఖర్, ఎన్.గణపతిరావు, రఘు మాస్టారు, ప్రభాకరరావుతో పాటు మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్ ప్రసాదరావు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పది ఫలితాల్లో కొండములగాం మోడల్ స్కూల్ ప్రభంజనం



రణస్థలం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక రణస్థలం కొండములగాం మోడల్ స్కూల్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. 98మంది విద్యార్థులు పరీక్షకు హాజరైన 98మంది ఉత్తీర్ణత సాధించారు. 600మార్కులకు గాను నాశిక రమ్యశ్రీ 593/600, వానపల్లి గాయత్రి 587/600, నడుపూరు సాగర్ 583/600, చీకటి లలిత 579/600, దున్న సుచరిత 578/600, కరిమజ్జి పవన్ కుమార్ 578/600, మార్కులు సాధించారు. శతశాతం ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని ఉపాధ్యాయులందరికి ఆర్.జె.డి. విజయభాస్కర్, జిల్లా విద్యా శాఖాధికారి రవికుమార్, డిప్యూటీ డిఇఓ విజయలక్ష్మి, రణస్థలం ఎం ఇ ఓ త్రినాథరావు అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్ అభినందించారు.

## శాంతినికేతన్ స్కూల్ విజయకేతనం



రణస్థలం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక శాంతినికేతన్ స్కూల్‌లో విజయ దుందుభి మోగించారు. పరీక్షకు హాజరైన 18మంది ఉత్తీర్ణత సాధించారు. 600మార్కులకు గాను కె.మణికంఠ 583/600, కె.లహరిక 564/600, ఎస్.దుర్గ ప్రసాద్ 542/600, కె.శ్రీశాంత్ 540/600, బి.భానుతేజ 523/600 మార్కులు సాధించారు. శత శాతం ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ప్రసంసనీయమని స్కూల్ డైరెక్టర్ యమాల తవిటయ్య (వైటి సార్) ఉపాధ్యాయులందరికి అభినందనలు తెలిపారు. చక్కని ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయన శుభాశీస్సులు అందించారు.



# ఎండకి రంగు మారితే..



వేడి దంచేస్తోంది కదా! రోజూ కొద్దిసేపు అలా బయటికి వెళ్లొచ్చినా చాలు. చర్మం రంగు మారిపోతుంది. ట్యాన్ పట్టేసిందని తెగ తిట్టేసుకుంటాం. కానీ చర్మ కణాలను యూవి కిరణాల బారి నుంచి రక్షించే ప్రక్రియే ఇది. ఎంత మంచిదైనా చర్మం భిన్న రంగుల్లో కనిపిస్తోంటే ఏం బాగుంటుంది? ట్యాన్‌ని తేలిగ్గా పోగొట్టుకునే ఈ చిట్కాలను పాటిస్తే సరి. బంగాళదుంపను సన్నని చక్రాలుగా కోసి, సమస్య ఉన్నచోట రుద్దండి. దీనిలోని క్యాటకోలేజ్ అనే ఎంజైమ్ ట్యాన్‌ను తగ్గిస్తే.. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. ఫైనాపిల్ ముక్కను తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. దానికి చెంచా తేనె కలిపి, ట్యాన్ ఉన్న ప్రదేశంలో పూతలా వేయండి. ఇరవై నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు. దీనిలోని ఎ,సి విటమిన్లు దెబ్బతిన్న చర్మకణాలను పునరుత్తేజం చేస్తాయి. బ్రోమెలైన్, యాంటీ ఆక్సి డెంట్లు చర్మం తిరిగి నిగారించేలా చేస్తాయి. స్ట్రాబెర్రీలో ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్లు ఉంటాయి. వీటిని తాజా క్రీమ్‌తో కలిపి, మెత్తగా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, 20 నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు రంగు మెరుగవడమే కాదు, చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది. కలబందలోని విటమిన్ ఇ కూడా ట్యాన్‌ను దూరం చేసేదే. దీని గుజ్జును చర్మానికి పట్టించండి. ఎండ వేడి నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది. ట్యానే కాదు, ఎండ కారణంగా ఏర్పడే ఎర్రదనం, అలర్జీలకూ ఇది మెరుగైన ఔషధం.

# బేబీ హెయిర్ ఉంటే !



పెళ్లిళ్లు, మెహందీ, సంగీత్ అంటూ వేడుకలు జరుగుతూనే ఉంటున్నాయి కదా! అందంగా కనిపించ డానికి రకరకాల హెయిర్ స్టైల్స్ వేస్తుంటాం. కానీ బేబీ హెయిర్ ఉంటే మాత్రం మాటిమాటికీ జుట్టు చెదిరి ఇబ్బంది పెడుతుంది. ఇది కనిపించకుండా అందంగా దాచేద్దామిలా.. నచ్చిన హెయిర్‌స్టైల్ వేసుకున్నాక పాత టూత్‌బ్రష్ లేదా మస్కారా బ్రష్ తీసుకుని చిన్నచిన్న వెంట్రుకలు కనిపించే చోట వీటిని ఉపయోగించి నెమ్మదిగా దువ్వితే అవి లోపలికి వెళ్లి పోతాయి. దువ్వే ముందు బ్రష్‌ని తడిపితే మీ పని ఇంకా తేలిక అవుతుంది. వాతావరణ కాలుష్యం, ఎండ వంటి వాటివల్ల జుట్టు పొడిగా మారి ఇబ్బంది పెడుతుంది. దీనికి తోడు తలస్నానం చేసిన వెంటనే హెయిర్ డ్రైయర్లు పెడుతుంటాం. వీటివల్ల కూడా జుట్టు పొడిగా అయ్యి బేబీ హెయిర్ ముందు కొస్తుంది. ఇలాకాకుండా ఉండాలంటే గాఢత తక్కువ ఉండే హెయిర్‌స్ప్రేలు, కొబ్బరినూనె, జిడ్డుతక్కువ నూనెలను ఎంపిక చేసుకోవాలి. హెయిర్ డ్రైయర్‌ను ఉపయోగిస్తే తక్కువ ఉష్ణోగ్రత వద్ద పెట్టి చేసుకోవాలి. ఈ జాగ్రత్తలన్నీ పాటించలేం మావల్ల కాదంటారా.. తలను పట్టి ఉండే హెయిర్ క్లిప్‌లు, బ్యాండ్లు, మిస్సీ బన్, మిస్సీ పోని వంటి కొత్తరకం హెయిర్‌స్టైల్స్‌ను ఎంచుకోండి. బేబీ హెయిర్ విసిగించదు.

# ఈ కాలంలో దుమ్ము బాధ పోవాలంటే..



ఈ వేసవిలో పొడి వాతావరణం వల్ల ఇంట్లో దుమ్ము చేరడం సహజం. రోజూ శుభ్రం చేసినప్పటికీ ఆయా వస్తువులపై, ఇంటి మూలల్లో కంటికి కనిపించని దుమ్ము కణాలు ఉండిపోతాయి. అలాగని ప్రతి వస్తువునూ తుడిచే సమయం, ఓపిక రోజూ ఉండకపోవచ్చు. అందుకే కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే ఈ కాలంలో ఇంట్లో దుమ్ము బెడదను తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు అవేంటో తెలుసుకుందాం..

ఇంటిని శుభ్రం చేయడానికి చాలామంది చీపురును వాడుతుంటారు. అయితే దీనివల్ల మన కంటికి కనిపించని దుమ్ము కణాలు నేల పైనే ఉండిపోతాయి. అదే వ్యాక్యూమ్ క్లీనర్‌ని ఉపయోగిస్తే ఇంటి మాలమూలల నుంచి దుమ్మును తొలగించవ్చు. రోజూ పొడి వ్యాక్యూమ్ క్లీనర్స్‌తో శుభ్రం చేస్తూనే.. వారానికోసారి లేదా రెండుసార్లు తగి వ్యాక్యూమ్ క్లీనర్‌తో క్లీన్ చేస్తే ఫలితం ఉంటుంది. చెప్పులు, షూస్.. వంటివి బయటి నుంచి ఎక్కువ దుమ్మును మోసుకొస్తాయి. కాబట్టి వాటిని ఇంట్లో దాకా తీసుకు రాకుండా.. బయటే వదిలేయాలి. అలాగే ముఖద్వారం లోపలే కాకుండా.. బయట కూడా ఒక మృదువైన ఫ్యాబ్రిక్‌తో తయారుచేసిన డోర్‌మ్యాట్ వేస్తే.. మన పాదాలపై ఉన్న కంటికి కనిపించని దుమ్మును అది ఆకర్షిస్తుంది. తద్వారా ఇంట్లోకి దుమ్ము చేరకుండా జాగ్రత్త పడచ్చు. కొంతమందికి ఇంట్లో కూడా చెప్పులు వేసుకునే అలవాటుంటుంది. అయితే వాటిని బయటికి తీసుకెళ్లకుండా ఇంట్లోనే వాడుకోవాలి. అలాగే ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేసుకోవడమూ ముఖ్యమే. ఈ కాలంలో సన్నటి దుమ్ము రేణువులు బెడ్‌షీట్స్, సోఫా కవర్స్, కర్టెన్లపై చేరుతుంటాయి. అందుకే వాటిని కాస్త గట్టిగా దులిపితే దుమ్ము లేవడం గమనిస్తుంటాం. అందుకే వీటిని వారానికోసారి మార్చి శుభ్రం చేయడం మంచిది. బయటి నుంచి వచ్చే దుమ్ము వల్ల కిటికీ గ్రిల్స్/బ్లైండ్స్ త్వరగా మురికిగా మారతాయి. ఇలాంటప్పుడు డిజర్జెంట్ నీళ్ల లేదా నీళ్లలో ముంచి పిండిన సాక్స్‌తో వాటిని శుభ్రం చేస్తే.. ఇంట్లో దుమ్ము బెడద ఉండదు. ఇల్లు కూడా నీట్‌గా కనిపిస్తుంది.



సాక్స్‌కు ప్రత్యామ్నాయంగా విభిన్న లేయర్లతో కూడాన బ్లైండ్ క్లీనర్స్ కూడా ప్రస్తుతం మార్కెట్లో దొరుకు తున్నాయి. డోర్‌మ్యాట్స్, కార్పెట్స్‌లో కంటికి కనిపించని దుమ్ము ఎక్కువగా చేరుతుంది. వాటిని వ్యాక్యూమ్ క్లీనర్‌తో తరచూ శుభ్రం చేస్తూనే.. వారం లేదా పదిహేను రోజులకోసారి మార్చి శుభ్రం చేయడం మంచిది. ఇంట్లో కొన్ని రకాల సామగ్రిపై పేరుకున్న దుమ్మును తొలగించాలంటే పెద్ద పనిలా అనిపిస్తుంటుంది. శరీరం బద్ధకిస్తుంది. ఇలాంటప్పుడు 'లింట్ రోలర్' ఉపయోగిస్తే పని సులభంగా పూర్తి అవుతుంది. పేరుకు తగ్గట్లే రోలర్‌లా ఉండే దీంతో ఆయా వస్తువుల ఉపరితలంపై రోల్ చేస్తే చాలు. వాటిపై ఉన్న దుమ్మును కూడా ఇది ఆకర్షించుకొని వాటిని మెరిపిస్తుంది. ఇంట్లో షెల్పులు/అరల్లో ఎక్కువగా దుమ్ము చేరుతుంటుంది. పైగా ఆ దుమ్ము ఓ పట్టాన వదలదు కూడా! ఇలాంటప్పుడు మృదువుగా ఉండే క్లీనింగ్ డస్టర్‌ని ఉపయోగిస్తే పని సులువవుతుంది. పెంపుడు జంతువుల చర్మంపై ఉండే వెంట్రుకల వల్ల కూడా ఇంట్లోకి దుమ్ము చేరుతుంది. అలా జరగకూడదంటే. వాటికి రోజూ స్నానం చేయించడం, అవి తిరిగే, పడుకునే ప్రదేశాల్ని నీట్‌గా ఉంచడం మంచిది. తద్వారా వాటి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.



ఇష్టంతోనో లేదంటే గృహాలంకరణలో భాగంగానో.. ఈ మధ్య చాలామంది ఇంట్లో వివిధ రకాల ఇండోర్ మొక్కల్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. అయితే వీటిలో కొన్ని దుమ్మును శోషిస్తాయంటున్నారు నిపుణులు. కలబంద, స్నేక్ ప్లాంట్, బోస్టన్ ఫెర్న్, పీస్ లిల్లీ, రబ్బర్ ప్లాంట్.. వంటివి అందులో కొన్ని! వీటిని ఇంట్లో ఏర్పాటుచేసుకుంటే ఇటు అలంకరణ వస్తువుగా అందాన్నిస్తుంది. అటు ఇంట్లో దుమ్ము లేకుండా ఉంటుంది.

# జగన్మాత



ఎవరే దృష్టితో ఆరాధిస్తే వార్ని ఆయా రూపంతో అనుగ్రహిస్తోంది జగన్మాత! ఎవరే విధంగా పూజిస్తూ ఆయా లీలతో వరాన్ని ప్రసాదిస్తోంది జగజ్జనని,. ఆ జగన్మాత తత్త్వం తెలిసికొనుట సామాన్యమా? నిష్కల్మషమైన భక్తితో ఆరాధిస్తేనే శక్తిస్వరూపిణియైన ఆ జగన్మాత సులభ సాధ్యమవుతుదని శ్రీ శంకర భగవత్పాదులు చెప్పారు. మానవుని లో ఒక చైతన్యశక్తిని కల్గించా ఆధ్యాత్మిక సాధనతో జీవితాన్ని మలుపుత్రిప్పి, చెడును తొలగించి మంచి వెలిగించే విధికి శక్తిని స్తవము చేయుట తొలిమెట్టు, ఆ తల్లిని స్తవము చేసిన రీతి శంకర భగవత్పాదుల వారు తప్ప మరొకరు కన్పించరు. సృష్టి, స్థితి లయకారులకు చైతన్యాన్ని స్ఫూర్తిని కల్గించే ఆమె (జగన్మాత) శక్తి స్వరూపిణి, సకల శక్తులకు మూలశక్తి, అదే పరాదేవత పరాశక్తి. ఈ జగత్తు శక్తి మయమైనది. ఏ శక్తియొక్క కలయిక లేనిదే శివుడైనా కదలలేడో అదియే పరాశక్తి, సృజనశక్తి బ్రహ్మ అయితే పాలనాశక్తి విష్ణువు లయశక్తి శివుడై నారు. ఇవన్నీదేవి పరాశక్తి రూపాలే! సర్వ ప్రపంచానికి కారణభూతురాలైన శక్తి స్వరూపమైన జగన్మాత్మను పూజిస్తే సకల దుఃఖాల తొలగి శాంతి కలుగుతుందని మన భారతీయుల ప్రగాఢ విశ్వాసము.

# పప్పులకు పురుగు పడుతుందా..



ఇంట్లో సరకులు నిండుకుంటా యని ఒకేసారి ఎక్కువ మొత్తంలో బియ్యం, పప్పు ధాన్యాలు కొనేస్తుంటాం. అవి పాడవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటుంటాం. అయినా ఫలితం ఉండదు. ఇక ఇలా జరగకుండా కొన్ని చిట్కాలు... ఎక్కువ మొత్తంలో పప్పు ధాన్యాలు నిల్వ చేయాలనుకుంటే, డబ్బా అడుగు భాగంలో కొన్ని ఎండిన వేప ఆకులను వేసి పప్పులను నింపండి. వేప క్రిమినాశిని కాబట్టి పప్పులు పురుగు పట్టవు. పప్పు నిల్వ చేసే డబ్బాల్లో మూడు నాలుగు ఎండు మిరపకాయలు వేస్తే పురుగులు చేరవు. పప్పులు పురుగు పట్టకుండా ఉండాలంటే.. ఐదారు పొట్టు తీయని వెల్లుల్లి రెబ్బలను ఆ సీసాల్లో వేయండి. వాటిని ఎండిపోయే వరకూ ఉంచి.. తరవాత బయటకు తీసేసి కొత్తవి ఉంచండి. అయిదారు లవంగాలను పప్పుల డబ్బాలో పెట్టి.. గాలి తగలకుండా మూత బిగిస్తే సరి.

# ఏకాగ్రతను పెంచే బంతాట

కాలక్షేపం అంటూ ఫోన్లూ, ట్యాబ్‌లకు అతుక్కుపోతోన్న పిల్లల మనసు మళ్లించాలంటే ఆరుబయట ఆడించే ఆటే సరైన మార్గం. ఇవి వారికి శారీరక శ్రమను అందించడమే కాదు, మెదడునీ చురుగ్గా ఉంచుతాయి. అలాంటిదే ఈ బ్యాలెన్సింగ్ బాల్ గేమ్. దీనికోసం మీరు చేయాల్సిందల్లా.. ముందు ఒక లక్ష్యం ఏర్పాటు చేయాలి. దానికి ఐదు మీటర్ల దూరం వరకూ కాస్త ఎడం ఇచ్చి సమాంతరంగా రెండు గీతలు గీయాలి. ఇద్దరు చిన్నారుల్ని లక్ష్యానికి మరోవైపు లైన్ చివర నిలబెట్టాలి. వారి చేతికి ఒకేలాంటి కర్రలిచ్చి ఇద్దరినీ పట్టుకోమనాలి. ఇప్పుడు వాటిపై ఓ బంతిని పెడితే, కింద గీత దాటకుండా ఆ బాల్ కింద పడకుండా ఇద్దరూ బ్యాలెన్స్ చేసుకుంటూ లక్ష్యాన్ని చేరుకోవాలి. ఈ ఆట ఏకాగ్రతను పెంచడంతో పాటు, ఇతరులతో సులువుగా కోఆర్డినేట్ చేసుకునే సామర్థ్యాన్ని పెంచుతుంది.



# 'లెనిన్' జూన్ 26న విడుదల



'లెనిన్' జూన్ 26న విడుదల

యంగ్ అండ్ డైనమిక్ యాక్టర్ అఖిల్ అక్కినేని నెక్స్ట్ మూవీ 'లెనిన్' సినిమా నుంచి ఇప్పటి వరకు 'వారెవా వారెవా..' , 'ఎట్టా ఎట్టా..' అనే రెండు సాంగ్స్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ రెండు చార్ట్‌బస్టర్ సాంగ్స్ మంచి హైప్‌ను క్రియేట్ చేశాయి. మ్యూజికల్ సెన్సేషనల్ తమన్ సంగీత సారథ్యంలో విడుదలైన ఈ పాటలు అందరి దృష్టిని ఆకర్షించి సినిమాపై పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇటీవల కింగ్ నాగార్జున.. లెనిన్ మూవీ ఫస్ట్ కాపీని చూసి సినిమా అవుట్‌పుట్‌తో పాటు టీమ్ పనితీరుపై చాలా ఇంప్రెస్ అయ్యారు. అంతే కాకుండా, నిన్న సినిమా చూశానని, ఎంతో నచ్చిందని తన ఎక్స్ అకౌంట్ (ట్విట్టర్)లో ట్వీట్ ద్వారా తెలియ జేశారు. ఈ సినిమాతో జూన్ 26న థియేటర్లలో ప్రేక్షకులు 'కొత్త అఖిల్'ను చూడబోతున్నారనే కూడా ఆయన హామీ ఇచ్చారు. నిన్న రాత్రి మా లెనిన్ సినిమా ఫస్ట్ కట్ చూసాను. నమ్మకంతో, గర్వంతో చెబుతున్నాను.. జూన్ 26న మీరు ఒక కొత్త అఖిల్‌ను చూడబోతున్నారు. ఆ తేదీని గుర్తుంచుకోండి. ' లెనిన్' సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా బలమైన భావోద్వేగాలు, ఆకట్టుకునే కథతో పూర్తి ఎంటర్టైనర్‌గా రూపుదిద్దు కుంటోంది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ఈ చిత్రం జూన్ 26న థియేటర్లలో విడుదల కానుంది. ప్రేక్షకులకు మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా మేకర్స్ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు.

## తెర

# 'భోగి' చిత్రం ఫస్ట్ లుక్ రిలీజ్



చార్మింగ్ స్టార్ శర్వా, మాస్ మేవరిక్ సంపత్ నందితో కలిసి చేస్తున్న భారీ పాన్‌ఇండియా పీరియడ్ యాక్షన్ సాగా 'భోగి'. ప్రతిష్టాత్మక శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. శర్వా కెరీర్‌లో అత్యంత భారీ స్థాయి ప్రాజెక్టుల లో ఒకటిగా రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే ఆకట్టుకునే ఫస్ట్‌లుక్ పోస్టర్, శర్వా పుట్టినరోజు ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. వీటికి అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా మేకర్స్ అనుపమ పరమేశ్వరన్ పాత్రను పరిచయం చేస్తూరు 'కందుల సులోచనరాణి'గా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో అనుపమ పల్లెటూరి యువతిగా సహజసిద్ధమైన లుక్‌లో కనిపిస్తుంది. మోదుగ ఆకులు తో ఆకుపళ్లెం తయారు చేస్తూ జీవనం సాగించే సులోచన పాత్రలో అనుపమ పూర్తిగా లీనమయ్యారు. ప్రకృతితో ముడిపడి ఉన్న ఈ పాత్రలో ఆమె సహజత్వం, ధైర్యం, బలం ప్రతిబింబి స్తున్నాయి. ఇప్పటికే రాజమహేంద్రవరం, రంపచోడవరం, మారేడుమిల్లి అడవుల్లో హైఇంటెన్సిటీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించారు. త్వరలో హైదరాబాద్ పరిసరాల్లో నెక్స్ట్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ చిత్రంలో డింపుల్ హయాతి మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. 1960ల నేపథ్యంలో తెలంగాణమహారాష్ట్ర సరిహద్దుల్లో సాగే ఈ కథ యాక్షన్, భావోద్వేగాలతో నిండిన పీరియడ్ డ్రామాగా రూపొందు తోంది. 'భోగి' టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. కిరణ్ కుమార్ మన్నె ప్రొడక్షన్ డిజైన్, కిషోర్ కుమార్ అరోకియా సినిమాటోగ్రఫీ, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న 'భోగి' చిత్రం రక్షా బంధన్ సందర్భంగా ఆగస్టు 28న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'ఎపిక్ ' ఫస్ట్ సెమిస్టర్ టీజర్ విడుదల



'ఎపిక్' టీజర్ అందమైన అనుభూతిని అందిస్తూ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్యల మధ్య కథను కేంద్రీకరిస్తుంది. 'బేబీ' సినిమా తర్వాత ఈ జంటకు ఇప్పటికే మంచి ఫ్యాన్ ఫాలో యింగ్ ఉంది. ఇప్పుడు ఈ హిట్ పెయిర్ సరికొత్తగా మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమైంది. 90es వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న దర్శకుడు ఆదిత్య హాసన్, ఈ సినిమాతో వెండితెరపై అడుగుపెడుతున్నారు. తాజాగా విడుదలైన టీజర్, మొదటి సినిమాతోనే ఆయన ఘన విజయాన్ని ఖాతాలో వేసుకోబోతున్నారనే నమ్మ కాన్ని కలిగిస్తోంది. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలోని తొలి గీతం 'సంచారమే" ఇప్పటికే అన్ని ప్లాట్‌ఫార్మ్‌లలో ట్రెండ్ అవుతూ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. కథానాయిక వైష్ణవి చైతన్య మాట్లాడుతూ.. ముందుగా 'సంచారమే' పాటపై ప్రేమను కురిపించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఎపిక్ కథ నాకు చాలా నచ్చింది. కథ వినగానే నేను ఈ సినిమాలో భాగం కావాలి అనుకున్నాను. నేను పోషించిన కడలి పాత్ర చాలా బాగుంటుంది. దర్శకుడు ఆదిత్య హాసన్ మాట్లాడుతూ.. "ఈ సినిమా ప్రతి ఒక్కరికీ చేరువయ్యే ప్రేమకథ. కథ రాస్తున్నప్పుడు, తీస్తున్నప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల మనసు గెలుచుకుంటుందని నమ్మాను. చిత్ర విజయం పట్ల ఎంతో నమ్మకంగా ఉన్నాము.

# 'డాక్టర్ కీర్తి', మే 8న థియేట్రికల్ రిలీజ్



గోపాలకృష్ణ దొండపాటి సమర్పణలో స్వర్ణ క్రియేషన్స్ బ్యానర్ పై మలయాళ స్టార్ హీరోయిన్ భావన ప్రధాన పాత్రలో నటించిన మలయాళ చిత్రం హంట్ తెలుగులో 'డాక్టర్ కీర్తి', ఎంబీబీఎస్ ఎంఎస్ అనే పేరుతో అనువాదమవుతోంది. మలయాళ దర్శకుడు షాజీ కైలాస్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ సంచలనం సృష్టించిన కలకత్తాలోని జరిగిన డాక్టర్ రేప్ మర్డర్ నేపధ్యంగా తెరకెక్కించారు. చిత్ర నిర్మాతలు స్వర్ణకుమారి దొండపాటి, ఎం.విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ కోల్ కత్తాలో సంచలనం సృష్టించిన డాక్టర్ రేపు మర్డర్ కేసు ఆధారంగా మలయాళ ప్రముఖ దర్శకుడు షాజీ కైలాస్ అద్భుతంగా తెరకెక్కించిన సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నాము. నటి కవిత మాట్లాడుతూ మలయాళంలో సూపర్ డూపర్ హిట్ అయిన ఈ సినిమాను తెలుగులోకి గోపాలకృష్ణ ఆయన టీమ్ తీసుకొస్తోంది. యదార్థ ఘటనల ఆధారంగా దర్శకుడు షాజీ కైలాస్ ఈ సినిమాను ఆసక్తికరంగా తెరకెక్కించారు. మహిళలకు రక్షణ లేని ఈ సమాజంలో వెస్ట్ బెంగాల్‌లో ఒక డ్యూటీ డాక్టర్‌కు ఎదుర్కొన్న విషాదకర ఘటన మనందరినీ కలిచివేసింది. ఆ వైద్యురాలి ఆత్మ తన బాధను చెబితే ఎలా ఉంటుంది అనేది ఈ మూవీలో దర్శకుడు తెరకెక్కించారు. ప్రొడ్యూసర్ లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ గోపాలకృష్ణ గారు 'డాక్టర్ కీర్తి', ఎంబీబీఎస్ ఎంఎస్ అనే ఒక మంచి మూవీని మన ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమా చూశాను. నేను ఆ మూవీ చూస్తూ కథలో లీనమైపోయాను. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా బాగుంది. ఇది రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా తెరకెక్కించిన మూవీ. ఈ మూవీ చూడగానే పీవీఆర్ వాళ్లు రిలీజ్ చేసేందుకు ముందుకొచ్చారంటే ఎంత బాగుందో అర్థం చేసుకోవచ్చు. లీగల్ అడ్వొకేట్ ప్రభాకర్ మాట్లాడుతూ 'డాక్టర్ కీర్తి', ఎంబీబీఎస్ ఎంఎస్ సినిమా టీజర్ చాలా బాగుంది. ఈ సినిమా గోపాలకృష్ణకి మంచి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా. ఈ సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

# 'అగధ'లో మంజుల మనవరాలు జోవికా



తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఒకప్పుడు అగ్ర కథానాయిక గా వెలుగొందారు మంజుల. ఎన్టీఆర్‌తో మనుషులంతా ఒక్కటే, మగాడు, నేరం నాది కాదు ఆకలిది, ఏయన్నార్‌తో దొరబాబు, బంగారు బొమ్మలు, మహాకవి క్షేత్రయ్య, కృష్ణతో మాయదారి మల్లిగాడు, రక్తసంబంధాలు, శోభన్ బాబుతో మంచి మనుషులు, పిచ్చిమారాజు వంటి ఎన్నో సూపర్ హిట్స్ లో నటించారు. మంజుల కూతురు వనితను 'దేవి'తో నటిగా పరిచయం చేశారు ఎంఎస్ రాజు. ఇప్పుడు మంజుల మనవరాలు, వనిత కుమార్తె జోవికా విజయ్ కుమార్‌ను 'అగధ' తో నటిగా పరిచయం చేస్తున్నారు ఎంఎస్ రాజు. ఇందులో ఆమె పాత్ర పేరు 'హరిణి'. ఆమె క్యారెక్టర్ పోస్టర్ ని ఈరోజు విడుదల చేశారు. జోరున కురుస్తోన్న వర్షంలో మసకబారిన పురాతన నేపథ్యంలో, జోవికా అద్భుతమైన రూపంలో కనిపిస్తుంది. ఆమె హావభావాలు పలికించే కళ్ళలో అమాయకత్వం, దాగి ఉన్న శక్తి కలగలిసి ఉన్నాయి. ఇది కథ యొక్క ఆధ్యాత్మిక, మర్మమైన మూలాలతో గాఢంగా ముడిపడి ఉన్న పాత్రను సూచిస్తుంది.'అగధ'కు సంబంధించి ఇప్పటివరకూ విడుదల చేసిన అన్ని పోస్టర్లు ఈ సినిమా తాలూకు ఇంటెన్సిటీ ని ఆవిష్కరించే విధంగా ఉన్నాయి.

# 'కర' విజయాన్ని సాధిస్తుంది: సతీష్ కుమార్



ధనుష్, మమితా బైజు జంటగా కుష్మిత గణేష్ సమర్పణలో డా. ఐషరి కె. గణేష్ నిర్మించిన చిత్రం 'కర్త. ఈ మూవీకి విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఏప్రిల్ 30న విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్ అధినేత సీహెచ్. సతీష్ కుమార్ మీడియాతో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే.... మాది విశాఖపట్నం. చిన్న సినిమాల్ని కొంటూ డిస్ట్రిబ్యూషన్ స్టార్ చేశాను. ఆ తరువాత ఓ మూవీని కూడా నిర్మించాను. అర్జున్ రెడ్డి, 'కబాలి', 'సింగం 3', 'సలార్', కాంతారా చాప్టర్ 1 వంటి సినిమాల్ని ఉత్తరాంధ్రలో డిస్ట్రిబ్యూషన్ చేశాను. ధనుష్ 'ధర్మయోగి' సినిమాని తెలుగులో రిలీజ్ చేశాను. ప్రొడక్షన్‌లోనూ మంచి సినిమాల్ని చేయాలని అనుకుంటున్నాను. ఈ 'కర' మూవీ కోసం నా స్నేహితుడు రాజేష్ సపోర్ట్ తీసుకున్నాను. ధనుష్ గారికి మంచి మార్కెట్ ఉంది. ఇందులో మంచి కంటెంట్ ఉందని నాకు నమ్మకం ఉంది. ఈ మూవీ గొప్ప విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం ఉంది. అందుకే ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నాను. ధనుష్ సినిమా అంటే చాలా మంది పోటీ పడతారు. కానీ నేను పర్సనల్‌గా కేర్ తీసుకుని నిర్మాత గణేష్‌ని అప్రోచ్ అయ్యాను. నా ప్రయత్నం చూసి ఈ చిత్రాన్ని నాకు ఇచ్చారు. 80 శాతం బిజినెస్ ఆల్రెడీ కంప్లీట్ అయింది.సాధారణ ప్రేక్షకులందరికీ ఈ చిత్రం కనెక్ట్ అవుతుంది. ఓ సాధారణ మనిషికి ఎదురయ్యే సమస్యల్ని చాలా స్ట్రాంగ్ కంటెంట్, ఎమో షనల్ కంటెంట్ తో కర్త రాబో తోంది. నైజాంలో దిల్ రాజు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. అలా ఒక్కో ఏరియాలో ఒక్కొక్కరికి ఇచ్చాం. నేను ఉత్తరాంధ్ర ఏరియాకి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాను. దాదాపు 400కు పైగా స్క్రీన్లలో రిలీజ్ చేస్తున్నాం. హిందీ వర్షన్‌తో కలిపితే 600కి పైగా స్క్రీన్లలో వచ్చే అవకాశం ఉంది. కరస్వామి అనే వ్యక్తి చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అందుకే తెలుగులో 'కర' అనే టైటిల్‌ను పెట్టారు... 'పోరు తొళిల్' నాకు ఎంతో ఇష్టమైన సినిమా. విఘ్నేశ్ మేకింగ్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన మీద నాకు చాలా నమ్మకం ఉంది.



# హైదరాబాద్ పాంచ్ పటాకా

(వార్త క్రీడా విభాగం)

సన్ రైజర్స్ హైదరాబాద్. నిలకడైన ఆటతీరుతో పంజాబ్ కింగ్స్ స్థానానికే ఎసరు పెట్టేలా కనిపిస్తోంది. ఒక్క మ్యాచ్‌లో తప్పిస్తే ఆరేంజ్ ఆర్మీ విధ్వంసకర బ్యాటింగ్ కొనసా గింది. ప్రతిమ్యాచ్‌లో 200 ప్లస్ పరుగులు సాధిస్తూ వస్తోంది. ఛేజింగ్‌లోనైనా, లక్ష్యాన్ని కాపాడుకోవడం లోనైనా ఈసీజన్‌లో మేమే టాప్ అనిపించుకుంటున్నారు. వరుసగా 5 విజయాల తో ప్లే ఆఫ్ రేసులో దూసుకుపోతోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత విజయాలతో అదరగొడు తోంది. ఆరంభంలో తడబడ్డా... సొంత గడ్డ ఇచ్చిన బూస్టింగ్‌తో వరుస విజయాలు సాధిస్తోంది. ముంబై ఇండియన్స్ 244రన్స్ టార్గెట్‌ను సైతం ఉఫ్ మనిపించింది. వరుసగా అయిదో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ప్లే ఆఫ్ రేసు లో స్ట్రాంగ్ కంటెండర్ టీమ్‌గా నిలిచింది.

ఆరేంజ్ ఆర్మీ.. ఐపీఎల్ 2026 సీజన్‌ను ఓటమితో ఆరంభించింది. కోల్‌కతాపై విజయంతో రెండో మ్యాచ్‌లో గెలుపు బోణీ చేసినా...ఆతర్వాత వరుసగా రెండుఓటములు ఖాతాలో చేరాయి. సొంతగడ్డ ఉప్పల్ స్టేడియం వేదికగా ఆడిన తొలి మ్యాచ్‌లోనూ ఓటమి పొందడంతో సన్‌రైజర్స్‌పై నమ్మకం సడలింది. ఇక్కడి నుంచి అందరీ అంచనాలను భిన్నంగ్ ఆరేంజ్ టీమ్ గెలుపు ట్రాక్‌లో పడింది. సొంతగడ్డపై హాట్రిక్ విజయాలు అందుకుంది. ఉప్పల్ విజయాల బూస్టింగ్‌తో సన్‌రైజర్స్... జైపూర్, వాంఖడే లోనూ విజయ దుంధుబి మోగించింది. ముఖ్యంగా ముంబై మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఆట పీక్‌కు చేరింది. భారీ టార్గెట్‌ను కూడా అలవోకగా చేధించింది. టార్గెట్ చేధించడంలోనే కాదు తమ స్కోర్లను కూడా కమిన్స్ సేన కాపాడుకుంటూ వస్తోంది.

సన్‌రైజర్స్ ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉంది. టాపార్డర్ మొత్తం పరుగుల వేటలో ఉంది. విధ్వంసకర బ్యాటింగ్ లైనప్... ఆరేంజ్ ఆర్మీకి విజయాల మీద విజయాలు కట్టబెడుతోంది. ఆరంభంలో విఫలమైన అభిషేక్ ఒక్కసారిగా ఆట గేర్ మార్చాడు. ఓ సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలతో 425 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రెండో స్థానంలో ఉంది కూడా సన్‌రైజర్స్ బ్యాట్స్‌మెన్ హెన్రీ క్లాసెన్. అతను నాలుగ అర్ధసెంచరీలతో ఇప్పటివరకు 414 రన్స్ సాధించాడు. ఇక ఇషాన్ కిషన్ 40.25 బ్యాటింగ్ సగటుతో 312 పరుగులతో ఉన్నాడు. అందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఓ అర్ధసెంచరీతో సహా 262 రన్స్ చేశాడు. సూపర్ ఆల్‌రౌండర్‌గా ఎదిగిన నితీష్ కుమార్ బ్యాటింగ్‌లోనూ కీలక సమయంలో పరుగులు సాధిస్తూ జట్టు విజయాల్లో తనదైన రోల్ పోషిస్తున్నాడు.

సన్‌రైజర్స్ ఇపుడు భారీ లక్ష్యాలను చేధించడంలో దిట్టగా మారింది. బ్యాటర్లు పవర్ ప్లే నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకు పడుతున్నారు. టాప్‌ఆర్డర్‌లోని ట్రావిస్ హెడ్, అభిషేక్, ఇషాన్, క్లాసెన్‌లలో కనీసం ముగ్గురు ప్రతి మ్యాచ్‌లో ఇరగదీస్తూండడమే సన్‌రైజర్స్ విజయ రహస్యంగా మారింది. ఒకరు కాకపోతే మరొకరు బాధ్యత తీసుకుని మ్యాచ్ ఫినిషర్లుగా మారుతున్నారు. క్లాసెన్ నిలకడైన బ్యాటింగ్ కూడా ఆరేంజ్ ఆర్మీకి కలిసివస్తోంది. నితీష్ కుమార్-క్లాసెన్ జోడీ... చివరి ఓవర్లలో ప్రశాంతంగా ఆడుతూ మ్యాచ్‌లను గెలిపిస్తున్నారు.

ఇక పాట్ కమిన్స్ వచ్చిన తర్వాత సన్‌రైజర్స్ బౌలింగ్ మరింత పటిష్టంగా మారింది. కమిన్స్ బౌలింగ్‌లో కీలక మార్పు లు చేస్తూ, జట్టును విజయపథంలో నడిపిస్తున్నారు.






## ఆర్సీబీపై గుజరాత్ టైటాన్స్ విజయం

**అహ్మదాబాద్:** డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్‌కు గుజరాత్ టైటాన్స్ షాకిచ్చింది. సొంతగడ్డపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆర్సీబీ ఉంచిన 156 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని గుజరాత్‌టైటాన్స్ 15.5ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఐపీఎల్‌లో అయిదో విజయంతో ప్లే ఆఫ్ అవకాశాలను పదిలంగా ఉంచుకుంది. శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 18 బంతుల్లో 43 రన్స్ సాధించాడు. జాస్ బట్లర్ కూడా 19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో చెలరేగి 39 రన్స్ చేసి గెలుపుకు బాట వేశారు. సాయి సుదర్శన్(6), వాషింగ్టన్ సుందర్(12), షారుక్ ఖాన్(8) నిరాశపర్చినా.. మిగతా పనిని రాహుల్ తెవాటియా(27), రషీద్ ఖాన్(7) పూర్తి చేసి గుజ రాత్ టైటాన్స్‌కు విజయం అందించారు. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి విరాట్ కోహ్లీ దూకుడు ఆరంభం ఇచ్చా డు. రబడ తొలి ఓవర్‌లో 5 వరుస బౌండరీలతో అలరించాడు. అయితే వెంటవెంటనే ఓపెనర్లు బెతెల్(5)ను సిరాజ్, కోహ్లీ(28)ను రబడ అవుట్ చేశారు. పడిక్కల్, రజత్ పాటిదార్(19) మూడో వికెట్‌కు 44 పరుగులు జోడించి ఆదుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత ఆర్సీబీ వేగంగా వికెట్లు కోల్పోయింది. మిడిల్ ఆర్డర్‌ను అర్షద్, రషీద్ ఖాన్, జేసన్ హోల్డర్ కుప్పకూల్చారు. మరో ఎండ్‌లో దేవదత్ పడిక్కల్ ధాటిగా ఆడు తూ 24 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 40 పరుగులతో రాణించడంతో ఆర్సీబీ జట్టు వంద మార్కు దాటింది. చివర్లో భువనేశ్వర్ కుమార్ బ్యాట్‌తో 15 బంతుల్లో 15 రన్స్ చేసి అజేయం గా నిలిచాడు. గుజరాత్ బౌలర్ల ధాటికి ఆర్సీబీ 19.2 ఓవర్లలోనే 155 పరుగులకు ఆలౌటైంది. గుజరాత్ బౌలర్లలో అర్షద్ 3 వికెట్లు తీశాడు.

### పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్

## నష్టాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఏప్రిల్ 30:** అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భగ్గుమనడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూ శాయి. ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో సూచీలు పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 582.86పాయింట్లు నష్ట పోయి 76,913.50 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 180.10 పాయింట్లు క్షీణించి 23,997.55 వద్ద ముగిసింది. ఇరాన్ శాంతి ప్రతిపాదనను అమెరికా తిరస్కరించడం, కీలకమైన చమురు రవాణా మార్గం హార్మూజ్ జలసంధి వద్ద దిగ్బంధనాన్ని తీవ్రతరం చేయడంతో బ్రెంట్ క్రూడ్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుం దనే ఆందోళనలను పెంచింది. ఫలితంగా ద్రవ్యో ల్బణం భయాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయి. ఈ ప్రభావంతో ఐటీ, ఫార్మా వంటి డిఫె న్సివ్ రంగాలు మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్, నిఫ్టీ కన్‌స్ట్రక్షన్ డ్యూరబుల్స్ సూచీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీలో టాటామోటార్స్, హిందా ల్కో ఇండస్ట్రీస్ వంటివి టాప్ లూజర్లుగా నిలి చాయి. మరోవైపు, ముడిచమురు ధరలు 120 డాలర్ల సమీపానికి చేరడంతో రూపాయి విలువ కూడా పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 95.20 స్థాయికి బలహీనపడింది. ఎల్అండ్‌టి 2.03, ఐసిఐసిఐబ్యాంకు 1.09, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.98శాతం క్షీణించాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచ 1.01శాతం, స్మాల్ క్యాప్ సూచీ 0.50శాతం చొప్పున పతనం అయ్యాయి. బిఎస్ఇలో 1649 షేర్లు పెరిగితే 2532 షేర్లు పతనం అయ్యాయి.

## చందాదారులకు ఈపీఎఫ్ఓ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) చందాదారులకు త్వరలో గుడ్ న్యూస్ అందుతోంది. ఉద్యోగుల కనీస పెన్షన్‌ను భారీగా పెంచడంతో పాటు ఏటీఎంల ద్వారా పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించ డంపై ప్రభుత్వం, ఈపీఎఫ్ఓ దృష్టి పెట్టాయి. ఉద్యో గుల పింఛను పథకంకింద ఇస్తున్న కనీస పెన్షన్ రూ.1,000గా ఉంది. దీనిని ఏకంగా రూ.7,500కు పెంచాలనే డిమాండ్ చాలాకాలంగా ఉంది. కార్మిక సంఘాల నుంచి వస్తున్న ఒత్తిడి, పార్లమెంటరీ కమి టీ సిఫార్సుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఇదే సమయంలో చందాదారుల ఖాతాలకు 8.25 శాతం వడ్డీ రేటును జమ చేసే ప్రతిపాదన ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. ఏటీఎం విత్ డ్రాయల్స్ చందాదారులకు మరింత ఊరటనిచ్చేలా, ఏటీఎంల ద్వారా నేరుగా పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకునే సౌకర్యంపై ఈపీఎఫ్ఓ కసరత్తు చేస్తోంది. మరోవైపు క్లెయిమ్స్ పరిష్కారంలో ఈపీఎఫ్ఓ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. 202526 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 8.31 కోట్ల క్లెయిమ్స్‌ను పరిష్కరించింది.

## ఆల్ఫాబెట్ రాబడులు 94.7 బిలియన్ డాలర్లు

**కాలిఫోర్నియా, ఏప్రిల్ 30:** అంతర్జాల సెర్చింజన్‌గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ తొలి త్రైమా సికంలో అమ్మకాలు 94.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గూగుల్ క్లౌడ్‌సేవలు 63శాతం రాబడులు పెంచుకోగలిగింది. మార్కెట్ నిపుణుల అంచనాలు 91.6 బిలియన్ డాలర్లను అధిగమించింది. కంపెనీ ప్రతి వాటాకు 5.11డాలర్లు రాబడులుసాధించినట్లు వాల్‌స్ట్రీట్‌లో నిపుణులు అంచనావేసారు. ఆల్ఫాబెట్ షేర్లు 7.6శాతంపెరిగి 376.35 డాలర్లకు పెరిగాయి. బుధవారం నాటి ముగింపుతో స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకూ 12శాతం పెరిగింది. బిల్డ్ ఎఐ మోడళ్లు, ఎఐ టూల్స్ అభివృద్ధిచేయడంతో గూగుల్ రాబ డులు కూడా గణనీయంగాపెరిగాయి. మూడేళ్లక్రితం ప్రారంభించిన గూగుల్ క్లౌడ్ బిజినెస్ సేవలు ఇపుడు లాభదాయకంగా మారాయి. ఎఐ సాఫ్ట్‌వేర్; మౌలికవనరులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెంచాయి. జెమిని చాట్‌బాట్‌యాప్, ఎంటర్‌ప్రైజ్ టూల్స్ వంటివి మంచి ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఇక సందేహాల తనిఖీలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరాయి. గూగుల్ ఇంటిగ్రేటెడ్ ఎఐ టూల్స్ విశ్వవ్యాప్తంగా విస్తృత ప్రయోజనాలు అందిస్తున్నట్లు సిఇఒ సుందర్ పిచాయ్ వీడియోకాల్‌లో వెల్లడించారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.